Postel No. MBN/08/2016-2018


పురాతనమైన సమస్తరోగాలకు
ఆయుర్వేద చికిత్స
మూల వ్యాధి, తెల్లమచ్చలు,చర్మవ్యాధులతోపాటు అన్ని రకాల రోగాలకు మనమూలికలతో వైద్యంచేయబడును.
శ్రీ దత్తత్రిలింగేశ్వరామాలయము
నారాయణపేట రోడు,ఊట్కూర్‌మండలం
మహబూబ్‌నగర్ జిల్లా సెల్ 9640418895

# వార్తా తరంగాలు

జాతీయ తెలుగు దిన పత్రిక
website: www.vaarthatarangalu.com email:vtarangalu.222208@gmail.com
Published from mahabub nagar సంపుటి :24 సంచిక :252 సంపాదకులు: కోటకొండ ఎడ్ల విజయరాజు ఆదివారం 04 జనవరి 2026 పేజీలు :12 వేల రూ5 /-

## మున్సిపల్స్ లో...
# కాంగ్రెస్ పాచికలు



**హైదరాబాద్, జనవరి 3:** ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ దుమ్మురేపింది. కనివిని ఎరుగని స్థాయిలో స్థానాలను సంపాదించి సరికొత్త రికార్డు సృష్టించింది. వాస్తవానికి గులాబీ పార్టీ గట్టి పోటీ ఇస్తుంది అనుకున్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో అలాంటి పరిస్థితి కనిపించలేదు. సొంత మీడియాలో డబ్బాలు కొట్టుకున్నప్పటికీ.. గులాబీ పార్టీ చెప్పుకునే స్థాయిలో మాత్రమే స్థానాలను సంపాదించుకుంది. పార్లమెంటు ఎన్నికల్లో 0 స్థానాలకు పరిమితమైన ఆ పార్టీ.. పంచాయతీ ఎన్నికల్లో కాస్త బెటర్ పెర్ఫార్మన్స్ కనపరిచింది.పంచాయతీ ఎన్నికల్లో సాధించిన ఉత్సాహం నేపథ్యంలో.. ఇప్పుడు ప్రభుత్వం పురపాలక ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్రంలో మొత్తం 117 మున్సిపాలిటీలు.. ఆరు కార్పొరేషన్లలో ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర వ్యాప్తంగా జనవరి ఐదున మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో అన్ని పార్టీల నాయకులతో సమావేశాలు నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. పదవ తేదీన వార్డుల వారీగా ఓటర్ల జాబితా ప్రదర్శించనుంది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే నోటిఫికేషన్ విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 2,996 వార్డుల ఓటర్ల జాబితా ఎన్నికల సంఘానికి చేరుకుంది. అంతేకాదు మంగళవారం మున్సిపాలిటీల వారిగా పోలీస్ స్టేషన్ల పేర్లను కూడా ప్రకటించింది. జనవరి 1న వార్డుల వారీగా ఓటర్ల జాబితాను ప్రకటించి.. ఆ తర్వాత అభ్యంతరాలు స్వీకరిస్తుంది.2019 మున్సిపల్ ఆక్ట్ ప్రకారం ఎన్నికల నిర్వహించబోతున్నారు. 2025 అక్టోబర్ 1 నాటికి అసెంబ్లీ నియోజకవర్గం వారిగా నమోదు చేసిన ఓటర్ల జాబితాను అనుసరించి.. పురపాలకాలు, నగర పాలకాలలో వార్డుల వారీగా ఓటర్ల జాబితాను సిద్ధం చేస్తున్నట్టు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఇక గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చుట్టూ ఔటర్ రింగ్ రోడ్ లోపల ఉన్న 27 మున్సిపాలిటీలు.. ఇతర కార్పొరేషన్లు హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనమయ్యాయి. దీంతో - మిగతా3లో



## ఒక్క నీటి చుక్కనూ
# వదలం...

మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్, జనవరి 3:** తెలంగాణ అసెంబ్లీలో కృష్ణా నదీ జలాల హక్కులపై లఘు చర్చ ప్రారంభమైంది. ఈ సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కృష్ణా నదీ జలాల విషయంలో గొప్పగా చేశామంటూ బీఆర్ఎస్ పార్టీ చెప్పుకుంటోందని విమర్శించారు. కృష్ణా నదీ జలాల్లో ఒక్క నీటి చుక్క కూడా వదులుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తెలంగాణ హక్కులను కాపాడటంలో ఎక్కడా రాజీపడబోమని తేల్చిచెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలోనే కృష్ణా జలాలపై తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని మంత్రి ఆరోపించారు. తెలంగాణకు - మిగతా3లో

## తెలంగాణలో తగ్గిన
# రిజిస్ట్రేషన్లు



**హైదరాబాద్, జనవరి 3:**తెలంగాణ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ రంగాన్ని ఆదుకోవడానికి మార్కెట్ విలువల పెంపును నిలిపివేసినా, ఆ రంగం ఇంకా గడ్డు పరిస్థితుల్లోనే ఉంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో (డిసెంబర్ వరకు) గత ఏడాదితో పోలిస్తే రిజిస్ట్రేషన్ల సంఖ్య సుమారు 50,000 తగ్గింది. గత ఏడాది 13 లక్షల డాక్యుమెంట్లు నమోదు కాగా... ఈసారి 12.50 లక్షలకే పరిమితమయ్యాయి. అయితే... రిజిస్ట్రేషన్లు తగ్గినా ఆదాయం రూ. 11,100 కోట్లకు పెరగడం విశేషం. హోమ్ లోన్ల కోసం రైతులు ఆస్తి విలువను ఎక్కువగా చూపడమే దీనికి కారణం. అయినప్పటికీ, ప్రభుత్వం నిర్దేశించుకున్న రూ. 19,100 కోట్ల వార్షిక ఆదాయ లక్ష్యాన్ని చేరుకోవడం ప్రస్తుతం అధికారులకు పెద్ద సవాలుగా మారింది.తెలంగాణ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ రంగాన్ని తిరిగి బలోపేతం చేసేందుకు మార్కెట్ విలువల సవరణను తాత్కాలికంగా నిలిపివేయడం.. బిల్డర్లలో మనోధైర్యాన్ని నింపేలా సానుకూల నిర్ణయాలు తీసుకోవడం వంటి అనేక చర్యలు చేపట్టింది. అయినప్పటికీ.. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం ఇంకా సంక్షోభం నుండి పూర్తిగా బయటపడలేదని రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ డిపార్ట్ మెంట్ తాజా గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరంలో (డిసెంబర్ వరకు) ఆస్తుల రిజిస్ట్రేషన్ల సంఖ్య ఆందోళనకరంగా - మిగతా3లో

## కేటీఆర్ ను
# పక్కన పెట్టినట్టేనా..?

**హైదరాబాద్, జనవరి 3**: తెలంగాణలో శీతాకాల అసెంబ్లీ సమావేశాలు మొదలయ్యాయి.. తొలి రోజు సమావేశానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరయ్యారు.. సంతకం పెట్టి వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలో కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. శాసనసభలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా హరీష్ రావును నియమించారు. తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డి కూడా డిప్యూటీ ఫ్లోర్ లీడర్లుగా కేసీఆర్ అవకాశం కల్పించారు. శాసనమండలిలో భారత రాష్ట్ర సమితి తరఫున డిప్యూటీ ఫ్లోర్ లీడర్లుగా ఎల్ రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిని నియమించారు.. విప్ గా దేశపతి శ్రీనివాస్ ను నియమించారు. భారత రాష్ట్ర సమితి తరఫున ఫ్లోర్ లీడర్ గా మండలిలో సిరికొండ మధుసూదనాచారి కొనసాగుతారు.తాజా నియామకాలలో కెసిఆర్ తన కుమారుడు కేటీఆర్ ను ప్రస్తావించలేదు. పార్టీ వ్యవహారాలను కేటీఆర్ నిర్వహిస్తున్నప్పటికీ.. కెసిఆర్ ఆయన పనితీరు పట్ల అంత సుముఖంగా లేరని కొంతకాలంగా విమర్శలు వినిపిస్తున్నాయి. రాజకీయ విశ్లేషకులు



కూడా ఇదే మాట అంటున్నారు. గులాబీ పార్టీ పెద్దతో సన్నిహితంగా ఉండే కొంతమంది వ్యక్తులు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. కేటీఆర్ కంటే కూడా పార్టీని హరీష్ రావు సమర్థవంతంగా - మిగతా3లో



## మావోల్లో మిగిలింది
# 17 మందే: డీజీపీ

**హైదరాబాద్, జనవరి 3:** మావోయిస్టుల లొంగుబాటుకు సంబంధించి తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి కీలక వివరాలు వెల్లడించారు. శనివారం ప్రెస్‌మీట్‌ల్ మాట్లాడిన డీజీపీ.. గెరిల్లా ఆర్మీ ముఖ్య నాయకుడు బడ్సే సూక్కా అలియాస్ దేవాతో పాటు 17 మంది మావోయిస్టులు లొంగిపోయారని వెల్లడించారు. వీరితో పాటు.. తెలంగాణకు చెందిన రాజిరెడ్డి అతని భార్య ఇద్దరు కూడా లొంగిపోయారని తెలిపారు. హిడ్మా సొంత గ్రామానికి చెందిన వ్యక్తి దేవా అని.. ఎన్ఐఏ నుంచి దేవా పైన రూ. 75 లక్షల రివార్డ్ ఉందని చెప్పారు. ఆవులం సోమా, భేమే, సుశీల, వేముల రాజు, నందయ్య, మంకు, అండా ఇలా మొత్తం 20 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారని డీజీపీ వెల్లడించారు. లొంగిపోయిన వారిలో తెలంగాణ స్టేట్ కమిటీ మెంబర్ అడ్లూరి ఈశ్వరి ఉన్నారని తెలిపారు. 2ఎల్ఎంజీ, అమెరికన్ మేడ్ కోల్ట్ గన్, ఇజ్రాయెల్ మేడ్ టవర్ వేపన్, 8 ఏకే47 గన్స్, 8 ఎస్ఎల్ఆర్ వెపన్స్, 4 బ్యారెల్ గ్రానైడ్ లాంచర్స్ సమర్పించినట్లు డీజీపీ తెలిపారు. హెలికాప్టర్‌ను సైతం కూల్చివేసే హేమోనిషాన్ 19 సైతం మావోయిస్టుల నుంచి స్వాధీనం చేసుకున్నట్లు డీజీపీ వెల్లడించారు. ఇక పీఎల్‌జీఏ బెటాలియన్‌లో - మిగతా3లో

## జనవరిలోనే మున్సిపల్
# ఎన్నికల షెడ్యూల్

రాష్ట్ర ఎన్నికల సంఘం సర్కార్ ఏర్పాట్లపై సన్నద్ధం

వచ్చే నెల 3వ తేదీ నుంచి సీఎం జిల్లాల పర్యటన

ఎలక్షన్ క్యాంపెయిన్ చేయనున్న రేవంత్ రెడ్డి.

పార్టీ సింబల్ పై ఎన్నికలు కావడంతో కాంగ్రెస్ నేతలు అలర్ట్

త్వరలో పీసీసీ మీటింగ్

జిల్లా, నియోజకవర్గ ఇన్ ఛార్జీల నియామకం.

**హైదరాబాద్:**రాష్ట్రంలో మరోసారి ఎన్ని కల నగారా మోగ నుంది. ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగియగా..ఇక మున్సిపల్ ఎలక్షన్ రంగం సిద్ధమైంది. సంక్రాంతి తర్వాతే ఎప్పుడైనా షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉందని సమా చారం. అందుకు అను గుణంగా రాష్ట్ర ప్రభుత్వం, మరోవైపు ఎన్నికల సంఘం కసరత్తు వేగం చేసింది. మున్ని పల్ ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రచారం చేయ నున్నారు. గతంలో మున్సిపాలిటీ ఎలక్షన్ ముఖ్యమంత్రులు ప్రచారం చేసిన చరిత్ర ఉండటంతో అదేవిధంగా ఇప్పుడు కూడా ప్రచారం చేయాలని నిర్ణయించారు. ఫిబ్రవరి 3వ తేదీ నుంచి ఎన్నికల ప్రచారం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. దీనిలో భాగంగా పాల మూరు జిల్లా - మిగతా3లో



## ఇదే కాంగ్రెస్‌కు, బీఆర్ఎస్‌కు ఉన్న తేడా..



### ఉత్తమ్‌పై హరీశ్‌రావు ధ్వజం

**హైదరాబాద్ జనవరి 3:**;మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. అసెంబ్లీలో ఆడియో, వీడియో ప్రజెంటేషన్ నిర్వహిస్తే సభకు హాజరుకాబోమని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాసిన లేఖ గుర్తుందా అని ప్రశ్నించారు. టీపీసీసీ అధ్యక్షుడిగా 30-03-2016 న మీరు స్పీకర్‌కు రాసి సంతకం పెట్టిన ఉత్తరం గుర్తుందా? అని నిలదీశారు. “అసెంబ్లీలో ఆడియో?విజువల్ ప్రెజెంటేషన్ నిర్వహిస్తే, అది భారత దేశ పార్లమెంట్ సంప్రదాయాలకు విరుద్ధం. అందుకే మేము సభకు హాజరుకాబోము.” అని నాడు టీపీసీసీ అధ్యక్షుడిగా లేఖ రాసి.. నేడు మంత్రి హోదాలో అసెంబ్లీ హాలులో ప్రజెంటేషన్‌కు సిద్ధపడటం.. మీ రాజకీయ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు.ఆ ఉత్తరంపై నేటి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పద్మావతి సంతకాలు చేశారని హరీశ్‌రావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అనైతికత, ద్వంద్వ ప్రమాణాలను ఈ ఒక్క ఉత్తరం బట్టబయలు చేస్తుందని - మిగతా3లో

# సంపాదకీయం

# ప్రజాస్వామ్యం పరిఢవిల్లేనా?


ప్రజాస్వామ్య సౌధం నాలుగు స్తంభాలపై నిలిచి ఉంది. చట్టసభలు, కార్యనిర్వాహక శాఖ, న్యాయ వ్యవస, మీడియా. ఈ నాలుగు స్తంభాలలో ముఖ్యమైన చట్టసభలకు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు జరపవలసిన బాధ్యత ఎన్నికల కమిషన్, ప్రభుత్వాలదే. ముఖ్యంగా లోక్‌సభ శాసనసభలకు ఐదేళ్లకొకసారి లేదా కాస్త ముందుగా గాని ఎన్నికలు నిర్వహిస్తుండగా మిగిలిన స్థానిక సంస్థలను నిర్లక్ష్యం చేస్తూ నిర్వీర్యం చేస్తున్నారు. ఐదేళ్లు నిండిన తర్వాత వీటికి ప్రత్యేక అధికారులు నియమించి పాలన సాగిస్తున్నారే కానీ ఏదో ఒక కుంటిసాకుతో వాటికి ఎన్నికలు జరపడం లేదు. ఫలితంగా వాటికి రావలసిన కేంద్ర నిధులు విడుదల కాక అభివృద్ధి పడకేస్తున్న పరిస్థితి నెలకొంది. ఎన్నికలంటే రాజకీయ పార్టీలకు ఎక్కడలేని ఉత్సాహం వస్తుంది. ఏదో విధంగా అబద్ధపు ప్రచారాల తోనూ, అలవికాని హామీలతోనూ ఓటర్లను ఆకర్షించవచ్చు. తమ ఓటు షేర్ పెంచుకునే ప్రయత్నం చేయవచ్చు. అధికార పక్షం బలప్రదర్శనకు, అంతో ఇంతో అధికార దుర్వినియోగానికి మంచి అవకాశం. కాగా ప్రతిపక్షాలకు విమర్శల బాణాలు సంధించడానికి, అధికార పక్షాన్ని ఇరుకున పెట్టే దానికి సువర్ణ అవకాశం. పోటీ చేసే అభ్యర్థులకు నోటిఫికేషన్ విడుదలైన నాటి నుండి ఫలితాల ప్రకటన వరకు గొప్ప టెన్షన్. తెగించి ఖర్చు చేస్తున్నా అందుకు అనుకూలమైన ఫలితం వస్తుందో లేదో అన్న ఆందోళన వారిని ఆవహించి ఉంటుంది. ఎన్నికల కమిషన్ కంటపడకుండా ఖర్చు చేయాలి. అందరినీ 'సంతృప్తి' పరచుకుంటూ పోవడం అతడికి అత్యవసరం. ఈ మహా ప్రక్రియలో చివరి బకరా ఓటరు. ఆశించి భంగపడటం అతడి నైజం. అందుకే ఈ మధ్య అభివృద్ధి జరుగుతుందని, తమ జీవితాలు బాగుపడతాయని సగటు ఓటరు విశ్వసించడం లేదు. ఎన్నికల సమయంలో అభ్యర్థులు ఇచ్చే సొమ్మునే ఆశిస్తున్నాడు, దానికి ఆశపడుతున్నాడు. మన వ్యవస్థలో ఎన్నికల అక్రమాలు, నిబంధనల అతిక్రమణ గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది. పోటీ అభ్యర్థులను బెదిరించడం, లొంగదీసుకునే ప్రయత్నం చేయడం, కొంతమంది అభ్యర్థులతో లోపాయకారి ఒప్పందాలు నేటి ఎన్నికల ప్రక్రియలో భాగమయ్యాయి. ముఖ్యంగా ఎన్నికల ముందు రోజు జరిగే అక్రమాలకు, దుర్మార్గాలకు అంతులేకుండాపోయింది. పోలింగ్‌నాడు కూడా ఓటరుకు తన ఓటు తాను వేసేంతవరకు నమ్మకం లేదు. అంటే ప్రతిచోట ఎన్నికల ప్రక్రియ అపహాస్యం అవుతుండగా ప్రజాస్వామ్యంపై విశ్వాసం సన్నగిల్లుతున్నది. ప్రజాస్వామ్యం ధనస్వామ్యంగా మారుతున్నది. జాతీయ స్థాయిలో కార్పొరేట్లు తమకు అనుకూలమైన ప్రభుత్వాల కోసం వందల వేల కోట్లు పార్టీలకు విరాళాలు ఇస్తూ ప్రజాస్వామ్యాన్ని పరిహసిస్తున్నాయి. గతంలో పెద్ద పదవులకు అంటే ఎంపి, ఎంఎల్ఎ లాంటి వాటికి విదేశాలలో ఉన్న వారు సైతం దేశానికి వచ్చి ఏదో ఒక పార్టీ టికెట్ సంపాదించి పోటీ చేయడం పదవులు అనుభవించడం మనకు అనుభవమే. ఈసారి సర్పంచ్ ఎన్నికలకు అభ్యర్థులు విదేశాల నుండి 'దిగుమతి' అవుతున్నారు. కొంతమంది తమ ఉద్యోగాలకు రాజీనామా చేసి లేదా పదవి విరమణ చేసి మరీ ఈ సర్పంచ్ ఎన్నికలలో పోటీ చేశారు. అంటే వారికి 'సేవా తత్పరత' ఎక్కువవుతున్నది. మాతృభూమిని అభివృద్ధి చేయడానికి కంకణం కట్టుకున్నట్లు వారు చెప్పుకోవడం సంతోషమే. కానీ అది ఐదేళ్ల తర్వాత ఆ గ్రామ ప్రజలు ఇవ్వవలసిన తీర్పు మాత్రమే. మన దగ్గర మహిళా అభ్యర్థులు పదవులకు ఎంపికైనా కానీ వారి 'మగమహారాజు'లే పరిపాలిస్తుంటారు. అనధికార పరిపాలకులుగా చలామణి అవుతుంటారు. పదవులు మహిళలకు, అధికారాలు వారి భర్తలకు. కొన్ని సందర్భాలలో సమావేశాలకు సైతం వారి భర్తలే హాజరై చర్చల్లో పాల్గొంటూ నిర్ణయాత్మక శక్తిగా వ్యవహరించడం శోచనీయం. మాటల్లోని మహిళాభ్యున్నతి గడప దాటడం లేదు. తరతరాలుగా జీర్ణించుకొని పోయిన పురుషాధిక్యం సమాజంలో మహిళలకు అడుగడుగునా ఆటంకాలు ఏర్పరచుతూ తమ ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూనే ఉంది. కొన్నిచోట్ల దళిత గిరిజన సర్పంచులపై ఆ గ్రామంలోని ఆధిపత్య కులాలు తమ పెత్తనం చెలాయిస్తుండటం చూస్తూనే ఉన్నాం. కొంతమంది మంత్రులు, ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రులు తమ నియోజకవర్గం అభివృద్ధికి నిధులు కేటాయిస్తూ ఇతర నియోజకవర్గాలను చిన్నచూపు చూస్తారు లేదా నిర్లక్ష్యం చేస్తారు. వీరు రాష్ట్రం మొత్తానికి లేదా దేశం మొత్తానికి బాధ్యులు అనే విషయం మరవడం బాధాకరం. పదవి స్వీకారం నాడు ఏ వ్యక్తికి, ప్రాంతానికి అనుచితంగా లేదా పక్షపాతంతో వ్యవహరించబోమని దైవసాక్షిగా ప్రమాణం చేస్తారు. ప్రజలు ప్రశ్నించడం మానుకున్నారు. ప్రశ్నించిన వాడి ఉనికి ప్రశ్నార్థకమవుతున్నది. అందుకే అవినీతికి అంతులేకుండా పోతున్నది. న్యాయం అందడానికి, పొందడానికి కాలము, డబ్బు ఖర్చవుతున్నాయి. సామాన్యుడి సహనానికి పరీక్షగా మారింది. రాజకీయాలలో డబ్బు జోక్యం ఎక్కువైంది. అందుకే గతంలో లాయర్లు, డాక్టర్లు, ఉపాధ్యాయులు, మేధావులు, సంఘ సంస్కర్తలు రాజకీయాలు నడపగా నేడు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, మద్యం వ్యాపారులు, నేరచరితులు రాజకీయాలను ఆక్రమించారు, విలువలను పాతరేశారు. ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు కూడా రాజకీయాల పట్ల ఆకర్షితులవుతున్నారే కానీ వాటిని ప్రక్షాళన చేయలేకపోతున్నారు. అందులో విజయం సాధించలేకపోతున్నారు. రేపటి తరానికి దిశానిర్దేశం చేయలేకపోతున్నారు. రాజకీయ నాయకులకు, ఉద్యోగులకు లాగా ఒక నిర్దిష్టమైన అర్హత లేకపోవడం ఈ వ్యవస్థ దురదృష్టం. ఓటుకు ఈసారి గిరాకీ మరీ పెరిగింది. దూరతీరాలలో ఉన్న వారు సైతం తమ సొంత ఊరుకొచ్చి ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు అభ్యర్థుల ఖర్చుతో. ఒక పెద్ద మనిషి ప్రత్యేకించి విదేశాల నుండి విమానంలో విచ్చేసి తన హక్కును కాపాడుకొని ఓటు విలువ తెలియజేశాడు. నిన్నమొన్నటి ఎన్నికలలో ఒకచోట ఒక ఓటు విలువ 40 వేలు పలికినట్లుగా చదివాం. కొన్ని చోట్ల కోట్లు చేతులు మారుతున్నట్టుగా చదువుతున్నాం. అంతో ఇంతో ఈ దేశంలో ఎన్నికల సంస్కరణలకు శ్రీకారం చుట్టిన టిఎన్ శేషన్ సదాస్మరణీయుడు. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ దేశంలో జిల్లాకు ఒక శేషన్ కూడా సరిపోడేమో! ఆ పిల్లిమెడలో గంటకట్టేది ఎవరో? ఆశగా ఎదురు చూద్దాం. ఇక గ్రామాల్లో శాంతి నెలకొంటుందని, అవి అభివృద్ధి పథంలో సాగుతాయని కోరుకుందాం.

## నేడు లూయిస్ బ్రెయిలీ జయంతి...

# ప్రపంచ బ్రెయిలీ దినోత్సవం

### ప్రపంచంలోని అంధులందరికీ అక్షర జ్ఞానాన్ని ప్రసాదించిన శాస్త్రీయ వాది, మేధావి లూయిస్ బ్రెయిలీ

ప్రపంచంలోని అంధులందరికీ అక్షర జ్ఞానాన్ని ప్రసాదించిన శాస్త్రీయ వాది, మేధావి లూయిస్ బ్రెయిలీ.. ఆయన ఫ్రాన్స్ దేశంలో పారిస్ నగరానికి 20 మైళ్ళ దూరంలోనున్న మారుమూలలో నున్నటువంటి రాన క్రూవె గ్రామంలో మౌనిక్ సైమన్ దంపతులకు జనవరి 4, 1809లో జన్మించారు. దారిద్ర్య రేఖకు మైళ్ళ దూరంలోనున్న నిరుపేద కుటుంబం, మౌనిక్ సైమన్ దంపతులకు ముగ్గురు సంతానంలో చివరి వాడే లూయిస్ బ్రెయిలీ. మౌనిక్ సైమన్ దంపతులు వృత్తిరీత్యా చర్మకారులు. లెదర్ ఉపయోగించి జీన్లు, రకాల సామాగ్రి తయారుచేసి చుట్టుపక్క ఊళ్లల్లో అమ్ముకుంటూ పోషణ సాగించేవారు. లూయిస్ బ్రెయిలీ చాలా చురుకైనవాడు. మూడు సంవత్సరాల వయసున్నప్పుడే వాళ్ళ అన్న పుస్తకాలు చదివేవాడు. తన తండ్రితో ఒక రోజు గుర్రపు జీన్లు తయారుచేసుకునే వాళ్ళ షాపుకు వెళ్ళాడు. అక్కడున్న పదునైన చువ్వ, కత్తులతో తండ్రిని అనుకరిస్తున్నాడు. తండ్రి కూడా పెద్దగా పట్టించుకోలేదు. కానీ ఈసారి మాత్రం పదునైన కత్తి నాన్నను అనుకరిస్తూ ఉన్న క్రమంలోనే ఎగిరి వచ్చి ఒక కంటిలో గుచ్చుకుంది. స్థానిక హాస్పిటల్‌లో వైద్యునికి తల్లిదండ్రులు చూపించారు. బీదరికం కారణంగా మంచి వైద్యం అందిచ లేకపోవడంతో కంటిచూపు మొత్తం పోయింది. మొదట ప్రమాదానికి గురైన కన్ను కొంత కాలానికే ఇన్‌ఫెక్షన్ అయి రెండవ కంటిచూపు తన 5వ ఏట పూర్తిగా కోల్పోయి అంధత్వానికి దారితీసింది. అందరిలాగానే తన కొడుకు చదువుకోవాలనే ఆశయంతో మౌనిక్ సైమన్ దంపతులు లూయిస్ బ్రెయిలిని అక్క అన్నతో పాటుగా వారి గ్రామంలో నున్న పాఠశాలకు పంపించారు. ఆ పాఠశాలలో బ్రెయిలీ కనబరిచిన అద్భుత ప్రతిభను గమనించిన తన తండ్రి చెక్కపై మేకుల అక్షరాల రూపంలో బిగించి వాటిని తాకడం ద్వారా బ్రెయిలీకి అక్షర జ్ఞానం కలిగించాడు. చదువుకోవాలనే పట్టుదలను తన తెలివితేటల్ని చూసి ఉపాధ్యాయులే ఆశ్చర్యానికి గురైయ్యేవారు.



ప్రపంచంలో మొదటగా 1784లో వాలంటీస్ హవే చేత ప్రారంభం అయిన అంధుల పాఠశాలలో పుస్తకాలు అన్నీ కాగితంపై మేకులతో ఉబ్బెత్తుగా చేసి అంధులు తడిమడం ద్వారా గుర్తుపట్టేట్లు చేసి విద్యాబోధన చేసేవారు. ఈ పుస్తకాలు పెద్దగా బరువుగా ఖరీదైనవిగా ఉండడంవల్ల వీటి ద్వారా విద్యాభ్యాసం సాధ్యపడేది కాదు. దీనితో సంతృప్తి చెందనటువంటి లూయిస్ బ్రెయిలి 1821లో చార్లెస్ బార్ బెరియన్ అను సైన్యాధికారి రూపొందించినటువంటి పాఠశాలలో రహస్య డీకోడ్ భాష ద్వారా సైనికులకు 12 చుక్కలతో మాత్రమే శిక్షణను ఇచ్చేవాడు. బార్ బెరియన్ పాఠశాలలో చేరి 12 చుక్కల లిపితో కొంత కాలం చదువుకొనసాగింది. దానితో సంతృప్తి చెందకుండా దానిపై అనేక పరిశోధనలు చేయడం ప్రారంభించాడు. దాదాపు 11 సంవత్సరాల పరిశోధనల అనంతరం 1832లో అభివృద్ధి చెందిన సరళ పద్ధతిలో చుక్కల లిపిని కనుగొన్నాడు. ఈ లిపికి బ్రెయిలి పేరు మీదగానే నామకరణం చేయడం మూలంగా బ్రెయిలీ లిపి అని పేరు వచ్చింది. లూయిస్ బ్రెయిలీ మేధాశక్తికి బహుమతిగా నేషనల్ స్కూల్ ఫర్ ది బ్లైండ్ నందు ప్రొఫెసర్ పోస్టుకు 1833లో ఎంపికయ్యారు. లూయిస్ బ్రెయిలి విద్యార్థులకు హిస్టరి, ఆల్‌జిబ్రా, చరిత్ర పాఠ్యాంశాలు బోధించేవారు. 1831లో 6 చుక్కల లిపిని కనుగొన్నప్పటికి కూడా ప్రశాంతంగా ఉండకుండా నిరంతరం శ్రమిస్తూ 1839లో సున్నితమైన సులభతరమైన డెకాపాయింట్ అను కొత్త పద్ధతిని ఉపయోగించి పేపరుపై రంధ్రాలు సులభంగా చేసే పద్ధతిని కనిపెట్టి బ్రెయిలీ లిపిని అభివృద్ధి పరిచాడు. లూయిస్ మంచి సంగీత విద్వాంసుడు. ఇతను 1834 – 1839 వరకు ఫ్రాన్స్ దేశంలోనున్న చర్చిల్లో సంగీత ప్రదర్శనలు ఇచ్చేవాడు. వాలంటీస్ హాలే చనిపోయిన తర్వాత అనంతరం వచ్చిన అంధుల పాఠశాల ప్రిన్సిపల్‌గా వచ్చినటువంటి డాక్టర్ అలెగ్జాండర్ ఫ్రాన్సిస్, లూయి?సను చరిత్ర పుస్తకాన్ని మొత్తం బ్రెయిలి లిపిలోకి అనువాదం చేసినందుకు తన ఉద్యోగం నుంచి తీసేసాడు. లూయిస్ బ్రెయిలీ కనిపెట్టిన లిపి ప్రస్తుతమున్న కంప్యూటర్ భాషకు వీలుగా రూపొందించబడిందంటేనే లూయిస్ బ్రెయిలీ ముందు చూపు ఎంతో అర్థమవుతుంది. బ్రెయిలీ లిపి కనుగొనబడిన తర్వాత సమాచార రంగంలో అంధులకు విప్లవాత్మకమైన మార్పు వచ్చింది. లూయిస్ బ్రెయిలీ చనిపోయిన తర్వాత ఆయన గొప్పతనాన్ని గుర్తించిన ప్రపంచ దేశాలు తన పేరు మీద పోస్టల్ స్టాంపులు, కరెన్సీ విద్యా సంస్థలకు, పట్టణాలకు పేర్లను పెట్టుకుంటున్నాయి. మన దేశంలో రెండు రూపాయల కాయిన్‌ను, యుఎ?సఎ ఒక డాలరును, ఫ్రాన్స్, జర్మనీ ప్రపంచ వ్యాపితంగా చెల్లుబాటయ్యే పోస్టల్ స్టాంపును విడుదల చేసింది. మానసిక సామర్థ్యానికి వైకల్యం అడ్డుకాదని ఆత్మవిశ్వాసం ఉంటే ఏదైనా సాధించవచ్చునని అంధుడై అంధుల కోసం ప్రస్తుతం ఉన్న కంప్యూటర్ పరిజ్ఞానానికి అనుకూలంగా చిన్ననాటి నుంచి అనారోగ్యం సమస్యలతో బాధపడుతున్న లూయి?సను ట్యుబరిక్యులోస్ అను మహమ్మారి వ్యాధి పట్టిపీడించడంతో 1852లో తన సొంత గ్రామం అయిన క్రూవెలో ప్రాణాలు విడిచాడు. లూయిస్ బ్రెయిలీ చనిపోయిన రెండు సంవత్సరాల అనంతరం లిపి ప్రాచుర్యంలోకి వచ్చింది. యూరప్‌లో 1873 అనంతరం లిపి విస్తరించింది

## చెన్నమనేని రమేష్‌కు

# పెన్షన్ ఎలా ఇస్తారు...

**కరీంనగర్, జనవరి 3:** బీఆర్ఎస్ నేత, వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ పౌరసత్వ వివాదం మరోమారు తెరపైకి వచ్చింది. భారత పౌరుడు కాదని హైకోర్టు తీర్పునిచ్చినప్పటికీ.. ఆయన మాజీ ఎమ్మెల్యే కోటాలో పెన్షన్ పొందడం వివాదాస్పదమైంది. కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఈ విషయంపై స్పందిస్తూ.. వెంటనే పెన్షన్ నిలిపివేయాలని గతంలో పొందిన ప్రయోజనాలను వెనక్కి తీసుకోవాలని అసెంబ్లీ సెక్రటరీని కోరారు. బీఆర్ఎస్ నేత చెన్నమనేని రమేష్ పౌరసత్వ వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. ఆయన భారత పౌరుడు కాదని, ఎన్నికల్లో పోటీ చేసే సమయంలో జర్మనీ పౌరసత్వాన్ని దాచిపెట్టి మోసానికి పాల్పడ్డారని గతంలోనే హైకోర్టు తీర్పునిచ్చిన సంగతి తెలిసిందే. కోర్టు ఆయనకు రూ.30 లక్షల జరిమానా కూడా విధించింది. అయితే పౌరసత్వం లేదని తేలినప్పటికీ.. రమేష్ ఇప్పటికీ తెలంగాణ అసెంబ్లీ నుంచి నెలకు సుమారు రూ.60 వేలు మాజీ ఎమ్మెల్యే కోటాలో పెన్షన్‌ను పొందుతుండటం ఇప్పుడు వివాదాస్పదంగా మారింది. వేములవాడ కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఈ అంశంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చెన్నమనేని రమేష్‌కు పెన్షన్ చెల్లింపులను వెంటనే నిలిపివేయాలని ఆయన అసెంబ్లీ సెక్రటరీని కోరారు. ఒక విదేశీయుడికి భారత ప్రభుత్వ నిధుల నుంచి పెన్షన్



ప్రయోజనాలు ఎలా కల్పిస్తారని ఆయన ప్రశ్నించారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో రమేష్ పొందిన జీతభత్యాలు, ఇతర ప్రభుత్వ ప్రయోజనాలను కూడా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2024 డిసెంబర్‌లో హైకోర్టు ఇచ్చిన తీర్పును గుర్తు చేస్తూ.. వాస్తవాలను దాచిపెట్టి రమేష్ మోసానికి పాల్పడ్డారని శ్రీనివాస్ ఆరోపించారు. అసెంబ్లీ నిబంధనల ప్రకారం మాజీ ఎమ్మెల్యేలకు పెన్షన్, వైద్య ఖర్చులు వంటి సౌకర్యాలు ఉంటాయి. రమేష్ వేములవాడ నుంచి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైనందున.. 2023 డిసెంబర్ నుంచి ఆయనకు భారీగా పెన్షన్ అందుతోంది. దీనిపై ఆది శ్రీనివాస్ స్పందిస్తూ.. 'కోర్టు ఆదేశాల మేరకు ఆయన ఇప్పటికే రూ.30 లక్షల జరిమానా చెల్లించారు. అంటే ఆయన తప్పు చేశారని నిరూపితమైంది. అలాంటి వ్యక్తికి పెన్షన్ ఇవ్వడం ఏమాత్రం సమంజసం కాదు' అని వ్యాఖ్యనించారు. ఒకవేళ అసెంబ్లీ స్పీకర్ లేదా సెక్రటరీ దీనిపై తగిన చర్యలు తీసుకోకపోతే.. తాను మళ్లీ హైకోర్టును ఆశ్రయిస్తానని ఆది శ్రీనివాస్ హెచ్చరించారు. మరోవైపు.. ఈ వ్యవహారంపై న్యాయ నిపుణులు భిన్నమైన అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. రమేష్ భారత పౌరుడు కాదన్నది వాస్తవమని అయితే పెన్షన్ నిలిపివేత లేదా రికవరీపై నిర్ణయం తీసుకునే అధికారం కేవలం లెజిస్లేటివ్ సెక్రటరీకి ఉండదని మాజీ అడ్వొకేట్ జనరల్ కె. రామకృష్ణ రెడ్డి వెల్లడించారు. అసెంబ్లీ స్పీకర్ మాత్రమే దీనిపై తుది నిర్ణయం తీసుకోగలరని చెప్పారు. బాధితులు కోర్టు ద్వారా ఉత్తర్వులు పొందాల్సి ఉంటుందని అభిప్రాయపడ్డారు. కోర్టు తీర్పులో జీతభత్యాల రికవరీ గురించి గానీ, పెన్షన్ గురించి గానీ ఎక్కడా ప్రస్తావించలేదని, అందుకే ఆయనకు పెన్షన్ పొందే హక్కు ఉందని రమేష్ వర్గీయులు వాదిస్తున్నారు. కాగా, ప్రభుత్వం, అసెంబ్లీ స్పీకర్ ఈ అంశంపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# పత్తి రైతులకు షాక్....

**అదిలాబాద్, జనవరి 3:** తెలంగాణలో పత్తి సాగుకు పురిటిగడ్డగా పేరొందిన ఆదిలాబాద్ జిల్లాలో పత్తి రైతులు ప్రస్తుతం తీవ్ర సంక్షోభంలో మునిగిపోయారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తాజాగా పత్తి కొనుగోలు ధరలను తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయం అన్నదాతల పాలిట పిడుగులా మారింది. నాణ్యత సాకుతో ఇప్పటికే ఇబ్బందులు పెడుతున్న అధికారులు.. ఇప్పుడు క్వింటాల్ పత్తి ధరపై ఏకంగా యాభై రూపాయలు కోత విధించారు. దీంతో కొత్త ధర 8 వేల 50 రూపాయలుగా నిర్ణయించారు. సిసిఐ అధికారులు ఈ ధర తగ్గింపుకు విచిత్రమైన కారణాలను చూపుతున్నారు. పత్తిలో ఉండే పింజా పొడవు తక్కువగా ఉందని.. అందుకే నాణ్యత లేని పత్తిగా పరిగణించి ధర తగ్గించామని చెబుతున్నారు. ఈ కొత్త ధరలు అమలులోకి రానున్నాయి. అయితే.. పంట సాగు సమయంలో వాతావరణ మార్పులు, అకాల వర్షాల వల్ల పింజా పొడవులో స్వల్ప మార్పులు రావడం సహజమని.. దీనిని సాకుగా చూపి ధర తగ్గించడం అన్యాయమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేవలం ధర తగ్గింపు మాత్రమే కాకుండా.. కొనుగోలు పరిమితుల్లో కూడా సిసిఐ భారీగా కోత విధించింది. గత ఏడాది ఎకరాకు 12 క్వింటాళ్ల పత్తిని సేకరించిన సిసిఐ.. ఈసారి ఆ పరిమితిని కేవలం 7 క్వింటాళ్లకు కుదించింది. అంటే ఎకరాకు 5 క్వింటాళ్ల దిగుబడిని రైతులు బహిరంగ మార్కెట్లో దళారులకు తక్కువ



ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. పత్తిలో తేమ 8 నుండి 12 శాతం మించకూడదనే నిబంధన రైతులను వేధిస్తోంది. చలికాలం ప్రభావంతో తేమ సహజంగానే ఎక్కువగా ఉంటుందని.. ఈ నిబంధన వల్ల పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద రోజుల తరబడి నిరీక్షించాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం పారదర్శకత కోసం ప్రవేశపెట్టిన కపాస్ కిసాన్ యాప్ గ్రామీణ ప్రాంత రైతులకు శాపంగా మారింది. స్లాట్ బుకింగ్, రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేయడంతో స్మార్ట్ ఫోన్లు లేని నిరక్షరాస్య రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నమోదు ప్రక్రియ తెలియక.. సర్వర్ సమస్యల వల్ల స్లాట్లు దొరక్క రైతులు తమ పంటను మార్కెట్లకు తీసుకురాలేకపోతున్నారు. ఒక ఎకరం పత్తి సాగు చేయడానికి విత్తనాలు, ఎరువులు, కూలీల ఖర్చు కలిపి దాదాపు 30 వేల నుండి 40 వేల రూపాయల వరకు పెట్టుబడి అవుతోంది. కేంద్ర ప్రభుత్వం పత్తి దిగుమతులపై సుంకాలను సడలించడంతో అంతర్జాతీయ మార్కెట్లో ధరలు తగ్గి, దాని ప్రభావం స్థానిక రైతులపై పడింది. అటు బహిరంగ మార్కెట్లో ధర లేక, ఇటు సిసిఐ నిబంధనల వల్ల గిట్టుబాటు ధర దక్కక రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే జోక్యం చేసుకుని పాత కొనుగోలు పరిమితిని పునరుద్ధరించాలని.. ధర తగ్గింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని రైతు సంఘాలు ఐక్యంగా డిమాండ్ చేస్తున్నాయి.

వార్తాతరంగాలు



# తెలంగాణలో తగ్గిన రిజిస్ట్రేషన్లు

- మొదటి పేజీ తరువాయి

తగ్గింది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది సుమారు 50,000 రిజిస్ట్రేషన్స్ తక్కువగా నమోదయ్యాయి. గత ఏడాది డిసెంబర్ నాటికి 13 లక్షల డాక్యుమెంట్లు నమోదు కాగా.. ఈసారి ఆ సంఖ్య 12.50 లక్షలకు పడిపోయింది. ఇందులో నివాస, వాణిజ్య ప్రాంతాల రిజిస్ట్రేషన్లతో పాటు వివాహ నమోదులు, మ్యుటేషన్లు కూడా ఉన్నాయి.రిజిస్ట్రేషన్ల సంఖ్య తగ్గినప్పటికీ.. ప్రభుత్వానికి వచ్చే ఆదాయంలో స్వల్ప పెరుగుదల కనిపిస్తోంది. గత ఏడాది ఇదే సమయానికి రూ. 10,500 కోట్ల ఆదాయం రాగా.. ఈ ఏడాది రూ. 11,100 కోట్లు సమకూరాయి. అయితే.. ప్రభుత్వం నిర్దేశించుకున్న రూ. 19,100 కోట్ల భారీ ఆదాయ లక్ష్యాన్ని చేరుకోవడం ఇప్పుడు క్లిష్టంగా మారింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ మొత్తం రూ. 14,230 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. ప్రస్తుత లక్ష్యాన్ని చేరుకోవాలంటే మిగిలిన మూడు నెలల్లో సుమారు రూ. 7,800 కోట్లు వసూలు చేయాల్సి ఉంటుంది.. ఇది దాదాపు అసాధ్యమని అధికారులు భావిస్తున్నారు.ఈ ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్, మే, సెప్టెంబర్ , నవంబర్ నెలల్లో మాత్రమే రిజిస్ట్రేషన్లు ఆశాజనకంగా సాగాయి. మిగిలిన నెలల్లో వృద్ధి మందగించిందని సర్వేలుల చెబుతున్నాయి. ముఖ్యంగా డిసెంబర్ నెలను 'పేలవమైన పనితీరు' ఉన్న నెలగా అధికారులు పేర్కొన్నారు. గత ఏడాది డిసెంబర్‌లో 1.15 లక్షల రిజిస్ట్రేషన్లు జరగ్గా.. ఈ ఏడాది కేవలం 1 లక్ష మాత్రమే నమోదయ్యాయి. దీనికి భిన్నంగా జూలై 2024లో 2 లక్షల రిజిస్ట్రేషన్లు జరగ్గా.. జూలై 2025లో అవి 1.65 లక్షలకు తగ్గిపోయాయి.అమ్మకాలు తగ్గినా ఆదాయం పెరగడానికి ప్రధానంగా రెండు కారణాలు కనిపిస్తున్నాయి. ఒకటి.. ప్రస్తుతం కొనుగోలుదారులు ఎక్కువగా బ్యాంకు రుణాల పై ఆధారపడుతున్నారు. ఎక్కువ లోన్ పొందడం కోసం ఆస్తి విలువను ఎక్కువగా చూపిస్తూ రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. మరో కారణం ఏంటంటే.. హైదరాబాద్ , దాని చుట్టుపక్కల జిల్లాల్లో భూముల ధరలు విపరీతంగా పెరగడం వల్ల.. ప్రజలు తప్పనిసరి పరిస్థితుల్లో ఎక్కువ విలువకే రిజిస్ట్రేషన్లు చేయాల్సి వస్తోంది. ప్రస్తుత మార్కెట్ పరిస్థితుల్లో గత ఏడాది కంటే 20 శాతం అదనపు ఆదాయం వచ్చినా అది పెద్ద విజయమేనని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని

# నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్ర

**పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు**

**పెద్దపల్లి:**మహాత్మాగాంధి ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకే ప్రధాని నరేంద్ర మోడీ గాంధీ పేరును తొలగించి కొత్త చట్టాన్ని తీసుక వచ్చిందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. పాత పథకాన్ని యథావిధిగా కొనసాగించేందుకు బీజేపీకి చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు కృషి చేయాలని, కులం, మతం, ప్రాంతీయ తత్వం పాల పొంగులాంటివని, వాటితో ఎప్పటికి అధికారంలోకి రాలేరని, ప్రజల బాగు కోసం పని చేయాలని సూచించారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ఎంజీఎస్ఆర్డీఎస్ పథకానికి సవరణ చేసి కొత్తగా తీసుక వచ్చిన వీబీ-జీ రామ్ పథకం జరిగిన చర్చ సం దర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామి పథకాన్ని తుంగలో తొక్కి కొత్త పథకాన్ని తీసుక వచ్చిందని, ఆరు మాసాల్లో దీనిని అమలు చేయాలనే దర్మార్గమైన ఆలోచన చేసిందన్నారు. 60 శాతం కేంద్రం, 40 శాతం రాష్ట్రం భరించే విధంగా చట్టం చేశారని, తద్వారా తెలంగాణ రాష్ట్రంపై 1800 కోట్ల రూపాయల భారం పడనున్నదని అన్నారు. 2005 లో ఆనాటి యూపీఏ ప్రభుత్వం



సోనియాగాంధీ ఆధ్వర్యంలో గ్రామీణ ఉపాధి హామి పథకాన్ని తీసుక వచ్చిందన్నారు. 2009లో ఈ పథకానికి మహాత్మాగాంధి పేరు పెట్టారని అన్నారు. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో కూలీల వలసలు ఆగాయన్నారు. రెక్కాడితే గానీ డొక్కాడని వ్యవసాయ కూలీల, ఇతర కూలీలకు ఈ పథకం ద్వారా ప్రయోజనం చేకూరిందన్నారు. ఈ పథకం పేదలకు వరమన్నారు. భార్య భర్తలిద్దరికి ఒకే జాబ్ కార్డుపై ఒకే చోట పని దొరుక తున్నద న్నారు. అలాంటి పథకాన్ని పూర్తిగా ఎత్తి వేసే కుట్రలో భాగంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం కుట్రలు పన్నుతున్న దన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుక వచ్చిన మహాత్మాగాంధీ పేరును తీసేయాలనే ఆలోచన చేయడనీ దుర్మార్గ చర్యని దీనిని అసెంబ్లీ సాక్షిగా ఖండిస్తున్నానని అన్నారు. గ డిచిన 12 ఏళ్ల మోడీ పాలనలో ఒక్క కొత్త సంక్షేమ పథకాన్ని తీసుక వచ్చిన పాపాన లేదని, ఉన్న పథకాల ను తుంగలో తొక్కుతు న్నారని ఆరోపించా రు. సర్జికల్ స్ట్రయిక్, రామ్ మందిర్ పేరిట రెండుసార్లు అధికారంలోకి వచ్చారని, ఆ విధంగా ఎప్పటి కీ అధికారంలోకి రాలేరని అన్నారు. కులం, మతం, ప్రాంతీయ తత్వం పాల పొంగు లాంటివని అన్నారు. ప్రజల పక్షాన నిలబడి చర్చించాల్సిన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు బీజేపీకి భయపడి పారిపోయా రని విమర్శించారు. ఆ పథకం గురించి తాము మాట్లాడితే, ఏ ప్రమాదం ఉంటుందోనని బయటకు వెళ్లారని ఎద్దేవా చేశారు. అబద్ధాలతో బతికే బీఆర్ఎస్ నాయకులకు అధికారంపై ఉన్న ధ్యాస ప్రజలపై లేదని విమర్శించారు. కొత్త చట్టాన్ని రద్దు చేసి ఎంజీఎన్ఆర్జీఎస్ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని ఎమ్మెల్యే విజయరమణారావు డిమాండ్ చేశారు. ఈ విషయమై బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రధానిపై ఒత్తిడి తీసుకురావాలని సూచించా రు.

## రామగుండంలో మొదలైన

# కార్పొరేషన్ ఎన్నికల సందడి...

**60, డివిజలతో పెరిగిన ఆశావాహులు**

**అనుకున్నది ఒక్కటి! అయినది ఒక్కటి!**

**అధికార పార్టీ టికెట్ నాకేనంటూ ప్రచారం**

**కాంగ్రెస్ నాయకులు మొదలైన గుబులు**

**గోదావరిఖని :** తెలంగాణ ప్రభుత్వం కార్పొరేషన్ ఎలక్షన్లు ఫిబ్రవరిలో జరుపుతామని తెలపడంతో రామగుండం కార్పొరేషన్ లో మొదలైన రాజకీయ సందడి పోటీ చేయదలుచుకున్న ఆశావాహులు రామగుండం డివిజన్లో ఇప్పటినుండే స్థానిక వార్డు ప్రజలను, కుల సంఘాలను, పెద్దమనుషులను, యువకులను కలుసుకుంటూ ఇప్పటి నుండే చర్చలు జరుపుతున్నారు.

**రిజర్వేషన్ అనుకూలిస్తే....**

రామగుండం కార్పొరేషన్ రిజర్వేషన్ అనుకూలిస్తే ఏ డివిజన్ నుండి పోటీ చేయాలంటూ ఇప్పటి నుండే లెక్కలు వేస్తున్నారు . అంతేకాకుండా అభ్యర్థుల గెలుపు సులభతరం అయ్యే డివిజన్ పోటీ చేయాలని, డివిజన్లో రిజర్వేషన్, జనరల్, బీసీ, ఎస్సీ, అవుతుందని అభ్యర్థులంతా ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు.డివిజన్లో పురుషుల, మహిళ అవుతుందా! ఆశావాహులు లెక్కలు వేస్తున్నారు. ఒకవేళ రిజర్వేషన్ అనుకూలించకపోతే ,ఏ డివిజన్ నుండి పోటీ చేయాలా! లేదా ఉన్న డివిజన్లో పోటీ చేయాలా అంటూ లెక్క వేయడమే కాకుండా ఆశావాహుల కుల బలం ఎంత ఉంది. తమ స్నేహితులు ఎంతమంది ఉన్నారు. ఇప్పటి నుండే లెక్కలో మునిగారు. డివిజన్లో రిజర్వేషన్ అనుకూలించకపోతే తమ తల్లి, లేదా భార్య బరిలో ఉంటుందని జోరుగా ప్రచారం చేస్తున్నారు.

**60 డివిజలతో పెరిగిన ఆశావాహులు...**

రామగుండం కార్పోరేషన్ 60 డివిజన్ గా ఏర్పడడంతో



పెరిగిన ఆశావాహులు ప్రతి డివిజన్ కు ఓటర్లు కనిష్టంగా 2300 నుండి 3000 మూడు వేల వరకు ఉండొచ్చని అంచనాలతో అభ్యర్థులు లెక్కలు వేసుకుంటున్నారు. ఈ డివిజన్ పెరగడంతో కొందరి అభ్యర్థులకు గెలుపు సులభం కావడం, కొంతమంది అభ్యర్థులకు గెలుపు కష్టంగా మారిందని అంటున్నారు. రామగుండం కార్పొరేషన్ 60 డివిజన్లు ఏర్పడడంతో అనుకున్నది ఒక్కటి అయినది ఒక్కటి అన్నట్లు ఉందని అభ్యర్థులు వాపోతున్నారు. తమ బంధువులు, స్నేహితులు, మరియొక డివిజన్లో కలిశారంటూ కొందరు అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా రామగుండం కార్పొరేషన్ ఎలక్షన్లో ఈసారి రసవత్తరంగా ఉంటుందని స్థానికులు అనుకుంటున్నారు. కాంగ్రెస్ నాయకుల్లో మొదలైన గుబులు. రామగుండం కార్పొరేషన్ ఎలక్షన్లు సమీపించడంతో రామగుండం కాంగ్రెస్ నాయకుల్లో గుబులు మొదలైంది. రామగుండం కాంగ్రెస్ నాయకులు చాలా కాలం నుండి పార్టీని పట్టుకున్న వారికి టికెట్ ఇస్తారా! లేదా! ఈ మధ్యకాలంలో వివిధ పార్టీలను వీడి పార్టీలో చేరిన వారికి టికెట్ లభిస్తుందా! అని కొందరు కాంగ్రెస్ నాయకుల కు గుబులు మొదలైంది. కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని అధికారం లేనప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న వారికి మాత్రమే టిక్కెట్ ఇవ్వాలంటూ పార్టీని వీడి మధ్యలో వచ్చిన పార్టీ టికెట్ ఇవ్వడం సమంజసం కాదని కాంగ్రెస్ నాయకులు చర్చించుకుంటున్నారు . ఏదేమైనా చాలాకాలంగా కాంగ్రెస్ పార్టీని పట్టుకొని ఉన్నవారికి కార్పొరేషన్ ఎలక్షన్ లో అధికార పార్టీ టికెట్ ఇవ్వడం న్యాయమని స్థానికులు అనుకుంటున్నారు.

**అధికారి పార్టీ టికెట్ నాకే!.**

రాబోయే రామగుండం కార్పొరేషన్ ఎలక్షన్లలో అధికార పార్టీకి చెందిన టికెట్ నాకేనంటూ నన్నే గెలిపించాలంటూ ఇప్పటి నుండే డివిజన్లో ఓటర్లను కలుసుకుంటూ వారికి నచారణ అదే చెబుతున్నారు. డివిజన్లో చాలామందికి చాలా కాలం నుండి ఆపద సమయంలో ఆదుకున్నాను అంటూ అంతేకాకుండా అధికార పార్టీ టికెట్ నాకే సొంతం అంటూ ఓటర్లకు చుట్టూ తిరుగుతూ

వారిని మచ్చిక చేసుకుంటున్నారు.

**డివిజన్లో మొదలైన మద్యం, విందులు, హామీలు.**

రామగుండం కార్పొరేషన్ ఎన్నికలలో గెలవడానికి ఆశావాహులు డివిజన్లోని ఓటర్లకు ఇప్పటి నుండే హామీలతోపాటు వారికి పార్టీలు ఇవ్వడమే కాకుండా డివిజన్ యువకులకు, కుల పెద్దలకు,

డివిజన్ పెద్దమనుషులకు విందులు,హామీలు, ముదుపులు కూడా అందుతున్నాయని స్థానిక డివిజన్లో ఓటర్లు అనుకుంటున్నారు. రాబోయే రామగుండం కార్పొరేషన్ ఎన్నికల్లో డివిజన్ ఓటర్లు తమ డివిజన్ ను అభివృద్ధిపరిచే వారిని, విద్యావంతులను, సామాజిక సేవ చేసే వారిని గెలిపించుకోవాలని అనుకుంటున్నారు.

# జనవరిలోనే మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్

- మొదటి పేజీ తరువాయి

నుంచి ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నారు. ఇందులో భాగంగా జడ్చర్లలో ప్రచారం ప్రారంభిస్తారు. అక్కడ జరిగే బహిరంగ సభలో మాట్లా డుతారు. అలాగే ముఖ్యమంత్రి రాష్ట్ర వ్యాప్తంగా ఆరు,ఏడు ఉమ్మడి జిల్లాల్లో పర్యటించనున్నారని సమాచారం. ఇందుకోసం ప్రాథమిక కసరత్తు కూడా ప్రారంభించారు. ఈ ఎన్నికలను అధికార కాంగ్రెస్ పార్టీ సీరియస్ గా తీసుకోవ డంతో పార్టీ గుర్తుపైన జరిగే ఎన్నికలు కావడంతో అధికార పార్టీ ఎమ్మెల్యేలు అలర్ట్ అయ్యారు. ఇప్పటికే సర్పంచ్ఎన్ని కల్లో తక్కువ సీట్లు రావడం, పోటాపో టిగా సీట్లు రావడం ఇలాంటి ఎమ్మెల్యే బందరు తమ నియోజకవర్గంలోని పాలిటి ఎన్నికలపై దృష్టి పెట్టారు. అభ్యర్థుల ఎంపిక, ఏ సామాజిక వర్గానికి రిజర్వ్ అయితే ఎవరు బలమైన అభ్యర్థి అవుతారు.వాటిల్లో లెక్కలు వేస్తున్నారు. సర్పంచ్ ఎన్నికలు పార్టీ గుర్తుపై కాకుండా ఇండిపెండెంట్ గా జరగడంతో ఏదో ఒకటి చెప్పి తప్పించుకున్నా. మున్సిపల్ ఎన్నికల్లో అలాంటి అస్కారం లేదు. దీంతో ఎలాగైనా అత్యధిక వార్డులను గెలవా లని లక్ష్యంగా పెట్టుకొని అధికార కాంగ్రెస్ పార్టీ, ఎమ్మెల్యేలు లక్ష్యంగా పెట్టుకున్నారు. సర్పంచ్ ఎన్నికలు, ఇప్పుడు జరిగే మున్సిపాలిటిల్లో రెండింటి లోనూ తక్కువ సీట్లు వస్తే ఎమ్మెల్యేలపై మరింత కఠినంగా వ్యవహరించాలని, రాబోయే ఎన్నికల్లో వారికి ఎమ్మెల్యే టిక్కెట్లు కట్ చేయడంపై ఈ ఎన్నికల ద్వారా కొంత వరకు ఒక అంచనాకు రావచ్చని విశ్లేషిస్తున్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో రెండింటిలోనూ విజయం సాధించలేకపోయారు కాబట్టి ఆ నియో జకవర్గాల్లో ప్రత్యామ్నాయ నాయకత్వం గురించి ఆలోచించాలనే ఒక నిర్ణయానికి వచ్చారు. పట్టణ ప్రాంతాల్లో గెలవడానికి బీఆర్ఎస్ సహా ఇతర పార్టీల నుంచి చేరి కలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఎమ్మెల్యేలు పనిచేస్తున్నారు. అధికార పార్టీలోకి రావాలని, తాము అన్ని చూసుకుంటామంటూ వారికి భరోసా కల్పిస్తూ పార్టీలో చేర్చుకోవడానికి సిద్ధమవుతున్నారు. బీఆర్ఎస్ నుంచి చేరికలు ప్రో త్సహిం చడం ద్వారా ఆ పార్టీని ఖాళీ చేయడం పార్టీలో మిగిలిన వారి ఆత్మస్థైర్యం దెబ్బతింటుందని, బలమైన అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీ వారే ఉంటే గెలుపు సులువు అవుతుందని అంచనా వేస్తున్నారు. అయితే ఈ నెల 28వ తేదీ నుంచి మేడారం జాతర ప్రారంభంకానుంది. నాలుగు రోజుల పాటు జాతర ఉండనుంది. అయితే ఈ జాతరకు ముందే ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశం ఉందని, జాతర ఉన్నా.. ముందుకు వెళ్లే చాన్స్ ఉందని కాంగ్రెస్ నాయకులు గుర్తుచేస్తున్నారు. ఈనెల 10వ తేదీ వరకు వార్డుల వారిగా ఓటరు జాబితా ఖరారు కానుంది. ఆ తర్వాత పోలింగ్ కేంద్రాలను ఖరారు చేయడానికి షెడ్యూల్ విడుదల చేయనున్నారు. ఆలోగానే డెడికేటెడ్ కమిషన్ నివేదిక తెప్పించుకొని కేబినెట్ ఆమోదించనుంది. ఆ తర్వాత మేయర్, చైర్మన్ల రిజర్వేషన్లను ఖరారు చేస్తారు. జిల్లా కలెక్టర్లు వార్డుల రిజర్వేషన్లు ఓకే చేసి ఆ జాబితాను ఎన్నికల సంఘానికి అందిస్తారు. అనంతరం ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేయనుంది.

**ఇన్ ఛార్జి మంత్రులదే బాధ్యత:**

మున్సిపల్ఎన్నికల్లో అన్ని స్థానాల్లో గెల వడంలో భాగంగా గెలుపు బాధ్యతలను సీఎం రేవంత్ రెడ్డి ఇన్ ఛార్జీల మంత్రులకు అప్పగించారు.

# మున్సిపల్స్ లో కాంగ్రెస్ పాచికలు...

- మొదటి పేజీ తరువాయి



ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా పురపాలక శాఖ పరిధిలో ఉన్న 124 మున్సిపాలిటీలు, 9 కార్పొరేషన్లు ఉన్నాయి. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పాలకవర్గానికి ఫిబ్రవరి వరకు గడువు ఉంది. ఖమ్మం, వరంగల్ నగర పాలకాలు, నకిరేకల్, జడ్చర్ల, అచ్చంపేట, సిద్దిపేట, కొత్తూరు వంటి మున్సిపాలిటీలకు ఫిబ్రవరి వరకు పాలకవర్గాలకు గడువు ఉంది.పంచాయతీ ఎన్నికల మాదిరిగానే మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా సత్తా చూపించాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తుంది. పంచాయతీ ఎన్నికల్లో సానుకూల ఫలితాలు వచ్చిన నేపథ్యంలో.. మున్సిపల్ ఎన్నికల్లో కూడా అదే స్థాయిలో ఫలితాలు వస్తాయని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. అందువల్లే ఆయా పురపాలకాల పరిధిలో అభివృద్ధి పనులను వేగవంతం చేసింది. కీలకమైన నాయకులను పార్టీలోకి చేర్చుకునే ప్రయత్నాలను మొదలుపెట్టింది. మరోవైపు గులాబీ పార్టీ కూడా గట్టి పోటీ ఇవ్వాలని భావిస్తోంది.. ఇక పంచాయతీ ఎన్నికల్లో కమలం పార్టీ తన స్థాయికి తగ్గట్టుగా ఫలితాలు అందుకోలేకపోయినప్పటికీ.. పురపాలకాలలో సత్తా చూపించాలని భావిస్తోంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి సత్తా చూపించింది. అయితే ఈసారి హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మరింత విస్తరించిన నేపథ్యంలో. మెరుగైన ఫలితాలు సాధించాలని బిజెపి నాయకులు భావిస్తున్నారు.

# ఒక్క నీటి చుక్కనూ వదలం...

- మొదటి పేజీ తరువాయి



299 టీఎంసీలు, ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీలుగా నీటి వాటాలపై బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే సంతకాలు చేశారని గుర్తుచేశారు. అంతేకాదు తెలంగాణకు కేవలం 34 శాతం నీళ్లు సరిపోతాయని కేసీఆర్, హరీష్ రావులు అంగీకరించారని విమర్శించారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇరిగేషన్ పేరుతో రూ.1.80 లక్షల కోట్లకు పైగా ఖర్చు చేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

**బీఆర్ఎస్ సమాధానం చెప్పాల్సిందే: మంత్రి శ్రీధర్**

ఈ చర్చలో మంత్రి శ్రీధర్ బాబు కూడా పాల్గొని మాట్లాడుతూ.. నదీ జలాల విషయంలో తెలంగాణ హక్కులను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని తెలిపారు. ఈ అంశంపై విస్తృతంగా చర్చించేందుకే సభలో లఘు చర్చను ఏర్పాటు చేశామని చెప్పారు. ఇలాంటి కీలకమైన అంశంపై బీఆర్ఎస్ సభకు హాజరుకాకపోవడం సరైనది కాదని వ్యాఖ్యానించారు. నదీ జలాల అంశంపై ప్రజలకు బీఆర్ఎస్ సమాధానం చెప్పాలని శ్రీధర్ బాబు డిమాండ్ చేశారు.

# కేటీఆర్ ను పక్కన పెట్టినట్టేనా..?

- మొదటి పేజీ తరువాయి

నడిపించగలుగుతారని.. ఈ విషయం కెసిఆర్ కు గతంలో తెలుసని.. పుత్ర ప్రేమ వల్ల ఆయన కొంతకాలంగా పార్టీ పెత్తనం మొత్తం కేటీఆర్ కు అప్పగించారని.. అయితే తన అంచనాలకు మించిన స్థాయిలో కేటీఆర్ పనిచేయలేకపోతున్నారని.. అందువల్లే శాసనసభలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా హరీష్ రావుకు అవకాశం కల్పించారని ప్రచారం జరుగుతోంది.హరీష్ రావు ను డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా నియమించిన తర్వాత అసెంబ్లీలో పార్టీ వైఖరిని మరింత బలోపేతం చేస్తుందని గులాబీ నాయకులు అభిప్రాయపడుతున్నారు. శాసనసభలో వ్యూహాలను అమలు చేయడంలో కేటీఆర్ కంటే కూడా హరీష్ రావు మెరుగ్గా పనిచేస్తారని ప్రచారం జరుగుతోంది. హరీష్ రావు కు బాధ్యతలు అప్పగించడం ద్వారా శాసనసభలో పార్టీ పనితీరు మెరుగుపడుతుందని.. బలమైన ప్రతిపక్షంగా భారత రాష్ట్ర సమితి తన పాత్రను పోషిస్తుందని.. గులాబీ పార్టీ నాయకులు అభిప్రాయపడుతున్నారు.. ఇటీవల కాలంలో కవిత కూడా పార్టీని హైజాక్ చేసే కుట్ర హరీష్ రావు అమలు చేస్తున్నారని ఆరోపించారు. ఆమె ఆరోపణలకు తగ్గట్టుగానే కేసీఆర్ శాసనసభలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బాధ్యతను హరీష్ రావుకు అప్పగించారు. ఈ ప్రకారం కేటీఆర్ ను కెసిఆర్ పక్కన పెట్టినట్టేనా? త్వరలోనే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యత కూడా హరీష్ రావుకు అప్పగిస్తారా? అనే ప్రశ్నలను రాజకీయ విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు. మరి దీనిపై గులాబీ నాయకులు ఇంతవరకు పెదవి విప్పలేదు.

# మావోల్లో మిగిలింది 17 మందే: డీజీపీ

- మొదటి పేజీ తరువాయి

400 మందికి పైగా మావోయిస్టులు ఉండేవారని.. ఇప్పుడు వారి సంఖ్య 66 మందికి చేరిందన్నారు డీజీపీ. ఈ సంఖ్యను బట్టిచూస్తే పీఎల్జీ పూర్తిగా క్షీణించినట్లు అర్థమవుతోందన్నారు. రాజిరెడ్డి లొంగుబాటుతో ఇంకా ఒక్కరు మాత్రమే తెలంగాణ స్టేట్ కమిటీ వారు మావోల్లో మిగిలారని వివరించారు. సీఎం పిలుపుత మావోయిస్టులు లొంగిపోతున్నారని డీజీపీ తెలిపారు. డివిజన్ సభ్యులకు రూ. 5 లక్షలు, ఏరియా సభ్యులకు రూ. 4 లక్షలు, మిగతా సభ్యులకు రూ. 1 లక్ష రివార్డ్ ఇస్తున్నట్లు తెలిపారాయన. మొత్తంగా రూ. 1.80 కోట్లు రివార్డ్ లొంగిపోయిన వారికి అందిస్తామన్నారు. తక్షణ సాయంగా రూ. 1 లక్షల చొప్పున ఇస్తున్నట్లు డీజీపీ తెలిపారు. ఇప్పటి వరకు 576 మంది మావోయిస్టులు లొంగిపోయారని డీజీపీ వెల్లడించారు. తమకున్న సమాచారం ప్రకారం మావోయిస్టుల్లో తెలంగాణ నుంచి 17 మంది సభ్యులు మాత్రమే ఉన్నారన్నారు. ఐదుగురు సెంట్రల్ కమిటీలో, నలుగురు స్టేట్ కమిటీ వారు ఉన్నట్లు డీజీపీ చెప్పారు. మిగిలిన మావోయిస్టులు కూడా లొంగిపోవాలని డీజీపీ శివధర్ రెడ్డి పిలుపునిచ్చారు.

# ఇదే కాంగ్రెస్‌కు, బీఆర్ఎస్‌కు ఉన్న తేడా..

- మొదటి పేజీ తరువాయి

విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విలువలు, రాజ్యాంగం, పార్లమెంట్ స్ఫూర్తి వంటి మాటలు వల్లెవేస్తారని.. అధికారంలోకి రాగానే అదే విలువలకు తిలోదకాలు ఇస్తారని మండిపడ్డారు. ఇదే కాంగ్రెస్ పార్టీ అసలు నైజమని వ్యాఖ్యానించారు.అధికార పక్షానికి ప్రజెంటేషన్‌కు అనుమతినిస్తే.. బీఆర్ఎస్‌కూ అదేవిధంగా అనుమతి ఇవ్వాలని బీఏసీ సమావేశంలో, ఉత్తరం ద్వారా స్పీకర్‌ను కోరామని హరీశ్‌రావు తెలిపారు. అయినప్పటికీ ఆ అభ్యర్థనను స్పీకర్ తిరస్కరించారని పేర్కొన్నారు. ఇదే కాంగ్రెస్ పార్టీకి, బీఆర్ఎస్ పార్టీకి మధ్య ఉన్న అసలు తేడా అని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక.. కాంగ్రెస్ అన్ని సంప్రదాయాలు, పద్ధతులు, మర్యాదలకు భంగం కలిగిస్తూ.. రాజ్యాంగానికే తూట్లు పొడవడాన్ని తన మార్పుగా చూపిస్తోందని ఎద్దేవా చేశారు. ఆ మార్పు అసలు అర్థం ఏమిటో ప్రజలు ఇప్పుడు స్పష్టంగా అర్థం చేసుకుంటున్నారని వ్యాఖ్యానించారు.

## నీటి ప్రాజెక్టులపై అసెంబ్లీలో
# గళమెత్తిన బీజేపీ ఎమ్మెల్యేలు



**హైదరాబాద్, జనవరి 3:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు మూడో రోజు కొనసాగుతున్నాయి. సభ మొదలైన వెంటనే స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రశ్నోత్తరాలను చేపట్టారు. ప్రశ్నోత్తరాల్లో భాగంగా బీజేపీ ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో సమస్యలను సభ ద ృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా నీటిపారుదల ప్రాజెక్టులు, నిర్వాసిత రైతులకు పరిహారం, సాగునీటి సౌకర్యాలపై ప్రభుత్వాన్ని నిలదీశారు బీజేపీ ఎమ్మెల్యేలు. చనాక కోరాట ప్రాజెక్ట్ నిర్వాసిత రైతుల సమస్యలను ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ సభలో లేవనెత్తారు.చనాక కోరాట ప్రాజెక్ట్ నిర్వాసిత రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కోట్లాది రూపాయల విలువ చేసే భూములకు లక్షల రూపాయలే పరిహారం ఇస్తామన్నారని గుర్తుచేశారు. పదేళ్లు అయ్యిందన్నారు. నీళ్లు రాలేదని.. పరిహారం రాలేదని ఆదిలాబాద్ రైతులు పాదయాత్రగా హైదరాబాద్‌కు వచ్చారని తెలిపారు. ప్రభుత్వం నిధులు విడుదల చేసి వెంటనే భూనిర్వాసితులకు పరిహారం ఇవ్వాలని ప్రభుత్వానికి ఎమ్మెల్యే పాయల్ శంకర్ డిమాండ్ చేశారు.

**జైనాథ్‌పూర్ ప్రాజెక్టుపై సిర్పూర్ ఎమ్మెల్యే**

జైనాథ్‌పూర్ ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు కోరారు. నిధుల విషయంలో ఎలాంటి ఇబ్బంది లేదని... ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రిని కలిసినా ఫైళ్లు కదలడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే రెండు మండలాల్లో సాగునీరు అందుతుందన్నారు. రైతులకు భారీ లాభం చేకూరుతుందని ఎమ్మెల్యే తెలిపారు.

**ప్రాణహిత-చేవెళ్లను ప్రాజెక్ట్‌ను పూర్తి చేయండి: ముథోల్ ఎమ్మెల్యే**

ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ డిమాండ్ చేశారు. అలాగే ప్రిప్రీ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును కూడా వేగంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే కోరారు.

**నిజాంసాగర్‌ను కాలువల ఆధునీకరణపై...**


నిజాంసాగర్ ప్రాజెక్టు కాలువల ఆధునీకరణకు రూ.2,000 కోట్లు కేటాయించాలని బీజేపీ ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి డిమాండ్ చేశారు. రెండు వేల కోట్లు విడుదల చేస్తేనే నిజాంసాగర్ కాలువల ఆధునీకరణ సాధ్యమవుతుందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ, స్వరాష్ట్రంలోనూ నిజామాబాద్ జిల్లా తీవ్రంగా నష్టపోయిందని విమర్శించారు. గత రెండు సంవత్సరాలుగా నీటిపారుదల శాఖ మంత్రి నవ్వుతూనే ఉన్నారని, కానీ సమస్యలపై స్పష్టమైన చర్యలు లేవని బీజేపీ ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఆరోపించారు.

# మళ్లీ మొదటికొచ్చిన హైదరాబాద్ మెట్రో రైల్ టేకోవర్



**హైదరాబాద్:**రేవంత్ రెడ్డి ప్రభుత్వపు అలసత్వం అధికారుల నిర్లక్ష్యం ఎంత దారుణంగా ఉన్నాయో చెప్పేందుకు ఇదొక తాజా ఉదాహరణ. హైదరాబాద్ మెట్రో రైల్‌ను ఎల్ అండ్ టీ నుండి రూ 15,000 కోట్లకు కొనుగోలు చేస్తామని ఆర్భాటంగా ప్రకటించి నాలుగు నెలలు గడచినా, ఈ వ్యవహారం ఒక అడుగు ముందుకు, రెండు అడుగులు వెనక్కు అన్నచందంగా తయారైంది.తాజాగా ఈ టేకోవర్‌ను దగ్గరుండి జరపడానికి టెండర్ వేసి మరీ ఎంపిక చేసిన ట్రాన్సాక్షన్ అడ్వైజర్ ఐడీబీఐ క్యాపిటల్, సంస్థకు మెట్రో రైల్, లేదా మామూలు రైల్వే టెక్నాలజీని సాంకేతికంగా మదింపు చేసే అనుభవం కానీ సామర్థ్యం కానీ లేవని తెలిసింది. దీంతో తలపట్టుకున్న అధికారులు ఈ అంశాల్లో పూర్వ అనుభవం ఉన్న మరొక కన్సల్టెంట్ కోసం వెతుకులాట మొదలుపెట్టారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూడు నెలల్లో ఎల్‌డటీ టేకోవర్ చేస్తాం అని నాలుగు నెలల క్రితం బీరాలు పలికినా, నిజానికి ఇప్పుడు కొత్త ట్రాన్సాక్షన్ అడ్వైజర్‌ను ఎన్నిక చేసే ప్రక్రియనే మరో ఆరునెలలు పట్టే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.ఎల్ డ టీ సంస్థ ఎన్నో ఒప్పందాలు కుదుర్చుకుందని, అవన్నీ సరిగ్గా అధ్యయనం చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం టేకోవర్ చేస్తే, ఆ తరువాత లీగల్ సమస్యలు తలెత్తే అవకాశం ఉందని మెట్రో ఉన్నతాధికారులు చెబుతున్నారు.మెట్రోను టెకోవర్ చేయడానికి రూ 15,000 కోట్ల డబ్బు కావాలని. అసలే ఆర్థిక పరిస్థితి సరిగ్గాలేని ఈ సమయంలో అంత డబ్బును సమకూర్చుకోవడం కూడా కష్టమేనని ఆర్థికశాఖ అధికారులు అంటున్నారు.ఎల్ డ టీ సంస్థకు లీజుకు ఇచ్చిన 200 ఎకరాల భూమి, షాపింగ్ మాల్స్ అన్నీ తెగనమ్మి మెట్రో రైల్‌ను కొందాం అనే ప్లాన్‌లో రేవంత్ ప్రభుత్వం ఉన్నట్టు తెలుస్తోంది.రెండేళ్లుగా రేవంత్ ప్రభుత్వ నిష్క్రియాపరత్వంతో నూతన మెట్రో రైల్ నిర్మాణ ప్రణాళికలు అన్నీ ఆగిపోవడంతో నగర ప్రజలు ట్రాఫిక్ జాంలతో నరకం చవి చూస్తున్నారు.

# 60 మార్కులకే ఇంటర్ మ్యాథ్స్...



**హైదరాబాద్, జనవరి 3:**మన సమాజంలో చాలా మంది విద్యార్థులుకు లెక్కల సబ్జెక్ట్ అంటేనే భయం. చదవకుండానే... అర్థం చేసుకోకుండానే ఫెయిల్ అవుతామని భయపడతారు. ప్రతి ఏటా పది, ఇంటర్ తరగతుల్లో ఎక్కువ మంది విద్యార్థులు ఫెయిల్ అవుతోంది కూడా మ్యాథ్స్ సబ్జెక్టులోనే. మ్యాథ్స్ పరీక్ష అంటేనే మరీ ముఖ్యంగా ఇంటర్ విద్యార్థులు భయంతో వణికిపోతుంటారు. ఈ పరిస్థితిలో మార్పు తెచ్చేందుకు తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. దీని ప్రకారం వచ్చే సంవత్సరం నుంచి ఇంటర్ విద్యార్థులకు కేవలం 60 మార్కులకే మ్యాథ్స్ పరీక్ష నిర్వహించబోతున్నారు. 2026-2027 విద్యా సంవత్సరం నుంచి ఇది అమలు కాబోతుంది.తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు... విద్యార్థులపై పరీక్షల ఒత్తిడి, భారాన్ని తగ్గించే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది. మ్యాథమెటిక్స్ పరీక్షా సిలబస్, విధానంలోనూ విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. ఇప్పటి వరకు మ్యాథ్స్ పేపర్ అంటే 75 మార్కులకు రాత పరీక్ష ఉంది. వచ్చే ఏడాది నుంచి ఈ విధానం మారనుంది. మ్యాథ్స్ పరీక్ష కోసం... సీబీఎస్ఈ (అఙాఇ) మాదిరి మన దగ్గర కూడా ఇంటర్నల్ మార్కుల విధానాన్ని తీసుకురావాలని బోర్డు నిర్ణయించింది.ప్రస్తుతం ఇంటర్‌లో మ్యాథ్స్?ఏ, మ్యాథ్స్?బీ రెండు పేపర్లకు చెరో 75 మార్కుల చొప్పున మొత్తం 150 మార్కులకు పరీక్ష నిర్వహిస్తున్నారు. అయితే వచ్చే విద్యా సంవత్సరం నుంచి మాత్రం తెలంగాణలో ఇంటర్ మ్యాథ్స్ పరీక్ష కేవలం 60 మార్కులకే జరగనుంది. ఇది కూడా థియరీ పార్ట్. మిగిలిన 15 మార్కులను 'ఇంటర్నల్స్'కు కేటాయించనున్నారు. విద్యార్థి సామర్థ్యం, ప్రాజెక్టులు, అటెండెన్స్ వంటి అంశాల ఆధారంగా ఇంటర్నల్స్‌లో ఈ 15 మార్కులు వేస్తారు.దీంతో విద్యార్థులపై పరీక్షల ఒత్తిడి కొంత తగ్గే అవకాశం ఉంది. ఇప్పటివరకూ ఎంపీసీ , ఎంఈసీ విద్యార్థులకు మ్యాథ్స్ పేపర్ ఒకేలా ఉంది. రెండు పేపర్లకు వచ్చే 150 మార్కులను శాతంగా తీసుకొని వంద మార్కులకు కుదించారు. ఇకపై ఈ విధానానికి చెక్ పడనున్నది. ఎంఈసీ విద్యార్థులకు మ్యాథ్స్ పేపర్‌ను వంద మార్కులకు నిర్వహించనున్నారు. ఎంపీసీ, ఎంఈసీ విద్యార్థులకు వేర్వేరుగా ప్రశ్నపత్రాలు రూపొందించనున్నారు.అలానే ఇంటర్ పరీక్షల విధానంతో పాటు సిలబస్‌లో కూడా భారీ మార్పులు చేయబోతున్నారు. ప్రస్తుతం ఎక్కువ మంది విద్యార్థులు... మ్యాథ్స్ బీలోనే ఫెయిల్ అవుతున్నారు. దీన్ని గమనించిన ఇంటర్ బోర్డు... మ్యాథ్స్ బీ పాఠ్య పుస్తకంలోని కొన్ని కఠినమైన చాప్టర్లను మ్యాథ్స్ ఏలోకి మార్చాలని డిసైడ్ అయింది. ఈ మార్పులన్నీ వచ్చే విద్యా సంవత్సరం (2026?27) నుంచే పక్కాగా అమలు కానున్నాయి.

## తెలంగాణ నుంచే
# ఇవన్నీ నేర్చుకున్నాను..



**జగిత్యాల:** జిల్లాలో నిర్వహించిన జనసేన నాయకులు, కార్యకర్తల సమావేశంలో పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లో గెలుపు%--%ఓటములు సహజమని, అయితే పోటీ చేయడం అలవాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. రాజకీయ జీవితంలో తనకు పోరాట పటిమ, చైతన్యం, తెగింపు అన్నీ తెలంగాణ నుంచే వచ్చాయని పవన్ కళ్యాణ్ వెల్లడించారు. తెలంగాణ నేల తనకు పోరాడే ధైర్యాన్ని ఇచ్చిందని, ఈ ప్రాంత ప్రజల స్ఫూర్తే తనను ముందుకు నడిపించిందని చెప్పారు.

**పాలసీ ప్రకారమే పోరాటం**

అంజన్న సన్నిధి తనను కాపాడిందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. కష్టకాలాల్లో ఆధ్యాత్మిక బలం తనకు అండగా నిలిచిందని అన్నారు. ఓటమికి భయపడకుండా పోటీ చేసే మనస్తత్వం జనసేనలో పెరగాలని సూచించారు. పోటీ పడినప్పుడే అనుభవం వస్తుందని, ప్రజల మధ్య ఉండగలమని తెలిపారు. వ్యక్తిగతంగా ఎవ్వరూ తనకు శత్రువులు కాదని స్పష్టం చేసిన పవన్ కళ్యాణ్, తమ పోరాటం వ్యక్తులపై కాదని, పాలసీ ప్రకారమే జరుగుతుందని అన్నారు. ప్రజా ప్రయోజనాల కోసం, సరైన విధానాల కోసం మాత్రమే తాము రాజకీయాల్లో పోరాటం చేస్తున్నామని తెలిపారు.

**జనసైనికులు ముందుండాలి**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం జనసైనికులు ముందుండాలని పిలుపునిచ్చారు. ప్రజల మధ్య ఉండి వారి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి క ృషి చేయాల్సిన బాధ్యత ప్రతి జనసైనికుడిపై ఉందని అన్నారు. చివరగా వంద మైళ్ల ప్రయాణం కూడా ఒక్క అడుగుతోనే ప్రారంభమవుతుందని పేర్కొన్న పవన్ కళ్యాణ్, జనసేన ప్రయాణం ఇప్పుడు బలంగా మొదలైందని, ముందున్న లక్ష్యాన్ని సాధించేందుకు అందరూ కలిసి పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు.

# పోలీసులకు ఐ బొమ్మ రవి చుక్కలు




**హైదరాబాద్, జనవరి 3:**తప్పు చేసి అడ్డంగా దొరికినా.. బొంకి బయటకు రావొచ్చనే ప్లాన్ వేశాడో, లేక ఆధారాలు లేకుండా వీళ్లేం చేస్తారని ఫిక్స్ అయ్యాడో.. మొత్తానికి ఐబొమ్మ రవి తాజాగా మాట్లాడుతున్న తీరు, బాడీ లాంగ్వేజ్ చూస్తున్నవాళ్లంతా షాక్ అవుతున్నారు. తప్పు చేసి పశ్చాత్తాపం కనిపిస్తుందని అంతా అనుకుంటే , తప్పే చేయకుండా మీ ఓవర్ యాక్షన్ ఏంటన్నట్లుగా మీడియా ప్రశ్నలకు రివర్స్‌లో సమాధానాలిస్తున్నాడు ఐబొమ్మ కేసులో పోలీసు విచారణ ఎదుర్కొంటున్న నిందితుడు రవి.విచారణలో భాగంగా పోలీసులు ఏ ప్రశ్నలు అడిగినా తడుముకోకుండా సమాధానం చెబుతున్న ఐబొమ్మ రవి, అడిగిన ప్రశ్నలు మళ్లీ అడిగితే మాత్రం కళ్లు ఉరిమి చూస్తున్నాడట. పైరసీ గుట్టు బయటపడ్డాక , సినీ ప్రముఖులను సైతం ఈ కేసులో ఇరికించడానికి విశ్వప్రయత్నాలు చేసినట్లుగా తెలుస్తోంది. సైబర్ క్రైమ్ డీసీపి ఆధ్వర్యంలో 12రోజులపాటు నిందితుడు రవిని విచారించిన పోలీసులు , రవి ఇచ్చే సమాధానాలకు షాకవ్వాల్సి వస్తోందట. మాటలు మార్చి మార్చి మాట్లాడుతూ, చివరకు పరిచయం ఉన్న స్నేహితులు, బంధువులను సైతం మీరెవరు , ఇప్పుడే చూస్తున్నా అంటూ వింత సమాధానాలతో నట విశ్వరూపం చూపిస్తున్నాడట.ఐబొమ్మ వెబ్ సైట్ ద్వారా కోట్లాది రూపాయలు సంపాదించిన రవి, వెబ్ సైట్స్ పోటీ విపరీతంగా పెరగడంతో , వాటి నుండి తట్టుకునేందుకు పట్టుకోండి చూద్దామంటూ ఫేక్ పోస్టర్ ను క్రియేట్ చేసి, పోలీసులకు సవాలు విరిసినట్లుగా తెలుస్తోంది. సినీ రంగానికి చెందిన కొందరు ప్రముఖులు, బయటి వ్యక్తులతో కలిసి ఇదంతా చేస్తున్నారని నమ్మించే ప్రయత్నం చేసినట్లుగా విచారణలో వెలుగు చూసినట్లు సమాచారం. వీ ఆర్ ఇన్ఫో టెక్ పేరుతో ఐబొమ్మ, బప్పం టీవీలను వెబ్ సైట్ లను రిజిస్టర్ చేసినట్లు గుర్తించిన పోలీసులు ,ఇప్పటికే ఆయా కంపెనీలకు మెయిల్ పంపి అదనపు సమాచారం సేకరిస్తున్నారు. తాను పైరసీ సినిమాలు వెబ్ సైట్ లో పెట్టలేదని, కేవలం ఆయా డొమైన్లకు సర్వీసు మాత్రమే ఇచ్చానంటూ తాజాగా కొత్త రాగం అందుకున్నాడుఐబొమ్మ రవి విచారణలో వ్యవహరిస్తున్న తీరుతో పోలీసులు సైతం ఆశ్చర్యపోతున్నాడు. తనతో కలిసి రూమ్ లో ఉన్న స్నేహితులను సైతం గుర్తించడంలో వీర లెవిల్ లో నటిస్తున్నాడు. రవి స్నేహితులైన అంజయ్య, ప్రహ్లాద్, కాళీ ప్రసాద్ కు మాయమాటలు చెప్పి ,వారి వద్ద ఆధార్ ,పాన్ కార్డులను తీసుకుని ,వాటిని మార్చి నకిలీ పత్రాలు సంపాదించడం, ఫోర్జరీ సంతకాలు చేయడం చేసేవాడు. ఇలా తన పేరు క్రైమ్ సీన్ లో లేకుండా చేసేందుకు అవసరమైన అన్ని అడ్డదారులు తొక్కాడు. ప్రాణ స్నేహితుడైన ప్రహ్లాద్ ను పోలీసులు చూపిస్తే , ఇదే మొదటి సారి చూస్తున్నా, అతనెవరో నాకు తెలియదంటూ బుకాయిస్తున్నాడు. అంతేకాదు ఏకంగా పోలీసులకు సైతం తాను నేరం చేశాననే రుజువుందా, నడిపింది ఐబొమ్మ అనే ఆధారాలు ఉంటే చూపండి అంటూ అడ్డదిడ్డంగా వాదిస్తున్నాడట.

## తెలంగాణలో అభివృద్ధి జాడేది..
# కాంగ్రెస్ సర్కార్‌పై కవిత ఫైర్



**సూర్యాపేట, జనవరి 3 :** తెలంగాణలో అభివ ృద్ధి పనులు జరగడం లేదని.. అయిన సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని తెలంగాణ జాగ ృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంతోనే ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయని ఆరోపణలు చేశారు. ఇవాళ(శనివారం) సూర్యాపేట జిల్లాలో జనం బాటలో భాగంగా కవిత పర్యటించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందరరేగా ప్రజలు, రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈక్రమంలో ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు కవిత. సూర్యాపేట జిల్లాలో అభివ ృద్ధి పనులు ఎక్కడవి అక్కడే ఆగిపోయాయని.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. జిల్లా అభివ ృద్ధిలో ఎలాంటి పాత్ర పోషించాలనే విషయంపై తాను ద ృష్టి పెట్టానని చెప్పుకొచ్చారు. అర్వపల్లి మండలంలోని కేజీవీబీ స్కూల్‌ను పరిశీలించానని తెలిపారు. గత ఏడాదిలో తుపాను వచ్చి ఈ స్కూల్ మునిగిపోతే కలెక్టర్ వచ్చి పరిశీలించారని.. కానీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు ఎందుకు తీసుకోలేదని నిలదీశారు కవిత. రాష్ట్రంలో పంట కాల్వల మెయింటెనెన్స్ సరిగా లేదని అన్నారు. కాల్వల్లో కంప చెట్లు పెరిగాయని చెప్పుకొచ్చారు. నీళ్లు రాక అన్నదాతలు ఇబ్బంది పడుతున్న పట్టించుకోరా అని ఫైర్ అయ్యారు. ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ విభాగానికి కనీసం నిధులు ఎందుకు ఇవ్వటం లేదని ప్రశ్నించారు. కోదాడ వరకు నీళ్లు ఇచ్చే డిస్ట్రిబ్యూటరీ కాల్వ 70 కిలోమీటర్లు ఉంటుందని... ఈ కాల్వను సరిగా మెయింటెనెన్స్ ఎందుకు చేయటం లేదని ప్రశ్నించారు. రుద్రమదేవి చెరువు పరిశీలించానని....700 ఎకరాల్లోని ఈ చెరువుకు గోదావరి నీళ్లు రావాల్సి ఉందని తెలిపారు. ఎస్సారెస్పీ స్టేజ్- 2లో భాగంగా నల్గొండ జిల్లాలో రిజర్వాయర్లు రావాల్సిన అవసరం ఉందని వివరించారు. ఈ ప్రాంత రైతాంగానికి మేలు జరిగేలా రిజర్వాయర్లు కట్టే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నించాలని కవిత కోరారు.

## అందెశ్రీ కుటుంబానికి ప్రభుత్వం అండ..
# అసెంబ్లీలో ప్రత్యేక బిల్లు ప్రవేశపెట్టిన భట్టి



**హైదరాబాద్, జనవరి3** : తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రముఖ కవి అందెశ్రీ కుటుంబానికి అండగా నిలవాలని భావించింది. ఇందులో భాగంగా అందెశ్రీ కుమారుడికి ఉద్యోగ అవకాశం కల్పించడానికి వీలుగా 1994 ప్రభుత్వ ఉద్యోగుల నియామకాలు, వేతన నిర్మాణ చట్ట సవరణ బిల్లును రాష్ట్ర శాసన సభలో ఇవాళ ప్రవేశపెట్టింది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఈరోజు(శనివారం) ఈ బిల్లును ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం సభలో మాట్లాడారు. అందె శ్రీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఇందుకోసం చట్టపరమైన మద్దతు అవసరమని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో 1994పబ్లిక్ సర్వీస్ కమిషన్ చట్టంలోని నిబంధనలు సవరించాల్సి ఉందని తెలిపారు. అందె శ్రీ కుమారుడికి ఉద్యోగ అవకాశం కల్పించడం కోసం చేసిన సవరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టామని వెల్లడించారు. 1994 చట్టంలోని సెక్షన్ 2 ప్రకారం 7991 మంది తాత్కాలిక ఉద్యోగులను రెగ్యులరైజ్ చేశామని తెలిపారు. అందులో కొందరు ఉద్యోగులు కోర్టుకు వెళ్లి గతం నుంచి రెగ్యులరైజ్ చేయాలని ఆర్డర్ తెచ్చారని ప్రస్తావించారు మల్లు భట్టి విక్రమార్క. గతంలో ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులు 573/225, 1.1.1995కి ఇది విరుద్ధమని చెప్పుకొచ్చారు. వెనుక తేదీ నుంచి రెగ్యులరైజ్ చేస్తే రాష్ట్ర ప్రభుత్వంపై రూ.20వేల కోట్ల అదనపు భారం పడుతుందని వివరించారు. ఏపీలో ఇలాంటి సమస్య వచ్చినప్పుడు ప్రాస్పెక్టివ్‌గా చట్ట సవరణ చేశారని గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం 25.11.2025న ప్రాస్పెక్టివ్ రెగ్యులరైజేషన్ కోసం ఆర్డినెన్స్ 88 తెచ్చిందని తెలిపారు. ఈ ఆర్డినెన్సును బిల్ నంబర్ 7ద్వారా సభ ఆమోదం కోరుతున్నామని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## మాజీ మంత్రి జోగు రామన్న అరెస్టు

**ఆదిలాబాద్:**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సోయా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎంపీ, ఎమ్మెల్యేల ఇళ్ల ముట్టడికి మాజీ మంత్రి జోగు రామన్న ప్రయత్నించారు. పోలీసులు జోగు రామన్నను అడ్డుకొని బలవంతంగా పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ శ్రేణులకు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. జోగు రామన్న పోలీస్ స్టేషన్ వద్ద సృహ కోల్పోయారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ నేతలు పోలీస్ స్టేషన్ ఎదుటే నిరసనకు దిగారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి ముందడుగు...

**ఏటూరునాగారం ప్రెస్ క్లబ్ అభివృద్ధికి నిధుల కేటాయింపు**
**సీతక్క చిత్ర పటానికి పాలాభిషేకం**



**ములుగు:**ప్రజల సంక్షేమం, అభివృద్ధి పథకాల అమలులో ముందుండే తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అభిమానులు, జర్నలిస్టులు సీతక్క చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఏటూరునాగారం ప్రెస్ క్లబ్ అభివృద్ధి కోసం రూ. 35 లక్షల నిధులు కేటాయించినందుకు కృతజ్ఞతగా శనివారం ఏటూరునాగారం మండలకేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనం నిర్మాణం వద్ద పాలాభిషేకం కార్యక్రమాన్ని చేపట్టారు.జర్నలిస్టుల సంక్షేమానికి, ప్రెస్ క్లబ్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి సీతక్క తీసుకున్న నిర్ణయం అభినందనీయమని పలువురు కొనియాడారు ప్రెస్ క్లబ్ ద్వారా జర్నలిస్టులకు మెరుగైన వసతులు, వృత్తి పరమైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ప్రెస్ క్లబ్ సభ్యులు, స్థానిక నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## అదుపు తప్పిన కారు..పలువురికి గాయాలు

**బెంగళూరు:**కర్ణాటకలోని ఉడుపిలో ఒక ఆటోమేటిక్ కారు బీభత్సం సృష్టించింది. కారు డోర్ సరిగ్గా మూయకపోవడంతో వాహనం నియంత్రణ కోల్పోయి అదుపులేకుండా వెనక్కి, ముందుకు దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో రోడ్డుపై వెళ్తున్న పలువురు గాయపడ్డారు. డ్రైవర్ బ్రేక్, యాక్సిలరేటర్ పెడల్స్ మధ్య గందరగోళానికి గురవ్వడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.

# సావిత్రిబాయి పూలే స్ఫూర్తిని అలవర్చుకోవాలి...

**మహిళల చదువుతూనే సమాజం అభివృద్ధి**

**నాగర్ కర్నూల్ జనవరి 3 (స్కై న్యూస్)** విద్యా విప్లవానికి తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే నిర్వహించిన స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని మహిళలు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు మరియు సాంఘిక సంక్షేమ వసతి గృహ వార్డెన్ మోహన్ కోరారు శనివారం ఆమె జయంతిని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని వివిధ ప్రాంతాలలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహానీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో విద్యను అభ్యసించి ఉపాధ్యాయురాలుగా ఎదగడంతోపాటు విద్యను అభ్యసిస్తేనే స్త్రీ విముక్తి సాధ్యమవుతుందని మహిళలను చైతన్యం చేశారని గుర్తు చేశారు. అస్పృశ్యత అంటరానికనం కుల వివక్ష ను రూపుమాపేందుకు పూలే దంపతులు చేసిన కృషి గణనీయమని కొనియాడారు ఈ సందర్భంగా 15 మంది మహిళా ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ సెక్టోరియల్ అధికారులు ఉపాధ్యాయ సంఘాల నేతలు మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రాధాకృష్ణ భవన్లో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ మహిళా






హక్కులు సాధించుకునేందుకు ఆమె స్ఫూర్తితో ఉద్యమాలకు సిద్ధం కావాలని కోరారు. 175 సంవత్సరాల క్రితం విద్య లేనిదే విజ్ఞానం లేదని సామాజిక అభివృద్ధిలో విద్య యొక్క ప్రాముఖ్యతను ఒక అంశంగా తీసుకొని ఆమె విద్యను అభ్యసించడంతోపాటు 17 సంవత్సరాల వయసులోనే ఈ దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు గా పనిచేశారన్నారు. సొంతంగా ఏర్పాటు చేసిన పాఠశాలలో బాలికలకు విద్య నేర్పించే బాధ్యతలను చేపట్టి నాలుగు సంవత్సరాల కాలంలోనే సుమారు 20 పాఠశాలలను సొంత ఖర్చులతో స్థాపించి ఉచిత విద్య ఉచిత మధ్యాహ్న భోజనం అందిస్తూ వేలాదిమంది బాలికలకు ఉజ్వల భవిష్యత్తును అందించారని కొనియాడారు నేటి మహిళలు వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు. మహిళలను చైతన్య పరచడంతో పాటు మహిళా సేవా మండల్ స్థాపించి సత్యశోధక్ సమాజం ద్వారా బాల్య వివాహాలను అడ్డుకోవడంతోపాటు మద్యపానానికి మూఢనమ్మకాలకు సతీసహగమనం కు వ్యతిరేకంగా ఉద్యమాన్ని నిర్మించారని తెలిపారు ఈ సందర్భంగా విశ్రాంతి పొందుతున్న ఉపాధ్యాయుని శ్రీమతి యశోదను సన్మానించారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ కోశాధికారి వెంకట్ చెట్టి మండల అధ్యక్షులు బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి కార్యదర్శి యుగంధర్ రెడ్డి తోపాటు సంజీవ గౌడ్ పాండు శ్రీనివాసులు కృష్ణయ్య లింగారెడ్డి రవీంద్ర చారి చెన్నయ్య లక్ష్మయ్య వీరేశ లింగం నరోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఎస్సీ వసతి గృహంలో బిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వసతి గృహ వార్డెన్ మోహన్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జీవితం ఎందరికో ఆదర్శవంతమని అన్నారు. విద్యార్థినీలు ఆమెను స్ఫూర్తిగా తీసుకొని విద్యను అభ్యసించడంతోపాటు సామాజిక సేవా కార్యక్రమాలు అసమాతలను తొలగించేందుకు కృషి చేయాలని కోరారు బిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ దేశ చరిత్రలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా ఆమె చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. శ్రీ స్వేచ్ఛ కోసం ఆమె తన జీవితాన్ని త్యాగం చేశారని వివరించారు జీవితమంతా పేద మహిళల అభ్యున్నతి కోసం పాటుపడిన ఆమెను నేటి తరం యువత ఆదర్శం తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు కుమార్ రాము బాలమురళి తదితరులు పాల్గొన్నారు

# నడిగడ్డ భక్తుల ఇలవేల్పు శ్రీశ్రీశ్రీ జమ్ములమ్మ పరశురామస్వామి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తా...

**గద్వాల ఎమ్మెల్యే బండ్ల**

**జోగులాంబ గద్వాల, జనవరి 3 (స్కై న్యూస్):** నడిగడ్డ భక్తులే కాక కర్ణాటక, ఆంధ్ర, తెలంగాణ ప్రాంతం భక్తులు కొలిచే ఇలవేల్పు జమ్మిచేడు శ్రీ జమ్ములమ్మ పరశురామ స్వామి దేవస్థానం అభివృద్ధికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. శనివారం జమ్ములమ్మ దేవాలయ ముఖద్వారం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ముందుగా దాత గంగాధర్ గౌడ్ నెలకొల్పిన జమ్ములమ్మ దేవత విగ్రహం, మండపం కు పూజలు నిర్వహించి ప్రారంభించారు. అలాగే గద్వాల కు చెందిన వేణుగోపాల్ సోదరులు జీవేష్ ఆధ్వర్యంలో నిర్మించిన ఆలయ ముఖద్వారానికి పూజలు నిర్వహించి ప్రారంభించారు. దేవాలయ దాతల ఆధ్వర్యంలో దేవస్థానానికి నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం దేవాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే అమ్మవారికి ప్రత్యేక పూజలు




నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాలలో అమ్మవారికి ఎంతోమంది భక్తులు ఉన్నారని ప్రతి ఒక్కరికి ఉత్సవాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కలిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. దేవాలయ అభివృద్ధికి అందుబాటులో ఉండి సేవలందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఆలయ చైర్మన్ వెంకట్ రాములు, ఈవో పురందర కుమార్, అర్చకులు శేష వస్త్రం, చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అంతకుముందు ఎమ్మెల్యేకు ఆలయ చైర్మన్ ఈవో అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో దేవాలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఎస్ జి టి యు క్యాలెండర్ ఆవిష్కరణ..

**విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సాధించాలి**



నాగర్ కర్నూల్ జనవరి 3 (స్కైన్యూస్) ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచేందుకు ఎస్ జి టి యు ఉపాధ్యాయులు ప్రత్యేకంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కోరారు శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఎస్ జి టి ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్లు ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాభివృద్ధి ఉపాధ్యాయులు ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. ఎస్ జి టి యు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రమేష్ ప్రధాన కార్యదర్శి రాజేందర్ మహిళా అధ్యక్షురాలు వనజ తో పాటు వివిధ మండలాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు

# చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 195 వ, జయంతి వేడుకలు...

**దేవరకద్ర అమరచింత జనవరి 3 (స్కై న్యూస్):** అమరచింత మండల కేంద్రంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 195 వ, జయంతి వేడుకలను పురస్కరించుకొని శనివారం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి బి. ఆర్. ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అక్కల నర్సిములు గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజు పూలమాల లేసి నివాళు లర్పించారు. అనంతరం కార్యక్రమన్ని ఉద్దేశించి అంబేద్కర్ జాతర కమిటీ జిల్లా అధ్యక్షులు అమరచింత విజయ్ మాట్లాడుతూ మహిళలు సమాజంలో చదవకూడదని చెప్పిన సమాజానికి ఎదురుగా ఆమె పుస్తకం పట్టుకొని నిలబడ్డారని అన్నారు. ఆమె పై రాళ్లు, పేడ నీళ్లు చల్లి అవమానించిన ఆమె సంకల్పాన్ని ఆపలేదని అన్నారు. మనదేశంలో స్త్రీ వంటింటికే పరిమితం కావాలని అంక్షలు విధించారని అన్నారు. మను ధర్మ శాస్త్రం స్త్రీలకు విద్యను దూరం చేస్తే, స్త్రీలకు విద్య అవసరమని పట్టు విశ్రమించకుండా విద్యను నేర్పించిన తొలి ఉపాధ్యాయురాలని అన్నారు. విద్యే ఆయుధం అదే సమాజాని మార్చుస్తుందని సంకల్పంతో స్త్రీలకు విద్యను నేర్పించి ఈనాడు స్త్రీలు అనేక రంగాల్లో ముందుకు వెళ్లి అభివృద్ధి సాధిస్తున్నారంటే ఆమె చేసిన కృషి త్యాగనీయమని అన్నారు. స్త్రీ అభ్యుదయవాది వారి త్యాగం వలనే నేడు మహిళలు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారని అన్నారు. చదువుల



తల్లి సావిత్రిబాయి పూలే జయంతిని రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా అధికారికంగా జరుపుకోవాలని ఆదేశాలు జారీ చేయడం అభినందనీయమని అన్నారు. మహనీయుల త్యాగాలను, వారి ఆశయాలను ముందుకు తీసుకొని పోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కిన్నెర అర్జున్, న్యాయవాది ఎస్. అబ్రహం, జింక రవి, కిన్నెర మహేందర్, ఎస్. శ్యామ్ సుమన్, ఎస్. రఘు,ఎస్. ఎస్. సౌండ్ శేఖర్, ఎస్.యువ రాజు,ల్యామినేషన్ విజయ్ కుమార్, కోరి శ్రీను వాసులు,కృష్ణ? నాయక్, పట్నం సూరి, పూల సూరి, ఆటో వెంకటేష్, ఎం. రవీందర్, భాస్కర్,గద్దం శాస్త్రి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాసపల్లి మాజీ సర్పంచ్ జహీరా భీ మృతి

**దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**



రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్, జనవరి 3 :- రంగారెడ్డి జిల్లా కొందుర్గ్ మండలం లోని ఉత్తరాసపల్లి మాజీ సర్పంచ్ జహీరా భీ మృతి చెందారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆమె మరణం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాసపల్లి మాజీ సర్పంచ్ జహీరా భీ మృతి బాధాకరమని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు ఉత్తరాసపల్లి గ్రామంలోని వారి స్వగృహానికి వెళ్లి ఆయన నివాళులు అర్పించారు అనంతరం వారి కుటుంబసభ్యులను ఓదార్చారు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, నాయకులు రామకృష్ణ?, శ్రీనివాస్ రెడ్డి, రమేష్ యాదవ్, వెంకట్ రెడ్డి, అలీమ్ తదితరులు, స్థానికులు ఉన్నారు

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విస్తృతంగా సేవా కార్యక్రమాలు...

**ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నప్రసాద వితరణ**

**నాగర్ కర్నూల్ జనవరి 3 (స్కైన్యూస్)** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విస్తృతంగా సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు సత్యసాయి సేవా సమితి కన్వీనర్ లయన్స్ మెంబర్షిప్ కోఆర్డినేటర్ హకీమ్ విశ్వప్రసాద్ మల్టిపుల్ మీల్స్ అన్ వీల్స్ సమన్వయకర్త మాజీ గవర్నర్ సూరంపల్లి రాధాకృష్ణ? తెలిపారు శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల వెంట వచ్చిన సహాయకులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లయన్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ పిలుపుమేరకు వారం రోజులపాటు ప్రపంచంలోని




అన్ని లయన్స్ క్లబ్బులు అన్న ప్రసాదాల పంపిణీతో పాటు వృద్ధాశ్రమంలో సహాయ కార్యక్రమాలు పాఠశాలల్లో న్యూట్రిషన్ ఫుడ్ పై అవగాహన అనాథలకు ఆహారం అందించడం లాంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలలో భాగంగా వీటిని చేపట్టడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి సత్యసాయి సేవా సమితి కన్వీనర్ ఎలిమేటి ఈశ్వరయ్య తోపాటు బిక్క కంటి కృష్ణ?య్య తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర ఆంధుల సీనియర్ గోల్ బాల్ జట్టు శిక్షణ శిబిరం...



**చిన్న చింతకుంట జనవరి 3 (స్కై న్యూస్):** ఇండియన్ బ్లైండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఈ నెల జనవరి 11 వ తేది నుండి 13 వ తేది వరకు బీహార్ రాష్ట్రంలో పట్నా పట్టణంలోని కంకర్బగ్, పాలిపుత్ర స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో నిర్వహించే 05 వ సీనియర్ (స్త్రీ పురుషులు) నేషనల్ గోల్ బాల్ ఛాంపియన్షిప్-2026 లో పాల్గొనే తెలంగాణ రాష్ట్ర ఆంధుల సీనియర్ (స్త్రీలు పురుషులు) గోల్ బాల్ జట్టు యొక్క శిక్షణ శిబిరం ను గత నెల డిసెంబర్ 20 వ తేది నుండి ఈనెల జనవరి 03 వ తేదీ వరకు చిన్నచింతకుంట మండలం అల్లీపురం గ్రామంలోని మినీ ఇండోర్ స్టేడియం లో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆంధుల గోల్ బాల్ జట్టు కోచ్ నవీన్ కుమార్ మాట్లాడుతూ దాదాపు 15 రోజుల పాటు చిన్న చింతకుంట మండల పరిధిలోని అల్లీపురం గ్రామంలో మినీ ఇండోర్ స్టేడియం లో శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం ద్వారా క్రీడాకారులకు ఎంతో మేలు జరుగుతుంది కాకుండా తమలో ఉన్న లోసుగులను తెలుసుకొని, ఆటలో మేలుకువలను నేర్చుకొని, నైపుణ్యం సంపాదించడానికి ఈ యొక్క శిక్షణ శిబిరం ఎంతో దోహదపడిందని పేర్కొంటూ ఈ శిక్షణ శిబిరంను అల్లీపురం గ్రామ మినీ ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసుకోవడానికి అనుమతి ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డి గారికి మహబూబ్ నగర్ జిల్లా క్రీడలు%ఽ% యువజన అధికారి యస్.శ్రీనివాస్ కి వారి జట్టు తరపు నుండి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆంధుల సీనియర్ (స్త్రీ%ఽ% పురుషుల) గోల్ బాల్ శిక్షణ శిబిరం జట్టు కు దాదాపు 15 రోజులపాటు సహాయసహకారాలు అందించిన అల్లీపూర్ మినీ ఇండోర్ స్టేడియం జూనియర్ అసిస్టెంట్ జి. నరేష్ యాదవ్ ను తెలంగాణ రాష్ట్ర ఆంధుల సీనియర్ గోల్ బాల్ జట్టు సభ్యులు మరియు కోచ్ గండ్ల నవీన్ కుమార్ శాలువతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## మెప్మా కార్యాలయంలో ఎమ్మెల్యే జన్మదిన శుభాకాంక్షలు...



**మహబూబ్ నగర్, జనవరి 3(స్కైన్యూస్)** మహబూబ్ నగర్ నగర పాలక సంస్థ ప్రాంగణంలో మెప్మా కార్యాలయం మహబూబ్ నగర్ ఫస్ట్ ఆధ్వర్యంలో మహిళల ఆర్థిక-సామాజిక అభివృద్ధిని లక్ష్యంగా చేసుకొని నిర్వహిస్తున్న ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మహిళలు స్వయంగా కేక్ కట్ చేసి, మహిళా సాధికారతకు నిరంతరం తోడ్పడుతున్న ఎమ్మెల్యే కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలకు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలు అందించి, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఆయన చేస్తున్న సేవలు తమ జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని వారు పేర్కొన్నారు. ప్రత్యేకంగా మహబూబ్ నగర్ ఫస్ట్ కార్యక్రమం ద్వారా మహిళలకు నైపుణ్యాభివృద్ధి, ఆత్మవిశ్వాసం, ఆర్థిక స్వావలంబన కలిగే దిశగా ఎమ్మెల్యే గారు చూపిస్తున్న దూరదృష్టిని మహిళలు కొనియాడారు. ఆయన నాయకత్వంలో మహబూబ్ నగర్ మరింత ప్రగతి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ, ఆయనకు ఆయురారోగ్యాలు, ప్రజాసేవలో మరిన్ని విజయాలు కలగాలని ప్రార్థించారు.

## లింగారెడ్డి గూడలో పశువైద్య శిబిరం




**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్ జనవరి 3 :-** రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం లింగారెడ్డి గూడ గోపాలమిత్ర కేంద్రంలో డాక్టర్ జి. విజయకుమార్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కే. సునీత డాక్టర్ ముక్కంటి రాజ్ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరము నిర్వహించడం జరిగింది ఈ శిబిరంలో గర్భకోశ వ్యాధులు గల పశువులకు చికిత్స ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎం సి ప్రవీణ్ కుమార్, డిప్యూటీ సర్పంచ్ ఎర్రోళ్ల అశోక్ వార్డు మెంబర్లు, మల్లేష్ యాదవ్, పాడి రైతులతోపాటు గోపాలమిత్ర సూపర్వైజర్ బండ వెంకటేష్, క్యాంపు సమన్వయకర్త ఎ. చంద్రయ్య, గోపాల మిత్రులైన జి. లక్ష్మయ్య, జి. మహేష్ తోపాటు పశుసంవర్ధక శాఖ సిబ్బంది లక్ష్మీనరసింహా గ్రామస్తులు వెంకటేష్ గౌడ్, పాల్గొన్నారు.

## శ్రీ స్వామి అమ్మ వాళ్లకి పల్లకీ ఉత్సవం..!




**శ్రీశైలం ప్రతినిధి: (స్కై న్యూస్) జనవరి 3** శ్రీశైలం దేవస్థానం శుక్రవారం సాయంత్రానికి పౌర్ణమి ఘడియలు రానున్న కారణంగా శ్రీ స్వామిఅమ్మ వార్లకు పల్లకీ ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో (సర్కారి సేవగా) ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించ బద్దాయి. అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడుతాయి.

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు



**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్, జనవరి 3 :-** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని మొక్కను బహుకరించి నూతన సంవత్సరం 2026 శుభాకాంక్షలు తెలిపారు

వార్తాతరంగాలు

ఆదివారం 04 జనవరి 2026

## అభినవ పూలే మా షాద్ నగర్ ఎమ్మెల్యే ఎడ్లపల్లి శంకరన్నా...

**షాద్ నగర్ కాంగ్రెస్ నేత చెంది తిరుపతిరెడ్డి**



రెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని షాద్ నగర్ కాంగ్రెస్ నేత చెంది తిరుపతిరెడ్డి ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే మార్గంలో విద్యావ్యవస్థను అభివ ృద్ధి చేస్తున్న అభినవ పూలే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత చెంది తిరుపతిరెడ్డి కొనియాడారు సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ షాద్ నగర్ విద్యార్థుల కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాన్ని నిర్మించడం, ఫరూక్ నగర్ పాఠశాలను అభివ ృద్ధి చేయడం, మొగిలిగిద్ద పాఠశాలకు నిధులు చేకూర్చడం, కొందుర్గు మండల కేంద్రంలో ఏకైక ృత పాఠశాల నిర్మాణం వంటి కార్యక్రమాల ద్వారా విద్యా వ్యవస్థకు ఎంతగానో మేలు చేస్తున్నారని ఆయన అన్నారు ఆయన వేసే ప్రతి అడుగుకు జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే ఆదర్శమని ఆ రోజున గ్రామ గ్రామాన తిరిగి ఈ దంపతులు విద్యా వ్యవస్థను బాగు చేసి పేద ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారని గుర్తు చేశారు ఇప్పుడు అదే రీతిలో బడుగు బలహీన వర్గాలే లక్ష్యంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముందుకు సాగుతున్నారని అన్నారు విద్యావ్యవస్థను సంఘసంస్కర్తల తరహాలోనే ముందుకు తీసుకు వస్తున్న వీర్లపల్లి శంకర్ చరిత్రలో చెరగని స్థానాన్ని సంపాదిస్తారని ఈ సందరరేగా ఆయన అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతి



**కొత్తగూడెం జనవరి 3( స్కై న్యూస్):**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోస్ట్ ఆఫీస్ సెంటర్లో ఎస్సీ, ఎస్టీ,,బీసీ, మైనార్టీల, జిల్లా నాయకులు తాండ్ర వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించడం జరిగినది, అలనాడు పూలే సతీమణి సావిత్రిబాయి పూలే కి చదువు చెప్పి, ధైర్యసహసాలు నేర్పించి మహిళలలో చైతన్యం నింపిన పూలే ఆదర్శంగా ఈనాడు తాండ్ర వెంకటేశ్వర్లు కూడా మహిళల్లో చైతన్యం రావాలని ధైర్యంగా ముందడుగులో ఉండాలని సావిత్రిబాయి అడుగుజాడల్లో నడవాలని మా మహిళలను చైతన్యవంతం చేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వర్ధంతి, పూలే వర్ధంతి జయంతి, సావిత్రిబాయి పూలే వర్ధంతి జయంతి, ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించడం జరుగుతుంది ఈ సంవత్సరం కూడా మహిళా సంఘం నాయకురాల్లను, కాలేజీ స్టూడెంట్స్ ని, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల నాయకులను, నాయకురాళ్లను ఆహ్వానించి వివిధ సంఘాల నాయకుల సందేశాన్ని వినిపించి మహిళలు మరింత ముందడుగులో ఉండాలని, మన భారత దేశ సంప్రదాయ అడుగుజాడల్లో నడవాలని ఈ సందరరేగా తెలియజేయడం జరిగినది, ఈ సందరరేగా ఉపాధ్యా రాళ్లను, మహిళ సంఘ నాయకురాళ్లను, శాలువాలతో సత్కరించడం జరిగినది, ఇంత మంచి కార్యక్రమం జరిపించి మహానుభావుల అడుగుజాడల్లో నడుస్తున్న తాండ్ర వెంకటేశ్వర్లకు మహిళా సంఘ నాయకుల తరపునుండి శాలవాతో సత్కరించడం జరిగినది,ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు నాయకురాళ్లు పాల్గొనడం జరిగినది

## సావిత్రిబాయి పూలే స్ఫూర్తిని అలవర్చుకోవాలి

**మహిళాల చదువుతుంది సమాజం అభివృద్ధి...**



**చిన్న చింతకుంట జనవరి 3 (స్కై న్యూస్):**విద్య విప్లవారికి తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే ఆదర్శంగా తీసుకొని మహిళలు రావాలని నాయకులు అన్నారు. చిన్న చింతకుంట మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి సెక్రటరీ సంతోష్ అధ్యక్షతన జరిగింది. ఈ జయంతి కార్యక్రమానికి నూతనంగా ఎన్నిక కాబడిన సర్పంచ్,ఉప సర్పంచ్ వార్డు మెంబర్స్ తో పాటు, చిన్నచింతకుంట మండల అంగన్వాడి సూపర్వైజర్స్, అంగన్వాడి టీచర్స్, చిన్న చింతకుంట మండల కేంద్రానికి చెందిన వివిధ పార్టీల నాయకులతో పాటు గ్రామ ప్రజలు పాల్గొని ఘన నివాళులు అర్పించారు.

## ఘనంగా సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు...

**సావిత్రిబాయి పూలే జీవితం నేటి తరానికి సూర్తిదాయకం**



**నాగర్ కర్నూల్ జనవరి 3 (స్కై న్యూస్):**ప్రముఖ సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శనివారం జిల్లా టి.ఎన్.జి.ఓ కార్యాలయాలంలో నాన్ గెజిటెడ్ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.సావిత్రిబాయి పూలే చిత్రపటానికి తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగులు జిల్లా కార్యదర్శి షరూద్దీన్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతికి క ృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు.ప్రతి ఉద్యోగి ఆమెను ఆదర్శంగా తిసుకొవాలని,సమాజంలోనూ తమవంతు అక్షరాస్యతను అభీవ ృద్ధి చెయ్యటం లో ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బాగం కావాలనీ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు షేక్ కరీముల్లా ,ఆర్గనైజింగ్ కార్యదర్శి రెడ్డి రామ్, నాగర్ కర్నూల్ యూనిట్ కార్యదర్శి ఎం.సురేష్ కుమార్,రామక ృష? ,ట్రెజరర్ యాదగిరి ,డీసీ మెంబర్ ఎం.ఆనంద్,బిజినేపల్లి యూనిట్ అధ్యక్షులు కళ్యాణ్ క ృషా?రావు సభ్యులు పెద్దయ్య , మొగులాల్,జితేందర్,సంజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ పట్టణంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు







**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్, జనవరి 3 :-** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు ఈ సందరరేగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర గిరిజన విభాగం కోఆర్డినేటర్ పి. రఘు నాయక్ మీడియాతో మాట్లాడుతూ దేశం గర్వించదగిన గొప్ప మహిళ సావిత్రి బాయి పూలే అని ఆమె దేశంలోని ఎందరో మహిళలకు ఆదర్శంగా నిలిచారని చదువుతోపాటు సమాజాన్ని గొప్పగా చదివి సంఘసంస్కర్తగా చిరస్మరణీయురాలిగా నిలిచిపోయారని కొనియాడారు భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఆమె ఆశయాల అడుగుజాడల్లో ప్రతి మహిళా నడవాలని పిలుపునిచ్చారు మహిళల చైతన్యంతోనే సమాజంలో పూర్తి స్థాయి అభివ ృద్ధి జరుగుతుందన్నారు మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సావిత్రిబాయి అనేక పోరాటాలు చేశారన్నారు మహిళలను విద్యావంతులను చేయాలని మహాత్మా జ్యోతిరావుపూలే గొప్ప ఆలోచనతో ముందుగా తన సతీమణినే చదివించి ఉపాధ్యాయురాలిని చేశాడని తెలిపారు ఆయన మార్గంలోనే సావిత్రిబాయి ఎంతో మంది మహిళలను చైతన్యవంతుల్ని చేసిందని చెప్పారు ఇంటిని చక్కదిద్దినట్టే, సమాజాన్ని చక్కదిద్దడంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని సమాజానికి చాటిన గొప్ప సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే దంపతులని ఆయన కొనియాడారు సమాజంలో ఆనాడు మహిళల స్థితిగతులను ఆకలింపు చేసుకొని వారి సమస్యల పరిష్కారానికి చదివే మూలమని అక్షరాస్యతతో సమాజంలో మహిళలకు గౌరవం ఇనుమడింపజేస్తుందని భావించి ముందుకు కదిలిన ధీరవనిత సావిత్రిబాయి పూలే అన్నారు ఒక తరగతి గదిలోనే విద్యార్థుల భవిష్యత్తు ఉండదని సమాజానికి సేవ చేయడం ద్వారా కూడా జీవిత పాఠాలను గొప్పగా చదువుకుంటామన్న అంకితభావాన్ని ప్రజలకు తెలియజేసిన స్త్రీ మూర్తి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు చరిత్రలో వారి పేర్లు సువర? అధ్యాయాలలో లెక్కించబడ్డాయి అంటే వారు చేసిన నిస్వార్థమైన సేవలే దీనికి కారణమని రఘు నాయక్ తెలిపారు సంఘ సంస్కర్తరాలు స్వర్గీయ సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని పట్టణంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన ప్రత్యేకంగా సావిత్రిబాయి పూలే విగ్రహాలకు నివాళులు అర్పించారు ఈ సందర్బంగా స్థానిక మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి, ప్రముఖ న్యాయవాది బికే ఛాంబర్స్ అధినేత ఎంఏ కరీం తదితరులు జ్యోతిబాయ్ పూలే జయంతి సందరరేగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# షాద్ నగర్ లో శాంతిభద్రతలకు పటిష్ట చర్యలు

**ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు**

**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్, జనవరి 3 :-** రంగారెడ్డి జిల్లా లో షాద్ నగర్ పరిస్థితుల ద ృష్ట్యా శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేకంగా పటిష్ట చర్యలు తీసుకుంటామని నియోజకవర్గంలో ఎల్లవేళలా పోలీసు నిఘా ఉంటుందని ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు వెల్లడించినట్లు కాంగ్రెస్ నాయకులు మీడియాకు తెలిపారు ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ ఏర్పాటు ద ృశ్యా కమిషనర్ ను మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కాంగ్రెస్ రాష్ట్ర గిరిజన కోఆర్డినేటర్ రఘునాయక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చెంది తిరుపతిరెడ్డిలు ప్రత్యేకంగా కలుసుకొని కమిషనర్ సుధీర్ బాబుకు పూల బొకే శాలువాతో సన్మానించారు ఈ సందరరేగా ఉమ్మడి పాలమూరు జిల్లా పాలమూరు ఉన్న సమయంలో జిల్లా ఎస్పీగా పనిచేసిన సుధీర్ బాబు గత అనుభవాల ద ృశ్య ఈ ప్రాంతంపై ప్రత్యేక నిఘా ఉంటుందని చెప్పినట్లు స్థానిక నాయకులు తెలిపారు



ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పేరుతో డిసిపి కార్యాలయాన్ని షాద్ నగర్ ప్రాంతానికి కేటాయించడం పట్ల కాంగ్రెస్ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు ఈ ప్రాంతంలో శాంతిభద్రతలు మరింత పటిష్టంగా ఉంటాయని వారితో పేర్కొన్నట్లు రఘునాయక్ తెలిపారు మినీ ఇండియా గా పేరు ఉన్న షాద్ నగర్ నియోజకవర్గంలో ఆయా రాష్ట్రాలకు చెందిన ప్రజలు ఇక్కడ ఉపాధి కోసం నివాసం ఉంటున్నారని అనేక సందరాల్లో ఎన్నో శాంతి పద్ధతులకు వికాసం కలిగించే చర్యలు ఇక్కడ చోటుచేసుకున్నాయని గుర్తు చేశారు అదేవిధంగా పోలీసు సిబ్బంది సంఖ్య కూడా నియోజకవర్గంలో అన్ని పోలీస్ స్టేషనులకు పెంచాలని కమిషనర్ ద ృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. కమిషనర్ సుధీర్ బాబును కలుసుకోవడం సంతోషంగా ఉందని ఈ ప్రాంత విషయాలు విశేషాలను శాంతిభద్రతల సమస్యలను కమిషనర్ ద ృష్టికి తీసుకువచ్చినట్లు రఘునాయక్ తెలిపారు అదేవిధంగా డిసిపి కార్యాలయం ఏర్పాటు విషయం తదితర అంశాలను వారితో ప్రస్తావించినట్లు తెలిపారు.

# షాద్ నగర్ లో విద్యార్థులకు రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా అవగాహన సదస్సు కార్యక్రమం

**హాజరైన ఎంఈఓ మనోహర్, ఉపాధ్యాయులు విద్యార్థులు**

**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్ జనవరి 3 :-** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ప్రభుత్వం కుంట బడి పాఠశాలలో ఎంఈఓ మనోహర్ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షాద్ నగర్ రవాణా శాఖ అధికారి వాసు హాజరయ్యారు ఈ సందరరేగా షాద్ నగర్ రవాణా శాఖ అధికారి వాసు విద్యార్థులను ఉద్దేశించి పలు సూచనలు చేశారు రోడ్డు నిబంధనలను పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని షాద్ నగర్ రవాణా శాఖ అధికారి వాసు అన్నారు రోడ్డు భద్రతా వారోత్సవాలను ఏటా నిర్వహించి ప్రజలకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్నామన్నారు వాహనాలలో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు తప్పకుండా ధరించాలని, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను తీసుకెళ్లాలని చెప్పారు కండీషన్‌లో ఉన్న వాహనాలనే డ్రైవింగ్ చేయాలన్నారు వాహనాలలో ప్రయాణించేటప్పుడు మద్యం సేవించడం





సెల్‌ఫోన్ చూడడం నిద్రలేమి వంటి కారణాలతో డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించకూడదని చెప్పారు అనంతరం నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడుపుతామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు విద్యార్థులు తమ తల్లిదండ్రులకు ట్రాఫిక్ నిబంధనల గురించి వివరించాలని చెప్పారు మైనర్లు విద్యార్థులు వాహనాలు తమ తల్లిదండ్రుల వద్ద తీసుకోవద్దని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ మనోహర్ తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక రుగ్మతలు తొలగించేందుకు కృషి చేయాలి....

**జోగులాంబ గద్వాల, జనవరి 3(స్కై న్యూస్):**విద్యార్థులకు విద్యా బోధనతోపాటు బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ వంటి సామాజిక రుగ్మతలను తొలగించేందుకు ఉపాధ్యాయులు క ృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతినీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిన నేపథ్యంలో శనివారం ఐడిఓసి సమావేశ మందిరంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్తమ మహిళ ఉపాధ్యాయుల పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మొదట కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి, సావిత్రిబాయి చిత్రపటానికి పూజలు చేశారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో నేటికీ అక్కడక్కడ మహిళల పట్ల వివక్ష కొనసాగుతోందనీ పూలే సూర్తితో ప్రతి ఒక్కరూ స్త్రీ విద్యకు కృషి చేయాలన్నారు. 19వ శతాబ్దంలో మన దేశంలో మహిళలకు చదువు నేర్పించేందుకు ఎన్నో అవాంతరాలను ఎదుర్కొని మహాత్మా జ్యోతిరావు పూలే విశేష క ృషి చేయగా,



ఆయన సహకారంతో సావిత్రిబాయి పూలే 1848లో పూణేలో మహిళలకు మొట్టమొదటి పాఠశాలను ఏర్పాటు చేసి విద్యా బోధన చేశారన్నారు. ఆమె సూర్తితో మహిళ ఉపాధ్యాయులు పుస్తకాల్లోని పాఠ్యాంశాలనే కాక విద్యార్థులకు సామాజిక అంశాల పట్ల కూడా అవగాహన కల్పించాలన్నారు. మన జిల్లాలో కొన్ని మారుమూల ప్రాంతాల్లో నేటికీ కొంతమంది బాల్యవివాహాలను చేస్తున్నారని, ఇతర రుగ్మతులను కూడా రూపుమాపేందుకు ఉపాధ్యాయులు తమ వంతు పాత్ర పోషించాలన్నారు. బాలికలు పదో తరగతి, ఇంటర్ తోనే చదువు మానకుండా ఉన్నత విద్యాభ్యాసం కొనసాగించేలా ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలన్నారు. మన దేశంలో 50 శాతానికి పైగా మహిళ ఉపాధ్యాయులు ఉండడం మనకెంతో గర్వకారణమన్నారు. భవిష్యత్తులో దేశాభివ ృద్ధికీ క ృషి చేసే భావి భారత పౌరులైన నేటి బాలలను ఉత్తములుగా తీర్చిదిద్దే గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. అనంతరం ఎంపిక చేసిన 15 మంది ఉత్తమ మహిళా ఉపాధ్యాయులను కలెక్టర్ ఇతర అధికారులతో కలిసి శాలువా, పూలమాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిని విజయలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నుషిత, బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్ జనవరి 3 :-** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని మండల పరిషత్ ఆవరణలో సావిత్రిబాయి పూలే జయంతిని షాద్ నగర్ జేఏసీ, దళిత, ఉద్యోగ ప్రజా సంఘాలు, బీసీ జనసేన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సావిత్రిబాయి పూలే జయంతి సందరరేగా ఆమె విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందరరేగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీని టార్గెట్ చేయడంపై బీజేపీ మీద విరుచుకుపడ్డారు మహనీయుల అడుగుజాడల్లో నడుస్తామని ప్రజలకు బాసలు చేసి చివరకు మహనీయుల పేర్లను సమాజంలో తొలగించాలని కుట్ర చేస్తుండడం సిగ్గుచేటు అన్నారు స్వాతంతర్యాన్ని తెచ్చిన మహాత్మా గాంధీని దేశానికి శత్రువుగా చూపారంటే రాజకీయాలు ఎంతగా దిగజారాయ అర్థం అవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు సంఘసంస్కర్తలను, మహనీయులను మర్చిపోతే చరిత్ర ఎప్పటికీ క్షమించదని ఆయన అన్నారు జయంతి వర్ధంతి ల సందరరేగా మహనీయులకు దండేసి దండమేటి చేతులు దులుపుకుంటే అయిపోదని వారి ఆశయాలను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర పాలకులపై ఉందన్నారు ఇక సావిత్రిబాయి పూలే గురించి మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం రాకముందే జమీందారీ వ్యవస్థ విదేశీ పాలన ను పారద్రోలాలంటే విద్య ఎంతో అవసరమని భావించిన జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే సామాజిక చైతన్యం కోసం క ృషి చేశారని ఆయన అన్నారు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా ఎంతమంది అవాంతరాలు స ృష్టించిన ద ృఢ సంకల్పంతో ముందుకు సాగి సావిత్రిబాయి పూలే మహిళల్లో చైతన్యం తీసుకువచ్చారని పేర్కొన్నారు ఆమె జయంతిని రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిన ముఖ్యమంత్రికి ఆయన క ృతజ్ఞతలు తెలిపారు ఆమె సామాజిక చైతన్యంతోనే స్వాతంత్రం సాధ్యమైందని ప్రజాస్వామ్య వ్యవస్థ ఆవిష్కరించిందని, నారీ శక్తి పెరిగిందని ఆయన అభిప్రాయపడ్డారు ఇందిరాగాంధీ లాంటి మహిళా ప్రధానులు రాజ్యాన్ని ఏలిన మహిళలు రాష్ట్రపతులుగా ఇతర ఉన్నత వ ృత్తుల్లో పనిచేసిన అది సావిత్రిబాయి తీసుకువచ్చిన చైతన్యమైన అని అన్నారు ఈరోజు అసెంబ్లీలో సీతక్క లాంటి ఎందరో మహిళలు ప్రజా సమస్యలపై పోరాడుతున్నారంటే అది ఆమె చలవేనని పేర్కొన్నారు కొందరు మహిళల పట్ల నేటికీ చులకన భావంతో మాట్లాడుతున్నారని ఇది అత్యంత దారుణమని అన్నారు సావిత్రిబాయి పూలే చాకలి ఐలమ్మ ఝాన్సీ లక్ష్మీబాయి మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే వంటి వ్యక్తులు ఎప్పటికీ మనకు ఆదర్శం అన్నారు ఆ మహనీయుల్లా నిస్వార్థ జీవితాన్ని అలవాటు చేసుకోవాలని పదవులకు అతీతంగా ప్రజా సేవ చేయాలని పిలుపునిచ్చారు సమాజానికి మనం ఏం చేయగలమని ప్రతి ఒక్కరు ఆలోచించాలని ఆయన సూచించారు. ఈరోజు వార్డు సభ్యుడు కోసం కూడా జనం భారీగా పోటీ పడుతున్నారని పదవులు లేకున్నా ప్రజాసేవ చేయవచ్చని ఆయన అన్నారు పదవులకు తైతంగా అతీతంగా పనిచేసి వ్యక్తులే ఈరోజు మహనీయులుగా, సంఘసంస్కర్తలుగా పేరు ప్రతిష్టలు పొందారని గుర్తు చేశారు. కులాలకు అతీతంగా అందరూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ముందుకు రావడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. వారి ఆదర్శాలు ఎప్పటికీ మన వెంటే ఉంటాయని స్పష్టం చేశారు ఈ సందరరేగా జెఎసి, బీసీ జనసేన తదితర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన పూలే జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో జేఏసీ నేతలు, బీసీ సంఘాల నేతలు, కాంగ్రెస్ నాయకులు పూలేకు నివాళులు అర్పించారు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, నేతలు రఘునాయక్, అగ్గనూరు బస్వం, చెంది తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యుడు వెంకట్రామిరెడ్డి, మహిళా నేత వర్ష, ఉప సర్పంచ్ అశోక్, జేఏసీ నేతలు జనార్ధన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, నేతలు రాజేందర్ రెడ్డి, జాంగారి రవి, మాజీ ఎంపిటిసి తుపాకుల శేఖర్, పెంటయ్య, బచ్చలి నరేష్, దిలీప్ కుమార్, కొప్పునూరు ప్రవీణ్, జేపీ జయప్రకాష్, మాధవులు యాదవ్, బుడ్డ నరసింహులు, సింగారం సుదర్శన్, లింగారెడ్డిగూడెం అశోక్, సీతారాం, అంజి యాదవ్, జాంగారి రవి, జంగయ్య, చిన్న శేఖర్, మంగ మధు, సోలిపూర్ అనిల్, సక్రు నాయక్, జగదీష్, నర్సప్పగూడ క ృష?, సర్పంచ్ కొమ్ము క ృష?, మల్లేష్, శ్రీశైలం, మంగ అశోక్, రమేష్, గోపాల్ నాయక్, మహబూబ్, జేఏసీ నేతలు జనార్ధన్, నక్క బాలరాజ్, వెంకట్ రెడ్డి, టిజి శ్రీనివాస్, గొర్ల రాము, హెల్త్ శ్రీనివాస్, మందరం నరసింహులు, రవీంద్రనాథ్, బీసీ జనసేన జాతీయ అధ్యక్షుడు కత్తి చంద్రశేఖర్ అప్ప, మేకల వెంకటేష్, గడ్డమీది రమేష్, కాటం భాగ్యలక్ష్మి గౌడ్, జక్కుల జలజ, టిఎంఆర్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపాగ జంగయ్య, రాజు, మట్ట వెంకటేష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంత నటి నటులు, నిరుద్యోగులకు ఆహ్వానం

**జోగులాంబ గద్వాల:** జోగులాంబ గద్వాల జిల్లాలోని గ్రామీణ ప్రాంత కొత్త నటీనటులకు, నిరుద్యోగులకు ఆర్ ఎక్స్ ఫ్లోర్ మూవీస్ ఆధ్వర్యంలో డ్రగ్స్, మాదకద్రవ్యాల నిర్మూలన పై నిర్మించే సందేశాత్మక చిత్రం నిర్మాణానికి నటీనటులు కావాలని సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ నెల 6న ఎం ఏ ఎల్ డి కళాశాలలో అడిషన్స్ జరుగుతాయని తెలిపారు.ఆర్ ఎక్స్ ఫ్లోర్ మూవీస్ బ్యానర్ ద్వారా మంచి సందేశాత్మక సినిమా నిర్మించబోతున్నాం, ఇందుకుగాను ఈ సినిమాలో గ్రామీణ ప్రాంతపు కొత్త నటీ, నటులను మరియు హీరో, హీరోయిన్లను ఎంపిక చేయుచున్నామనీ కావున పీజీ, డిగ్రీ ,ఇంటర్ కళాశాలలోని ఔత్సాహిక విద్యార్థి,విద్యార్థులను కూడా పాల్గొనవలసిందిగా మనవి. అడిషన్ లో పాల్గొనదలచినవారు వారి వారి డైలాగ్స్,డాన్స్, కామెడీతో 5 నిమిషాలు ప్రదర్శించాల్సి ఉంటుంది సినిమా రంగంలో రాణించాలని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకునేలా మీరు మీ విద్యార్థిని, విద్యార్థులను ప్రోత్సహించి అడిషన్స్ లో పాల్గొనేలా చేయగలరని ప్రొడ్యూసర్ తెలిపారు. వివరాలకుఖీ వలీజూశ్రీనీతీవ మూవీస్,ఔనీ:9441780107,7416603995 గద్వాల.

# గద్వాల లో మహా యాగం



**జోగులాంబ గద్వాల, జనవరి 3(స్కై న్యూస్):**గద్వాల పట్టణం లో శ్రీశ్రీశ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామిజీ వారి ఆధ్వర్యంలో జరుగుతున్న మహా యాగం లోవిజయవంతంగా నడుస్తున్నది.శ్రీశ్రీశ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామిజీ ప్రపంచ శాంతి, మానవావలి అభ్యున్నతి కోసం గద్వాల ప్రాంత ప్రజల సౌభాగ్యం కోసం శ్రీ కృష్ణ పరమాత్మ ఆదేశానుసారం నడిగడ్డ లో ఈ మహా యాగాన్ని తలపెట్టడం ఈ ప్రాంతం చేసుకున్న అదృష్టం.. ఈ యాగ మహత్యం వల్ల ఈ ప్రాంతం సస్యశ్యామలమై మన ప్రాంత ప్రజలు ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో సుఖశాంతులతో వర్ధిల్లాలని ప్రపంచ మానవాళి అంతా వర్ధిల్లాలని కోరుకుంటూ ఈ రోజు ఉదయం 7.30 నిమిషాలకు గణపతి హోమము, గోపూజ, సుదర్శన, నవగ్రహ, నక్షత్ర హోమాలు భక్తులచే జరగడం జరిగింది. ఇక్కడ జరుగుతున్న మహా యజ్ఞంలో భాగస్వాములవడం మన అదృష్టంగా భావించి అన్ని గ్రామాలు,వాడలు నుంచి పెద్ద ఎత్తున జరగడం జరిగింది, భక్తులు గద్వాల యాగశాలకు తరలివచ్చి భగవంతుని కృపకు పాత్రులు కాగలరు.

# సాయి ఎక్సలెంట్ స్కూల్లో అవగాహన సదస్సు...



**జూలూరుపాడు జనవరి 3 (స్కై న్యూస్ ):**సాయి ఎక్సలెంట్ స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు క్రమశిక్షణ నిజాయితీ అంశాలపై అవగాహన సదస్సు. మండల కేంద్రంలోని శ్రీ సాయి ఎక్సెంట్ పబ్లిక్ స్కూల్లో సిక్స్ నుంచి నైన్త్ క్లాస్ విద్యార్థిని విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యక్తిత్వ వికాస శిక్షణ నిపుణులు వై సురేంద్ర పాల్గొని విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడటం జరిగింది.విద్యతోపాటు విలువలు కూడా ప్రతి విద్యార్థికి అవసరమని ఎంత గొప్ప స్థాయిలో ఉన్న వ్యక్తిగత క్రమశిక్షణ అనేది విద్యార్థి జీవితాన్ని మారుస్తుంది అని పిల్లలకి జీవిత లక్ష్యము కమ్యూనికేషన్స్ స్కిల్ వంటి విషయాల పైన అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాయి ఎక్సెంట్ స్కూల్ కరస్పాండెంట్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ విద్యతో కూడిన విలువలను అందించడంలో శ్రీ సాయి ఎక్సెంట్ స్కూల్ ఎప్పుడు ముందుంటుంది అని మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శివకుమారి,ఉపాధ్యాయులు అశోక్ విద్యార్థులు పాల్గొన్నారు.

# మిరప పంట రసం పీల్చే పురుగుల నివారణకు యాజమాన్య పద్ధతులు...



**జోగులాంబ గద్వాల ,జనవరి 3 ( స్కై న్యూస్):**మిరప పంట రసం పీల్చు పురుగుల నియంత్రణకు సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి అక్బర్ బాషా శనివారం ఒక ప్రకటన లో తెలిపారు.జిల్లాలో మిరప పంటలో రసం పీల్చు పురుగుల ఉధృతి పెరిగి ఆకులు ముడుచుకోవడం, పంట ఎదుగుదల తగ్గడం మరియు జెమినీ వైరస్ వ్యాప్తి సమస్యలతో రైతులు అప్రమత్తంగా ఉండి సమగ్ర యాజమాన్య పద్ధతులు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.రైతులు మిరప పొలాల చుట్టూ 2?3 వరుసలుగా జొన్న, మొక్కజొన్న లేదా సజ్జను రక్షణ పంటగా వేసుకోవడం ద్వారా పురుగుల దాడిని తగ్గించవచ్చని తెలిపారు.గట్ల మీద వైరస్ క్రిములకు ఆశ్రయంగా ఉండే కలుపు మొక్కలను పూర్తిగా తొలగించి పొలాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు.వైరస్ సోకిన మొక్కలను గుర్తించిన వెంటనే పీకి నాశనం చేయడం వల్ల వ్యాధి వ్యాప్తి నియంత్రించవచ్చని పేర్కొన్నారు.తామర పురుగులు నీలి రంగుకు, తెల్లదోమలు పసుపు రంగుకు ఎక్కువగా ఆకర్షితమవుతాయని తెలిపారు. అందువల్ల రైతులు ఎకరం పొలానికి తగిన సంఖ్యలో నీలి మరియు పసుపు రంగు జిగురు అట్టలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.పురుగుల నియంత్రణకు వేపనూనెను సూచించిన మోతాదులో నీటిలో కలిపి పిచికారి చేయాలని, అదే సమయంలో సింథటిక్ పైరెత్రాయిడ్ మందులను తరచుగా వాడకూడదని తెలిపారు. పురుగుల నివారణకు ఫిప్రోనీల్ 80% చిఉ 0.20 గ్రా లేదా అసిటామిప్రిడ్ 20% ాఖ 0.20 గ్రా లేదా ఇమిడాక్లోప్రిడ్ 40% + ఫిప్రోనీల్ 40% చిఉ 0.20 గ్రా లేదా సయంత్రానిలిప్రోల్ 10.26 ాఆ1.20 గ్రా లేదా స్పినోటోరమ్ 1 మి.లీ లేదా స్పినోసాడ్ 0.25 మి.లీ లీటరు నీటికి కలిపి 7?10 రోజుల వ్యవధిలో మందులను మార్చి ఆకుల అడుగు భాగం పూర్తిగా తడిచే విధంగా పిచికారీ చేయాలని సూచించారు. పిచికారి చేసే సమయంలో ఆకుల అడుగు భాగం పూర్తిగా తడిచేలా చేయడంతో పాటు,మందు కొంత భాగం నేలపై పడేలా పిచికారి చేయడం వల్ల నేలపై ఉన్న పురుగుల గుడ్లు,లార్వాలు కూడా నశిస్తాయని తెలిపారు. మిరప పంటలో క్రింది ముడత నల్లీ ఆకుల అడుగు భాగం నుండి రసం పీల్చడం వల్ల ఏర్పడుతుందని,నల్లీ ఆశించిన ఆకులు తిరిగేసిన పడవ ఆకారంలో కనిపిస్తాయని తెలిపారు.ఈ సమస్య నివారణకు స్పైరోమెసిఫెన్ 1 మి.లీ.లేదా ప్రొపెర్గిట్ 2.50 మి.లీ. లేదా ఫెనాజాక్విన్ 2 మి.లీ నీటికి కలిపి ఆకుల అడుగు భాగం పూర్తిగా తడిచే విధంగా పిచికారీ చేయాలని సూచించారు.మిరప పంటలో పై ముడతతో పాటు క్రింది ముడత కూడా గమనించిన సందర్భాల్లో ఫెనోప్రోపాత్రిన్ 1.50 మి.లీ.లేదా డైఫెంతురాన్ 1.5 గ్రా.లేదా క్లోరోఫెన్ ఫైర్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు.మిరప పంటలో ఆకులపై మచ్చలు లేదా కాయకుళ్లు కనిపించిన వెంటనే రైతులు ఆలస్యం చేయకుండా ప్రొపికోనజోల్ 1 మి.లీ., అజాక్సీస్ట్రోబిన్ 1 గ్రా. లేదా థయొఫినేట్ మిథైల్ 1 మి.లీ.లీటరు నీటికి కలిపి ఆకులు తడవగా పిచికారీ చేయడం ద్వారా వ్యాధులను సమర్థవంతంగా నియంత్రించవచ్చని తెలిపారు. రైతులు పై సూచనలను పాటిస్తూ మిరప పంటను పురుగులు, వ్యాధుల నుండి కాపాడుకోవచ్చని తెలిపారు.

## ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభల సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రదర్శినిని ప్రారంభించిన నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి





**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్ జనవరి 3:-**ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభల సందర్భంగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లోని ఎస్ఎస్ఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన భారీ ఎగ్జిబిషన్ ను వివేకానంద విద్య సమస్థల సెక్రటరీగా ఆహ్వాన కమిటీ చీఫ్ ప్యాట్రన్ నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఏబీవీపీ అధ్యక్షుడు జానా రెడ్డి అధ్యక్షత వహించారు ఈ ప్రదర్శినిలో ఏబీవీపీ స్థాపన నుంచి నేటి వరకు సాగిన విద్యార్థి ఉద్యమాల చరిత్ర, దేశవ్యాప్తంగా విద్యార్థి సమస్యలపై ఏబీవీపీ నిర్వహించిన ఉద్యమాలు జాతీయ పునర్నిర్మాణంలో విద్యార్థుల కీలక పాత్రను వివరించే చిత్రాలు సమాచారం ప్రదర్శించబడింది జాతీయవాదం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల చిత్ర ప్రదర్శన దేశానికి మార్గదర్శకులైన జాతీయ నాయకుల జీవితాలు వారి త్యాగాలు సేవా భావాన్ని ప్రతిబింబించే విశేషాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు వందే మాతరం గీతం రచనకు 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వందేమాతరం రామచందర్ ప్రదర్శిని పేరుతో ప్రత్యేక చిత్ర ప్రదర్శనను ఏర్పాటు చేయగా దేశభక్తి భావాన్ని మరింత బలపరిచేలా ఈ విభాగం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది ఈ సందర్భంగా నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూవందే మాతరం గీతం ఒకప్పుడు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాగిన స్వాతంత్ర్య పోరాటానికి ప్రేరణగా నిలిచింది నేటికీ ప్రతి భారతీయుడి హృదయంలో దేశభక్తిని రగిలించే శక్తివంతమైన గీతం అది వందే మాతరం 150 సంవత్సరాలు పూర్తైన ఈ సందర్భంలో వికసిత భారత్?2047 లక్ష్యాన్ని సాధించేందుకు దేశవ్యాప్తంగా మరోసారి ప్రజల్లో ప్రేరణ నింపాల్సిన అవసరం ఉంది అని అన్నారు రాబోయే రోజులు భారతదేశానివి యువతరానివేనని పేర్కొంటూ విద్యార్థులు దేశం కోసం గొప్ప క్రీడాకారులుగా శాస్త్రవేత్తలుగా నిపుణులుగా ఎదగాలని, ఏ వృత్తిలో ఉన్నా దేశం కోసం అనే భావనతో ఆలోచించాలన్నారు విద్యార్థి ఉద్యమం అనేది కేవలం డిమాండ్లకే పరిమితం కాకుండా, దేశ భవిష్యత్తును నిర్మించే శక్తివంతమైన ఉద్యమం విద్యార్థుల్లో జాతీయ భావన, క్రమశిక్షణ, సేవా దృక్పథాన్ని పెంపొందించడంలో ఏబీవీపీ కీలక పాత్ర పోషిస్తోంది అని తెలిపారు ఏబీవీపీ ఉద్యమాల ద్వారా దేశానికి అనేక మంది సేవాభావంతో పనిచేసే నాయకులు, సమాజహితాన్ని ముందుంచే వ్యక్తులు ఎదిగారని, జాతీయ నాయకుల చరిత్రను తెలుసుకోవడం ద్వారా యువతలో దేశభక్తి, త్యాగ భావన మరింత బలపడుతుందని అన్నారుఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షుడు డా. జానా రెడ్డి, జాతీయ కార్యదర్శి శ్రవణ్ బీ రాజు, రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు, సోనీతో పాటు రాష్ట్ర, విభాగ, జిల్లా స్థాయి నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గిరిజనుల ఇళ్లను కూల్చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

## ఆందోళనకు దిగిన సిపిఎం నాయకులు





**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్ జనవరి 3 :-** రంగారెడ్డి జిల్లా లోని మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని పెద్ద మంగళారం రెవెన్యూలో సర్వేనెంబర్ 210, 211, 212 లలో గిరిజనుల ఇళ్లను కూల్చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం మొయినాబాద్ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ సిపిఎం నాయకులు కార్యకర్తలు ఆందోళనకు దిగారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనులు న్యాయబద్ధంగా చట్టబద్ధంగా ప్లాట్లు కొనుగోలు చేసి అన్ని అనుమతులతో ఇల్లు నిర్మించుకున్నారని అన్నారు కొంతమంది రాజకీయ పెద్దల రియల్ ఎస్టేట్ బ్రోకర్ల ప్రోత్బలంతో మున్సిపల్ అధికారులు గిరిజనుల ఇళ్లను కూల్చివేయడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది సిపిఎం మొయినాబాద్ మండల కార్యదర్శి సిహెచ్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వ అధికారులు కూల్చేసిన ఇళ్లను పరిశీలించడం అదేవిదంగా 111 జీవో సాకుతో పేదల ఇళ్లను కూల్చి వేస్తున్నారని ధనికుల ఫామ్ హౌస్ రిసార్ట్స్ కమర్షియల్ బిల్డింగ్స్ జోలికి వెళ్లకుండా పేదలపై ప్రతాపం చూపుతున్నారని అన్నారు ఇళ్ల కూల్చివేతకు కారణమైన కొంతమంది రియల్ ఎస్టేట్ బ్రోకర్స్ లపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఇండ్లు కూల్చేసిన మున్సిపల్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు గిరిజనుల తరఫున సిపిఎం పార్టీ న్యాయపోరాటం చేస్తుందని వారికి న్యాయం జరిగేంత వరకు వారికి అండగా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం మొయినాబాద్ మండల నాయకులు మహేందర్, రాజేందర్ చెన్నయ్య నరసింహ ప్రభుదాస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# నాల్సా (పేదరిక నిర్మూలన పథకాల సమర్ధ అమలు) పథకం 2015 అమలుపై అవగాహన కార్యక్రమం....



**జోగులాంబ గద్వాల, జనవరి 3(స్కై న్యూస్,)** జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో గద్వాల మండలంలోని తెలుగోనిపల్లి గ్రామంలోని పంచాయతీ ఆఫీసులో నిర్వహించిన అవగాహన కార్యక్రమం లో గ్రామ ప్రజలు, ఆశా మరియు అంగన్వాడీ సిబ్బందిని ఉద్దేశించి లీగల్ డిఫెన్స్ కౌన్సిల్స్ శ్రీనివాసులు మరియు లక్ష్మణ స్వామి మాట్లాడుతూ "నాల్సా (పేదరిక నిర్మూలన పథకాల సమర్థ అమలు) పథకం ? 2015" ను సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా సమాజంలోని పేద మరియు బలహీన వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు చేపడుతున్నామని, ఈ పథకం ప్రధాన లక్ష్యం కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పేదరిక నిర్మూలన, సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు పూర్తిగా చేరేలా చేయడం. ఈ క్రమంలో న్యాయ సేవల ప్రాధికార సంస్థ లీగల్ సర్వీసెస్ వాలంటీర్లు, పారా లీగల్ వాలంటీర్లు, సంబంధిత శాఖల సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు, లీగల్ లిటరసీ శిబిరాలు మరియు ఫిర్యాదుల పరిష్కార చర్యలను చేపడుతున్నాయి. పథకం అమలులో భాగంగా వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు, దళితులు, గిరిజనులు, అసంఘటిత రంగ కార్మికులు వంటి వర్గాలకు సంబంధించిన పెన్షన్లు, ఆరోగ్య బీమా, ఉపాధి, గృహ, ఆహార భద్రత తదితర పథకాలపై ప్రత్యేక దృష్టి సారించబడుతోంది.అర్హులైన లబ్ధిదారులు తమకు అందాల్సిన పథకాల ప్రయోజనాలు అందకపోతే సమీప న్యాయ సేవల ప్రాధికార సంస్థను సంప్రదించి ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని అధికారులు తెలిపారు. పేదరిక నిర్మూలన ప్రభుత్వ పథకాలు: ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందడంలో సహాయం మరియు బాల్య వివాహ నిర్మూలనకు అందరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 మరియు 15100 ఫోన్ చేసి వారి యొక్క సమస్యలను చెప్పవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ డి. లక్ష్మణస్వామి గారు, పంచాయతీ సెక్రెటరీ వెంకటలక్ష్మి, గ్రామ సర్పంచ్ బీసన్న గారు, పారా లీగల్ వాలంటీర్స్ పరశు రాముడు, చైల్డ్ లైన్ అధికారి చిట్టెమ్మ పాల్గొన్నారు.

వార్తాతరంగాలు



# మహాశివరాత్రి ఏర్పాట్లపై సమీక్షా సమావేశం..!

## శ్రీశైలం లో ఫిబ్రవరి 8 నుండి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు..!

**శ్రీశైలం ప్రతినిధి (స్కై న్యూస్) జనవరి 03:** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 08వ తేదీ నుంచి 18వ తేదీ వరకు జరుగనున్నాయి. మహాశివరాత్రి పర్వదినం ఫిబ్రవరి 15తేదీన రానున్నది. 11 రోజులపాటు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై చర్చించేందుకు శనివారం కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు, దేవస్థానం యూనిట్ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షకులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా ఈఓ యం. శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి మరియు జిల్లా యంత్రాంగ సహాయ సహకారాలతో, ధర్మకర్తల మండలి సహకారంతో మహాశివరాత్రి ఏర్పాట్లన్నీ కూడా పకడ్బందీగా చేయాలన్నారు. ఈ సందరరేగా వివిధ విభాగాల వారీగా బ్రహ్మోత్సవ ఏర్పాట్లకు సంబంధించిన అంశాలను కూలంకుషంగా చర్చించారు. ఆయా విభాగాధిపతులకు, పర్యవేక్షకులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అన్ని విభాగాలు కూడా ఇప్పటికే రూపొందింపజేసుకున్న ప్రణాళికను అనుసరించి ఏర్పాట్లన్నీ సకాలంలో పూర్తి చేయాలన్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 8న ప్రారంభమవుతున్నప్పటికీ భక్తులు ముందస్తుగానే క్షేత్రానికి చేరుకునే అవకాశం ఉందన్నారు. అందుకే శివరాత్రి పనులను మరింత వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా పనులు పూర్తి నాణ్యతతో ఉండాలని ఆదేశించారు. ముఖ్యంగా అన్ని విభాగాలు కూడా సమిష్టిగా పరస్పర సమన్వయంతో ఉత్సవ నిర్వహణలో విధులు నిర్వహించాలన్నారు. గత సంవత్సరం కంటే కూడా ఈ సంవత్సరం భక్తులరద్దీ పెరిగే అవకాశం ఉందన్నారు. అందుకే అన్నీ ఏర్పాట్లు కూడా గత సంవత్సరం కంటే కూడా అధికస్థాయిలో చేయాలన్నారు. ముఖ్యంగా గత సంవత్సరం కంటే కూడా ప్రతీచోట కూడా అవకాశం మేరకు 20 నుండి30 శాతం దాకా అదనపు



ఏర్పాట్లు ఉండాలన్నారు. పాదయాత్రతో వచ్చే భక్తుల సౌకర్యార్థం నాగలూటి, పెద్దచెరువు, భీమునికొలను, కైలాసద్వారం, సాక్షిగణపతి మొదలైనచోట్ల చేయాల్సిన ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అటవీశాఖ వారి సహకారంతో నడకదారిలో వచ్చే భక్తులకు ఆయా ఏర్పాట్లను కల్పించాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. మహాశివరాత్రికి వచ్చే భక్తులు సేద తీరేందుకు ఆరుబయలు ప్రదేశాలలో విశాలమైన ప్రాంగణం ఉండేటట్లుగా పైప్‌పెండాల్స్, షామియానాలు మొదలైనవాటిని వీలైనంత ఎక్కువ విస్తీర?ంలో ఏర్పాటు చేయాలన్నారు. వీటివద్ద తగినంత విద్యుద్దీపాల ఏర్పాట్లు ఉండాలన్నారు. ముఖ్యంగా క్యూలైన్ల నిర్వహణ పకడ్బందీగా ఉండాలన్నారు. క్యూలైన్లన్నీ ద ృఢంగా ఉండేవిధంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. అదేవిధంగా ప్రస్తుతం ఉన్న ప్రజాసౌకర్యాలకు ( మూత్రశాలలు మరియు మరుగుదొడ్లు) అవసరమైన అన్ని మరమ్మతులు చేయించి వినియోగంలోకి వచ్చేవిధంగా తగు ఏర్పాట్లు చేయాలని ఇంజనీరింగ్ మరియు పారిశుద్ధ్య విభాగాన్ని ఆదేశించారు. బ్రహ్మోత్సవాల సమయంలో మంచినీటిసరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు. రోజువారి నీటిసరఫరా సామర్థ్యాన్ని, బ్రహ్మోత్సవాలలో క్షేత్రానికి వచ్చే భక్తులరద్దీని బేరీజు వేసుకుంటూ తగు ముందస్తు జాగ్రత్తలో నీటిసరఫరా ఏర్పాట్లు ఉండాలన్నారు. క్షేత్రపరిధిలో అవసరమైనచోట్ల అదనపు కుళాయిలను కూడా ఏర్పాటు చేయాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ పట్ల తగు ముందస్తు ఏర్పాట్లు ఉండాలన్నారు. గతంలో వలనే క్షేత్రపరిధిని జోన్లుగా, సెక్టార్లుగా విభజించి, ఎప్పటికప్పుడు చెత్తాచెదారాన్ని తొలగించే విధంగా పారిశుద్ధ్య ఏర్పాట్లు ఉండాలన్నారు. పార్కింగు ఏర్పాట్లు, సామాన్లు భద్రపరుచుగది, ట్రాఫిక్ నియంత్రణ మొదలైన అంశాలపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, భద్రతా విభాగం ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలన్నారు. గత సంవత్సరం కంటే కూడా ఈసారి అదనపు ప్రదేశాలలో పార్కింగ్ ఏర్పాట్లు ఉండాలన్నారు. పార్కింగ్ ప్రదేశాల వివరాలు స్పష్టంగా తెలిసేవిధంగా సూచికబోర్డులు అధికసంఖ్యలో ఉండాలన్నారు. అదేవిధంగా పాతాళగంగలో కూడా అన్ని ఏర్పాట్లను చేయాలన్నారు. ముఖ్యంగా పాతాళగంగలో సేఫ్టీమెష్ (రక్షణ కంచె), పాతాళగంగలో మహిళలు దుస్తులు మార్చుకునేందుకు అవసరమైన గదుల ఏర్పాట్లు, పాతాళగంగమెట్లమార్గంలో అవసరమైన మరమ్మతులు మొదలైనవాటిపట్ల శ్రద్ధ కనబర్చాలన్నారు. భక్తులరద్దీకనుగుణంగా అన్నప్రసాదవితరణ ఏర్పాట్లు ఉండాలన్నారు. క్షేత్రపరిధిలో అన్నదానం చేసే స్వఛ్ఛందసేవాసంస్థలకు దేవస్థానం పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు. గత సంవత్సరం లడ్డు ప్రసాదాల వినియోగాన్ని ద ృష్టిలో ఉంచుకుని ఈ సారి తగినన్నీ లడ్డు ప్రసాదాలను సిద్ధం చేసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రస్తుతం వున్న కౌంటర్లకు అదనంగా మరో 20 లడ్డుకౌంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. మొత్తం 30 లడ్డు ప్రసాదాలకౌంటర్లు అందుబాటులో ఉంచాలన్నారు.

## కొత్తగూడెం ఏరియ లో పనిచేస్తున్న

# కాంట్రాక్ట్ ఉద్యోగులపై ప్రత్యేక చొరవ

**సింగరేణి జనవరి 3 (స్కై న్యూస్ ):**కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఆదేశానుసారం, జిఎం యొక్క ప్రత్యేక చొరవతో కొత్తగూడెం ఏరియాలోని వివిధ డిపార్ట్మెంట్ గనులలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు తప్పనిసరిగా సిఎంపిఎఫ్ / ఈపీఎఫ్ నెంబర్ కలిగి ఉండి వారి నెలసరి జీతం నుండి సీఎంపిఎఫ్ / ఈపిఎఫ్ అమౌంట్ రికవరీలపై దశలవారీగా సంబంధిత అధికారులతో సిఎంపిఎఫ్ అధికారులతో రివ్యూ మీటింగ్ ను కండక్ట్ చేసి కాంట్రాక్టు ఉద్యోగులకు ప్రతినెల క్రమం తప్పకుండా నెలసరి జీతం (సీఎంపిఎఫ్ / ఈపిఎఫ్ అమౌంట్ రికవరీ) అయి వచ్చేలా చేపట్టడం జరిగింది. తద్వారా కాంట్రాక్టు ఉద్యోగులకు గతంలో ఎన్నడూ లేనివిధంగా మార్చి 2024 వరకు సీఎంపిఎఫ్ రికవరీ అమౌంట్ తెలియజేయు స్లిప్పులను నూతన సంవత్సర వేడుకలలో కాంట్రాక్టు ఉద్యోగులకు ఇవ్వడం జరిగింది. అలాగే 2025 సంవత్సరంలో రికవరీ అయినా అమౌంట్ వివరాలను తెలియజేసిన స్లిప్పులను కూడా త్వరితగతిన పంపిణీ చేయుటకు కావలసిన వివరములను సీఎంపీఎఫ్ అధికారులతో చర్చలు జరపడం ద్వారా వీలైనంత తొందరలో మార్చ్/ 2025 వరకు రికవరీ అయిన సీఎంపిఎఫ్ అమౌంట్ వివరములు తెలియజేసే సీఎంపిఎఫ్ స్లిప్ లను ఇవ్వడం జరుగుతుంది మరియు రెగ్యులర్ ఉద్యోగులకు సమానంగా సిఎంపీఎఫ్ సి-కేర్ ఆన్లైన్ పోర్టల్ లో కాంట్రాక్ట్ ఉద్యోగులకు కూడా తమ సమస్సరాంతర బ్యాలెన్స్ను చూసుకోవడానికి కాంట్రాక్టు ఉద్యోగుల మాస్టర్ డేటా పొందుపరచడానికి ఏర్పాట్లు చేయవలసిందిగా పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులను ఆదేశించడం జరిగింది. అలాగే కాంట్రాక్టు ఉద్యోగులు ఎవరైనా ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ కు గురై ప్రాణాలు కోల్పోయినట్లయితే వారికి తప్పనిసరిగా యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ కవరేజ్ అయ్యేలా ప్రతి ఒక్కరికి హెచ్డిఎఫ్సి బ్యాంక్ నందు ఖాతా కలిగి ఉండేలా చర్యలు చేపట్టడం జరిగింది. అలాగే నూతనంగా



ప్రవేశపెట్టిన ఈఎస్ఐ సౌకర్యం పై అవగాహన సదస్సు మరియు సభ్యత్వ రిజిస్ట్రేషన్ లను కొత్తగూడెం ఏరియాలోని 10 మంది అంతకన్నా ఎక్కువ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ను కలిగి 21వేల నెలసరి జీతం కన్నా తక్కువ జీతభత్యం కలిగి ఉన్న కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యొక్క కాంట్రాక్టర్లను కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అలాగే వారికి సంబంధిత సింగరేణి అధికారులు, సిబ్బందితో ఈఎస్ఐ సౌకర్యము పై అవగాహన సదస్సును తేదీ.08. అక్టోబర్ .2025 ఒ 09. అక్టోబర్ 2025 లలో కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్, కాన్ఫరెన్స్ హాల్ నందు ఈఎస్ఐసి అధికార బృందం హైదరాబాద్ వారిచే అవగాహన సదస్సుతో పాటు సభ్యత్వ రిజిస్ట్రేషన్ నమోదు కార్యక్రమం నిర్వహించి ప్రతి ఒక్క కాంట్రాక్టు తన దగ్గర పనిచేసే కాంట్రాక్టు ఉద్యోగి ఈఎస్ఐ సౌకర్యాన్ని లబ్ధి పొందేలా చర్యలు చేపట్టారు. తద్వారా సింగరేణి సంస్థల్లో వివిధ విభాగాల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని, వారు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తొలి అడుగుగా ఈఎస్ఐ (ఉద్యోగుల రాష్ట్ర భద్రతా బీమా) సౌకర్యాన్ని అందించేందుకు సింగరేణి యాజమాన్యం వారు ఈ అవగాహన తన ఏర్పాటు చేశారని ఈ సౌకర్యం కేవలం కార్మికులకే కాకుండా వారి కుటుంబ సభ్యులకూ వర్తించనుందని, దీని ద్వారా కాంట్రాక్ట్ కార్మికులు మెడికల్ సౌకర్యాలు పొందగలుగుతారని తెలియజేసారు.

# తహసీల్దార్ యూసుఫ్ అలీని సస్పెండ్ చేయాలి....

### గెలుపులు బలోపేతానికి నిదర్శనం

**నాగర్ కర్నూల్ జనవరి 3 (స్కై న్యూస్)** జిల్లాలో ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికలలో బిజెపి గెలుపు నిదర్శనం గా నిలుస్తుందని బిజెపి జిల్లా అధ్యక్షులు వేముల నరేందర్ రావు అన్నారు శనివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షుడు కళ్యాణ్ ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ జిల్లాలో 23 మంది సర్పంచులుగా గెలుపొందారని 100 మంది ఉపసర్పంచులుగా ఎన్నిక కాబడటం జరిగిందని అదేవిధంగా 800 మంది వార్డు సభ్యులుగా విజయం సాధించారని తెలిపారు. త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలలో జిల్లాలోని మూడు మునిసిపాలిటీలను బిజెపి విజయం సాధిస్తుందని అదేవిధంగా ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలలో కూడా అనూహ్యంగా బిజెపి విజయం సాధించి తమ సత్తా చాటుతుందని అన్నారు. సమావేశంలో రాష్ట్ర






ఉపాధ్యక్షుడు కళ్యాణ్ మాట్లాడుతూ జిల్లాలోని ఉరుకొండ పేట తహసిల్దార్ యూసుఫ్ అలీ అవినీతి అక్రమాలకు పాల్పడుతూ అసైన్డ్ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కట్టబెడుతున్నారని దానిపై విచారణ చేపట్టి శాఖ పరమైన చర్యలు చేపట్టడంతో పాటు అతన్ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. సర్వే నెంబర్ 180లో నాలుగు ఎకరాల 10 గుంటల అసైన్డ్ భూమిని ఇతరులక ఇతరులకు పట్టా చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో సుమారు 400 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూములను రెవెన్యూ అధికారులు రియల్ ఎస్టేట్ మాఫియా కుమ్మక్కై ఇతరత్న మార్గాల ద్వారా పట్టాలు చేయడం జరుగుతుందని వీటిపై విచారణ చేపట్టాలని కలెక్టర్స్ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దళితుల గిరిజనుల భూములను ఆక్రమించుకునేందుకు ప్రయత్నం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రం గౌడ్ మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి చంద్రకళ కార్యాలయ కార్యదర్శి చందు తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు భద్రత వారోత్సవ భాగంలో ఆర్టీసి డ్రైవర్లకు అవగాహనా కార్యక్రమం

**హైదరాబాద్ :** రోడ్డు భద్రత వారోత్స వం భాగం లో కాచిగూడ ట్రాఫిక్ పోలీసులు ఏ సి పి ఆదేశాల తో బర్కతపురఆర్ టీ సి డిపో లో మేనేజర్ మంజులతో కలిసి డ్రైవర్ లకు రోడ్డు భద్రత పై ముఖ్య సూచనలు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎస్ ఐ లు శ్రీకాంత్ ఆర్ ఎస్ ఐ తో పాటు రాకేష్ లు పాల్గొని డ్రైవర్లకు సూచనలు ఇచ్చారు. ముఖ్యం గా రోడ్డు పై కనురెప్పపాటున జరిగే ప్రమాదలను దృష్టిలో పెట్టుకుని, ప్రయాణికులను, కుటుంబ సభ్యులను అందరి గురించి ఆలోచించాలని కాగా బస్సు నడిపించే టప్పుడు సెల్ ఫోన్లో మాట్లాడవద్దని అన్నారు. అనంతరం డి ఏం మాట్లాడుతూ సంస్థ మనుగడ కోసం నిరంతరం శ్రామిస్తున్న కార్మికులు మీకుటుంబాలను, ప్రయాణికులభద్రతే మనకు ముఖ్యం అని అన్నారు. ఈ సదస్సు లో అధికారులు విజయ లక్ష్మి తో పాటు పలు వూరు డ్రైవర్లు, కండక్టర్లు, శ్రామికులు పాల్గొన్నారు.

## ఇర్కోడ్ లిఫ్ట్ పనులు పూర్తి చేయండి

### మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట :** సిద్దిపేట జిల్లాలోని మల్లన్న సాగర్ ద్వారా మూడు నియోజకవర్గాలకు సాగు నీరు అందించే ఇర్కోడ్ లిఫ్ట్ పథకం. ఇర్కోడ్ లిఫ్ట్ పూర్తి అవుతే 17వేల ఎకరాలకు సాగు నీరు వస్తుంది21 గ్రామాలకు, 10వేల మంది రైతు కుటుంబాలకు మేలు జరుగుతుంది. రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి లేఖ వ్రాసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు. సిద్దిపేట మరియు దుబ్బాక నియోజకవర్గాల్లోని బీడు భూములను సస్యశామలం చేయడానికి కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టులో భాగంగా శ్రీ కొమురవెల్లి మల్లన్నసాగర్ రిజర్వాయర్ నిర్మించడం జరిగింది. అందులో భాగంగా ఇర్కోడ్ లిఫ్ట్ నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని పనులు వెంటనే పూర్తి చేయాలని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు లేఖ వ్రాసారు. మల్లన్న సాగర్ రిజర్వాయర్ పరిధిలో 2020 సంవత్సరం నుండి కొత్త ఆయకట్టును సృష్టించుకున్నామని. అయితే సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్ నియోజకవర్గాల్లో రిజర్వాయర్ మట్టానికి ఎత్తులో ఉన్న 17,377 ఎకరాల భూమికి సాగు నీరు అందడం లేదని దీనికోసం మా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇర్కోడు లిఫ్ట్ పనులను చేపట్టామని పేర్కొన్నారు. 2023 వరకు 95శాతం పనులు పూర్తి చేశాం. మరో 5శాతం పంపు హౌస్ పనులు మాత్రమే మిగిలిఉన్నాయని. ఈ లిఫ్ట్ పనులను పూర్తిచేస్తే సిద్దిపేట నియోజకవర్గం లోని 6 గ్రామాలు, 4వేల 244 ఎకరాల ఆయకట్టు, దుబ్బాక నియోజకవర్గం లో 13గ్రామాలు 11వేల 607 ఎకరాల అయకట్టు, గజ్వేల్ నియోజకవర్గం లో రెండు గ్రామాలు 1526 ఎకరాల ఆయకట్టు మొత్తం 21 గ్రామాలు 17 వేల 377 ఎకరాల ఆయకట్టు కు సాగు నీరు అందుతుంది,దాదాపు 10వేల మంది రైతులకు ప్రయోజనం కలుగుతుందని చెప్పారు.. బీడు భూములు పచ్చదనాన్ని సంతరించుకుంటాయి. తక్కువ ఖర్చుతో ఎక్కువ సాగు అని పదేపదే మీరు చెబుతున్న మాటలు నిజం కావాలంటే ఇర్కోడు లిఫ్టు పనులను వెంటనే చేపట్టి రైతు లకు మేలు చేయాలని విజ్ఞప్తి చేశారు

## మహిళను దుర్భాషలాడిన కండకర్ట్‌పై వేటు

**హైదరాబాద్ :** ఆర్టీసీ బస్సులో మహిళను దుర్భాషలాడుతూ అసభ్యంగా మాట్లాడిన హయత్ నగర్ డిపోకు చెందిన ఆర్టీసీ కండక్టర్ ప్రశాంత్ ను డిపో మేనేజర్ శ్రీనివాసరావు విధుల నుండి తొలగించారు. ఔట్ సోర్సింగ్ లో గత నెల రోజుల క్రితం ప్రశాంత్ అనే కండక్టర్ విధుల్లో చేరాడు. బుధవారం నాడు చాదర్ఘట్ సమీపంలో చౌరస్తా వద్ద బస్సు ఆపమని అడిగినందుకు కండక్టర్ ఆపడం కుదరదని చెప్పటంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో మహిళ ను అసభ్యంగా మాట్లాడడంతో మాకు వచ్చిన వీడియో ఆధారంగా కండక్టర్ను సర్వీస్ నుంచి తొలగించినట్టు డిపో మేనేజర్ శ్రీనివాసరావు తెలిపారు...

## మేడ్చల్ ఆర్టీయే కార్యాలయంలో రహదారి భద్రతా మాసోత్సవాలు

**కుత్బుల్లాపూర్ :** మేడ్చల్ జిల్లా రవాణా శాఖ ఆద్వర్యంలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు ఈ నెల01 వ తేది నుండి 31 వరకు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గురువారం నాడు మేడ్చల్ జిల్లా రవాణాశాఖ కార్యాలయ ఆవరణలోవాహన వినియోగ దారులచేత రహదారి భద్రత ప్రతిజ్ఞ చేయించారు. నేను భారతదేశ పౌరుడిగా, మోటారు వాహనముల చట్టంలో పొందుపరచిన రోడ్డు నియమ నిబంధనలను పాటిస్తానని, ఇతరులకు శ్రేయస్సుని, తోటి రోడ్డు వినియోగదారులను గౌరవిస్తానని, రోడ్డు ప్రమాదములు జరగకుండా నా కర్తవ్యాలను శ్రద్ధతో, అంతఃకరణశుద్ధితో నిర్వహిస్తానని, రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించనని, ప్రయాణం గాని లేకుండా ప్రజలందరూ మన రోడ్లపై సురక్షితంగా ప్రయాణం చేయడానికి సహకరిస్తానని దృఢసంకల్పంగా ప్రమాణం చేస్తున్నానని ప్రతిజ్ఞ చేయించారు ఈ సందర్భంగా ద్విచక్ర వాహనాల దారులకు,,హెల్మెట్ ప్రాదాన్యతనిస్తూ ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించి,రోడ్ల పై వాహనాలు నడిచేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు ప్రతిఒక్కరూ పాటించాలని, ఒకవేళ డ్రైవింగ్ చేసేవారికి నిద్ర వస్తే ఒక ప్రక్కనే ఆపి తర్వాత ప్రయాణం కొనసాగించాలని,, ముఖ్యంగా మైనర్లుకు వాహనాలు ఇవ్వద్దని, ప్రతి ఒక్కరూ భాద్యతతో రోడ్డు భద్రతా ప్రమాణాలను పాటించాలని లేకపోతే ఒక నిండు ప్రాణాలు బలైపోతే కుటుంబం మొత్తం అనాదలౌతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులు సిబ్బంది , వాహన దారులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

## సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు


**హైదరాబాద్: (స్కై న్యూస్) జనవరి 3** ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురంగౌతమ్ మోడల్ స్కూల్ హస్తినాపురం 3 జనవరి న ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు శ్రీమతి సావిత్రి భాయి పూలే గారి జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. పూలే గారి చిత్ర పటానికి నివాళులు అర్పించి, మహిళ లో విద్యా వ్యాప్తికి వారు



ఎదుర్కున్న పలు సవాళ్ల ను చిన్నారులకు వివరించారు. అలాగే విద్యార్థులకు ఆ కాలంలో ఎలాంటి అనుబంధం వుండేదో చెప్పారు. బ్రాంచులకు డీన్ శ్రీనివాస్ గారు, బ్రాంచ్ ప్రిన్సిపాల్ దివ్యమౌనిక విద్యార్థులకు తగిన సూచనలు చేశారు. పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయినిలకు బహుమతులు ఇచ్చి గౌరవించారు. ఈ సనీదర్భంగా తెలుగు ఉపాధ్యాయురాలు సరిత , సాంఘీక ఉపాధ్యాయిని కౌసల్య , సీనియర్ ఉపాధ్యాయులు రామచందర్ లు మహిళ విద్య పట్ల, సాధికారత అంశాలపై ప్రసంగించారు. చివరగా ఆయా నాగమణి సావిత్రి గారి పై పాట పాడి విద్యార్థులను అలరించారు. గౌతం మోడల్ స్కూల్ ఆవరణలో ఈ వేడుకకు సహకరించిన ఉపాధ్యాయులకు ఇతర సిబ్బందికి ప్రిన్సిపాల్ ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీశైలం లో మద్యం బాటిల్స్ పట్టివేత

**శ్రీశైలం ప్రతినిధి:(స్కై న్యూస్) జనవరి 3** శ్రీశైలం దేవస్థానం టోల్ గేట్ వద్ద పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో భారీగా మద్యం బాటిళ్లు పట్టుబడ్డాయి. ఆత్మకూరు మండలానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మోటార్ సైకిల్‌పై అక్రమంగా మద్యం రవాణా చేస్తుండగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తనిఖీల్లో మొత్తం 47 క్వార్టర్



మద్యం బాటిళ్లు బయటపడగా, వాటిని స్వాధీనం చేసుకున్న పోలీసులు నిందితులపై కేసు నమోదు చేశారు. అరెస్టైన వారిని మాండ్ల కొలనుభరత్, గొల్ల మాసయ్యగా గుర్తించారు. ఆత్మకూరులో మద్యం కొనుగోలు చేసి శ్రీశైలంలో అధిక ధరకు విక్రయించేందుకు తెస్తున్నట్లు విచారణలో నిందితులు ఒప్పుకున్నారని సీఐ జీవన్ గంగనాధ బాబు తెలిపారు. ఈ ఘటనతో ప్రాంతంలో కలకలం రేగగా, ఇలాంటి అక్రమ రవాణాపై ప్రత్యేక ద ృష్టి సారించామని పోలీసులు స్పష్టం చేశారు



# ఓ చిన్న పిప్పలి ముక్క చాలు కడుపంతా క్లియర్

శీతాకాలం పీక్ స్టేజీకి చేరుకుంది. రోజు రోజుకి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. చలికాలంలో ఎన్నో వ్యాధులు చుట్టుముడతాయి. ముఖ్యంగా జలుబు, దగ్గు, గొంతులో కఫం, ఛాతీలో కఫం, మలబద్ధకం సమస్యలు తీవ్రంగా ఉంటాయి. వీటిని వదిలించుకోవడం చాలా కష్టం. వీటిని తగ్గించడానికి చాలా మంది అనేక ప్రయత్నాలు చేస్తుంటారు. కొందరు మెడిసిన్ వాడితే.. మరికొందరు నాటు వైద్యాన్ని నమ్ముకుంటారు. అయితే, వీటికి చక్కటి పరిష్కారం ఒకటి ఉంది. అదే పిప్పలి. ఒకప్పుడు పిప్పలికి ఉన్న ప్రాధాన్యత అంతా ఇంతా కాదు. పిప్పలికి ఆయుర్వేదంలో ఎంతో ప్రాముఖ్యత ఉంది. దీనిని పొడుగ్గా ఉన్న నల్ల మిరియాలతో పోలుస్తారు. ఆయుర్వేదంలో పిప్పలిని ఔషధ గుణాల నిధిగా పరిగణిస్తారు. ఇది రుచి, ప్రభావంలో చాలా శక్తివంతమైన మసాలాగా పరిగణిస్తారు. పురాతన వైద్య గ్రంథాలు పిప్పలిని జీర్ణక్రియ, శ్వాసక్రియ, రోగనిరోధక వ్యవస్థ బలపేతం చేసే శక్తిగా అభివర్ణిస్తారు. శీతాకాలంలో పిప్పలిని తీసుకోవడం ఎంతో ప్రయోజకరంగా ఉంటుంది. ఈ విషయాన్ని ప్రముఖ ఆయుర్వేద డాక్టర్ మనీషా మిశ్రా ఎమ్‌డి తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేశారు. డాక్టర్ మనీషా పిప్పలి ఆయుర్వేద ప్రయోజనాలు, ఎలా తీసుకోవాలో చెప్పారు. ఆ పూర్తి వివరాలపై ఓ లుక్కేద్దాం. ఈ రోజుల్లో చాలా మంది మలబద్దకంతో బాధపడుతున్నారు. ఇక చలికాలంలో మలబద్ధక సమస్య తీవ్రంగా ఉంటుంది. మలవిసర్జన సాఫీగా జరగదు.

కడుపులో గందరగోళంగా ఉంటుంది. అయితే పిప్పలిలో ఉండే లక్షణాలు మలబద్ధకాన్ని తగ్గించడంలో సాయపడతాయని డాక్టర్ అంటున్నారు. వాస్తవానికి, ఈ మూలిక జీర్ణ కారకంగా పనిచేస్తుంది. ఆహారాన్ని సరిగ్గా జీర్ణం చేయడానికి సాయపడుతుంది. ఇది పేగు కదలికల్ని సులభతరం చేస్తుంది. దీంతో మలబద్ధకం నుంచి ఉపశమనం లభిస్తుంది. మలవిసర్జన సాఫీగా జరిగేలా ప్రోత్సహిస్తుంది. పిప్పలి మలబద్ధకంతో పాటు గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలకు చెక్ పెడుతుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపర్చడంలో చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఇది జీర్ణ ఎంజైమ్‌లను సక్రియం చేస్తుంది. మెరుగైన జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది. పిప్పలి యొక్క అతిపెద్ద ప్రత్యేకత ఏంటంటే.. ఇది గ్యాస్ట్రిక్ అగ్నిని పెంచుతుంది. దీంతో జీర్ణక్రియ మెరుగుపడి.. ఆకలి పెరుగుతుంది. భోజనానికి ముందు నెయ్యితో చిటికెడు పిప్పలి పొడిని తీసుకోవడం వల్ల అజీర్ణం, గ్యాస్ వంటి సమస్యల నుంచి రిలీఫ్ లభిస్తుంది. చలికాలంలో వచ్చిందంటే చాలు చాలా మంది జలుబు, దగ్గు, గొంతులో కఫం వంటి సమస్యలతో బాధపడతారు. ఈ సమస్యలకు పిప్పలి చక్కటి పరిష్కారం. పిప్పలికి వేడినిచ్చే ప్రభావం ఉంటుంది. దీంతో ఇది కఫాన్ని కరిగించడంలో సాయపడుతుంది. దీర్ఘకాలిక దగ్గు, శ్లేష్మం పేరుకుపోవడం. తరచుగా జలుబు వంటి సమస్యలకు చికిత్స అందించడంలో పిప్పలి ప్రభావవంతంగా ఉంటుంది. ఆయుర్వేదంలో ఇది శ్వాసకోసం వ్యవస్థను బలోపేతం చేసే మూలికగా పరిగణిస్తారు. మారుతున్న సీజన్లకు దగ్గుతో బాధపడేవారికి ఇది ప్రత్యేకంగా సాయపడతుందని డాక్టర్ అంటున్నారు. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: పిప్పలిలో యాంటీ బాక్టీరియల్, యాంటీఆక్సిడెంట్ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తాయి. అంతేకాకుండా రోగనిరోధక శక్తిని బలపేతం చేస్తాయి. బరువు తగ్గడం: పిప్పలి శరీర జీవక్రియను వేగవంతం చేస్తుంది. ఇది కేలరీల బర్నింగ్ ప్రక్రియను మెరుగుపరుస్తుంది. బరువు తగ్గడంలో సాయపడుతుంది. కీళ్లు, కండరాల నొప్పి నుంచి రిలీఫ్: పిప్పలిలో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. దీని శోథ నిరోధక లక్షణాలు శరీరంలో మంటను తగ్గిస్తాయి. దీంతో, కీళ్ళ నొప్పి నుంచి రిలీఫ్ లభిస్తుంది. కాలేయ పనితీరును పెంచుతుంది: పిప్పలి కాలేయాన్ని నిర్విషీకరణ చేస్తుంది. టాక్సిన్లు తొలగించడంలో సాయపడుతుంది. కాలేయ పనితీరును మెరుగుపరుస్తుంది. పిప్పలిని చూర్ణం చేసి తీసుకోవచ్చు. పిప్పలిని పొడి రూపంలో తీసుకోవచ్చు. పిప్పలి పొడి మార్కెట్లలో లభిస్తుంది. ఒక అర చెంచా పిప్పలి పొడిని పాలు లేదా గోరువెచ్చని నీటిలో తీసుకోవచ్చు. పిప్పలి పొడిని లేదా పిప్పలిని తేనెతో కలిపి తీసుకోవచ్చు. బెల్లంతో కూడా కలిపి తీసుకోవచ్చని డాక్టర్ అంటున్నారు. భోజనానికి ముందు నెయ్యితో చిటికెడు పిప్పలి పొడిని తీసుకోవడం వల్ల అజీర్ణం, గ్యాస్ వంటి సమస్యల నుంచి రిలీఫ్ లభిస్తుంది. అయితే, ఒక విషయం గుర్తించుకోవాలి. అధికంగా తీసుకుంటే సైడ్ ఎఫెక్ట్స్ రావచ్చు. తక్కువ మోతాదులో తీసుకుంటే మంచిది. ఏదైనా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు వైద్యుణ్ని సంప్రదించి తీసుకోవడం మేలు.

# ఒత్తిడిని చిత్తు చేసే సూపర్ మంత్రం



మానసిక, శారీరక ఆరోగ్యానికి ధ్యానం ద్వారా ఎన్నో ప్రయోజనాలు కలిగిస్తుందని సైకాలజిస్టులు చెబుతున్నారు. ఒక నిర్దిష్ట సమయం, నిర్దిష్ట ప్రశాంత ప్రదేశంలో చేస్తే ఇంకా మంచిది. ప్రాణాయామం సంబంధిత గురువుల నుంచి సూచనలు తీసుకుని చేస్తే మంచి ఫలితాలుంటాయి. ధ్యానం భావోద్వేగ ఆరోగ్యాన్ని, స్పష్టమైన మనసుకు కారణమవుతుంది. ఇది సృజనాత్మక మనస్తత్వాన్ని సృష్టిస్తుంది. అనేక ఆరోగ్య, మానసిక సమస్యలకు మన పూర్వీకులైన రుషులు అద్భుతమైన పరిష్కారాలను అందించారు. అందులో ఒకటి ధ్యానం. ధ్యానంలో అనేక రకాలున్నాయి. ఇవన్నీ శరీర, మానసికంగా అనేక ప్రయోజనాలు కలిగిస్తాయి. మానసిక ఒత్తిడిని తగ్గించుకునేందుకు ధ్యానం అద్భుతమైన మార్గమని చెప్పవచ్చు. ఈ ధ్యాన ప్రక్రియలో మీరు ప్రస్తుత క్షణంలో లేదా ప్రస్తుత రోజు ఏమీ ఆలోచిస్తున్నారో, అనుభూతి చెందుతున్నారో, అనుభవిస్తున్నారో దాని గురించి ధ్యానం చేస్తాం. ఇది మీ ఆలోచనలపై నియంత్రణను ఇవ్వడంతోపాటు శ్వాస, శరీరాన్ని ఉన్నత స్థితికి తీసుకొస్తుంది. ఇక, అతింద్రీయ ధ్యానంలో మనస్సు ఒక శబ్ధం లేదా మంత్రంపై దృష్టి పెట్టడం ద్వారా లోతైన విశ్రాంతి స్థితిలోకి ప్రవేశిస్తుంది. ఓం లేదా ఇతర మంత్రోచ్ఛారణలతో ఇలా చేయవచ్చు. దీంతో మానసిక ప్రశాంతతతోపాటు అనేక ప్రయోజనాలున్నాయి. ఈ ధ్యాన్ని మహిర్షి మహేశ్ యోగి బోధించారు. ఈ ధ్యానం ద్వారా మనం ప్రపంచంలోని ప్రతీ దానిని ప్రేమించడం ప్రారంభిస్తాం. ఇది మీ కుటుంబసభ్యులు, బంధువులు, స్నేహితుల నుంచి విస్తరిస్తుంది. దీంతో ఆ ప్రపంచం మిమ్మల్ని కూడా ప్రేమించడం ప్రారంభిస్తుంది. తల నుంచి కాలి వరకు శరీర భాగాలను సునిశితంగా పరిశీలించడం కూడా ఒక రకమైన ధ్యానమే. ఇవి కూడా మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయి. ప్రతిరోజూ ధ్యానం చేయడం వల్ల ఆందోళన, నిరాశ తగ్గుతుందని సైకాలజిస్టులు చెబుతున్నారు.

ధ్యానం భావోద్వేగ ఆరోగ్యాన్ని, స్పష్టమైన మనసుకు కారణమవుతుంది. ఇది సృజనాత్మక మనస్తత్వాన్ని సృష్టిస్తుంది. ధ్యానం సంతోషకరమైన జీవితాన్ని గడిపేందుకు మీకు సహాయపడుతుందని మానసిక నిపుణులు చెబుతున్నారు. ధ్యానం ద్వారా శ్రద్ధ, ఏకాగ్రత పెరుగుతుందని అంటున్నారు. ధ్యానం మెదడు నిర్మాణంలో సానుకూల మార్పులకు కారణమవుతుందని పరిశోధకుడు జెఫ్ వారెన్ వెల్లడించారు. ధ్యానం స్వీయ పరిజ్ఞానాన్ని పెంపొందిస్తుంది. ధ్యానం చేయడం వల్ల అధిక రక్తపోటును కూడా తగ్గించుకోవచ్చు. అమెరికన్ హార్ట్ అసోసియేషన్ 2013 నుంచి నిర్వహించిన వివిధ అధ్యయనాలు ఇదే విషయాన్ని తేల్చాయి. క్రమం తప్పకుండా ధ్యానం చేసేవారు వివిధ అనారోగ్య, మానసిక సమస్యల నుంచి బయటపడవచ్చని చెబుతున్నాయి.

# థైరాయిడ్ రోగులు ఈ పదార్థాలను పక్కన పెట్టండి



ప్రస్తుత కాలంలో థైరాయిడ్ సమస్య అనేది చాలామందిని వేధిస్తున్న ప్రధాన ఆరోగ్య సమస్య. తప్పుడు జీవనశైలి, విపరీతమైన ఒత్తిడి, పోషకాహార లోపం వల్ల ఈ గ్రంథి పనితీరు దెబ్బతింటోంది. థైరాయిడ్ హార్మోన్లు మన శరీర జీవక్రియలను నియంత్రిస్తాయి.. కాబట్టి మనం తినే ఆహారంలో చిన్న పొరపాటు జరిగినా అది ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. థైరాయిడ్ సమస్య ఉన్నప్పుడు కేవలం మందులు వాడితే సరిపోదు.. ఆహార నియమాలు పాటించడం కూడా అంతే ముఖ్యం. కొందరు ఆరోగ్యకరమని భావించి తినే కూరగాయలు కూడా థైరాయిడ్ ఉన్నవారికి హాని కలిగించవచ్చు. బరువు పెరగకుండా ఉండాలన్నా, హార్మోన్ల సమతుల్యత దెబ్బతినకుండా ఉండాలన్నా మీరు కొన్ని పదార్థాలకు దూరంగా ఉండటం తప్పనిసరి. మెడ భాగంలో ఉండే థైరాయిడ్ గ్రంథి విడుదల చేసే ు3, ు4 హార్మోన్లు మన శరీర శక్తిని, బరువును నియంత్రిస్తాయి. ఈ గ్రంథి పనితీరులో తేడా వస్తే హైపోథైరాయిడిజం (తక్కువ హార్మోన్లు) లేదా హైపర్ థైరాయిడిజం (ఎక్కువ హార్మోన్లు) వంటి సమస్యలు వస్తాయి. ఈ రెండు పరిస్థితుల్లోనూ ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది. రెడ్ మీట్: థైరాయిడ్ రోగులు రెడ్ మీట్‌కు దూరంగా ఉండటం మంచిది. దీనిలోని కొలెస్ట్రాల్, శాచురేటెడ్ ఫ్యాట్స్ వల్ల బరువు వేగంగా పెరుగుతారు. ఇప్పటికే థైరాయిడ్ వల్ల బరువు పెరిగే సమస్య ఉన్నవారికి ఇది మరింత ఇబ్బంది కలిగిస్తుంది. జంక్ ఫుడ్: నూనెలో వేయించిన పదార్థాలు, అతిగా కారం ఉన్న జంక్ ఫుడ్స్ హార్మోన్ల అసమతుల్యతను పెంచుతాయి. ఇవి శరీరంలో కొలెస్ట్రాల్ పెరగడానికి కారణమవుతాయి. గ్లూటెన్ ఆహారాలు: గోధుమలు, మైదా, ఓట్స్‌లో ఉండే గ్లూటెన్ వల్ల థైరాయిడ్ రోగుల్లో రక్తపోటు, మధుమేహం వచ్చే ప్రమాదం ఉంది. వీటి వినియోగాన్ని వీలైనంత వరకు తగ్గించడం శ్రేయస్కరం. కెఫిన్ – ఆల్కహాల్: అధికంగా టీ, కాఫీలు తాగడం లేదా మద్యం సేవించడం వల్ల థైరాయిడ్ గ్రంథి పనితీరు మందగిస్తుంది. అంతేకాకుండా మీరు వాడే మందుల ప్రభావాన్ని కూడా ఇవి తగ్గిస్తాయి. కొన్ని కూరగాయలు – సోయా: క్యాబేజీ, కాలీఫ్లవర్, ముల్లంగి వంటి కూరగాయలు థైరాయిడ్ హార్మోన్ల ఉత్పత్తిలో ఆటంకం కలిగిస్తాయి. అలాగే సోయా ఉత్పత్తులు కూడా హార్మోన్ల ప్రక్రియపై ప్రభావం చూపుతాయి. డాక్టర్ సలహా లేకుండా వీటిని ఆహారంలో చేర్చుకోకపోవడం ఉత్తమం.



# గుండె ఆరోగ్యం కోసం..

ప్రస్తుత కాలంలో మారుతున్న ఆహారపు అలవాట్లు, పని ఒత్తిడి కారణంగా చాలామందిని అధిక రక్తపోటు (బిపి) సమస్య వేధిస్తోంది. రక్తపోటు నియంత్రణ తప్పితే అది కేవలం గుండెపైనే కాకుండా మెదడు, మూత్రపిండాల మీద కూడా తీవ్ర ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా గుండెపోటు, స్ట్రోక్ వంటి ప్రాణాంతక సమస్యల నుంచి తప్పించుకోవాలంటే బిపిని ఎప్పుడూ అదుపులో ఉంచుకోవడం చాలా ముఖ్యం. దీని కోసం క్రమం తప్పకుండా రక్తపోటును పరీక్షించుకుంటూ వైద్యుల సలహాలను పాటించడం ఉత్తమం. మనం తీసుకునే ఆహారమే మన ఆరోగ్యానికి పునాది, కాబట్టి బిపిని తగ్గించే ఆహార పదార్థాలను డైట్‌లో చేర్చుకోవాలి. అరటిపండ్లు, పాలకూర వంటి పొటాషియం అధికంగా ఉండే పదార్థాలు శరీరంలోని సోడియం ప్రభావాన్ని తగ్గించి రక్తపోటును నియంత్రిస్తాయి. అలాగే సాల్మన్ ఫిష్‌లోని ఒమేగా–3 ఫ్యాటీ యాసిడ్స్, వెల్లుల్లిలోని అల్లిసిన్ అనే సమ్మేళనం రక్తనాళాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇవి రక్త ప్రసరణను మెరుగుపరచడమే కాకుండా గుండె సంబంధిత వ్యాధులు దరిచేరకుండా రక్షణ కల్పిస్తాయి. కేవలం కూరగాయలు, పండ్లే కాకుండా గింజ ధాన్యాల ద్వారా కూడా రక్తపోటును అదుపు చేయవచ్చు. గుమ్మడి గింజలు, అవిసె గింజలు, పొద్దుతిరుగుడు గింజలలో మెగ్నీషియం, ఫైబర్ సమృద్ధిగా లభిస్తాయి, ఇవి రక్తనాళాల పనితీరును మెరుగుపరుస్తాయి. వీటితో పాటు ఆహారంలో ఉప్పు వాడకాన్ని తగ్గించడం అత్యంత అవసరం. సోడియం తక్కువగా తీసుకుంటే సహజంగానే రక్తపోటు పెరగకుండా ఉంటుంది, తద్వారా దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యల బారిన పడకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చు. ఆహార నియమాలతో పాటు రోజువారీ జీవనశైలిలో మార్పులు చేసుకోవడం కూడా చాలా అవసరం. ప్రతిరోజూ కనీసం 30 నిమిషాల పాటు నడక, యోగా లేదా ఏదైనా వ్యాయామాన్ని దినచర్యలో భాగంగా చేసుకోవాలి. వ్యాయామం వల్ల శరీర బరువు తగ్గడమే కాకుండా మానసిక ఒత్తిడి కూడా తగ్గుతుంది, ఇది బిపిని అదుపులో ఉంచడానికి ఎంతగానో తోడ్పడుతుంది. సరైన నిద్ర, తగినంత విశ్రాంతి తీసుకోవడం ద్వారా గుండెను ఆరోగ్యంగా ఉంచుకుని ప్రశాంతమైన జీవితాన్ని గడపవచ్చు.

## బిజినెస్

### మూడేళ్ల కనిష్టానికి రష్యా ముడి చమురు దిగుమతులు



రష్యాకు చెందిన సంస్థలపై అమెరికా తాజా ఆంక్షల నేపథ్యంలో ఈ ఏడాది డిసెంబర్ నెలలో ఆ దేశం నుంచి చమురు దిగుమతులు తగ్గే అవకాశాలు కనిపిస్తున్నాయి. రియల్ టైమ్ డేటా అనలిటిక్స్ కంపెనీ కెప్లర్ ప్రకారం, భారత్‌లోకి రష్యా ముడి చమురు దిగుమతులు డిసెంబర్‌లో రోజుకు దాదాపు 1.2 మిలియన్(12 లక్షల) బ్యారెళ్లకు (బీపీడీ) తగ్గుతాయని అంచనా. ఇది నవంబర్‌లో 1.84 మిలియన్(18.4 లక్షల) బీపీడీ కంటే గణనీయమైన క్షీణత. అంతేకాకుండా ఇది 2022, డిసెంబర్ తర్వాత అత్యల్పమని డేటా పేర్కొంది. క్షీణత ఉన్నప్పటికీ, డిసెంబర్‌లో రష్యా భారతదేశానికి అతిపెద్ద చమురు సరఫరాదారుగా కొనసాగుతోంది. ఇందుకు ప్రధానంగా రష్యా చమురు కంపెనీలు రోస్‌నెఫ్ట్, లుకోయిల్‌పై ఇటీవల అమెరికా ఆంక్షలు విధించడంతో పాటు, చమురు వ్యాపారం, షిప్పింగ్‌కు ఈయూ ఆంక్షల అంతరాయం కారణాలుగా ఉన్నాయి. ఈ ఆంక్షల వల్ల రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌పీసీఎల్, హిందుస్తాన్ పెట్రోలియం, హెచ్‌పీసీఎల్-మిట్టల్ ఎనర్జీ, మంగళూరు రిఫైనరీ వంటి భారతీయ శుద్ధి కర్మాగారాలు రష్యా ముడి చమురు కొనుగోలును తాత్కాలికంగా నిలిపివేసాయి. అయితే, ఈ సంస్థలు అనుమతి లేని రష్యా సంస్థల నుంచి చమురు కొనుగోలును కొనసాగిస్తున్నాయి. ఈ తగ్గుదల తాత్కాలికమేనని, మళ్లీ రష్యా చమురు దిగుమతులు పెరగవచ్చని నిపుణులు భావిస్తున్నారు.


### తగ్గిన ఎటిఎంలు



బ్యాంక్‌లు ఎటిఎం కేంద్రాల సంఖ్యను కుదిస్తోన్నాయి. రిజర్వు బ్యాంక్ సమాచారం మేరకు.. ఆర్థిక సంవత్సరం 2024-25లో బ్యాంక్‌లు శాఖలను పెంచుకోగా.. మరోవైపు ఎటిఎం కేంద్రాలను మాత్రంగా తగ్గించుకున్నాయి. 2025 మార్చి 31 నాటికి దేశవ్యా ప్తంగా ప్రభుత్వ, ప్రయివేటు బ్యాంకుల ఎటిఎంలు 2,51,057కి తగ్గాయి. అంతక్రితం ఏడాది 2,53,417గా ఉన్నాయి. పలు ప్రభుత్వరంగ బ్యాంకులు విలీనం కావడంతో వీటి సంఖ్య తగ్గిపోయాయని ఆ వర్గాలు పేర్కొంటున్నాయి. గ్రామీణ, సెబీ అర్బన్, అర్బన్ ప్రాంతాల్లో ప్రభుత్వరంగ బ్యాంకులు అత్యధికంగా ఎటిఎంలను కలిగి ఉండగా.. ప్రయివేటు బ్యాంకులు మాత్రం అర్బన్, మెట్రోపాలిటన్ నగరాల్లో మాత్రమే ఎక్కువగా ఏర్పాటు చేయడం గమనార్హం. ప్రయివేటు బ్యాంక్ ఎటిఎంలు 79,884 నుంచి 77,117 కు పరిమితమయ్యాయి. ప్రభుత్వ రంగ బ్యాంక్ ఎటిఎంల శాఖ 1,34,694 నుంచి 1,33,544కు తగ్గాయి. మరోవైపు వైట్ లేబుల్ ఎటిఎంల సంఖ్య 34,602 నుంచి 36,216కి పెరిగాయి. దేశవ్యాప్తంగా బ్యాంక్ శాఖలు 2.8 శాతం పెరిగి 1.64 లక్షలకు చేరాయి.

# దక్షిణాఫ్రికాలో అమ్ముడైన 50 శాతం కార్లకు భారత మూలాలు

భారతీయ వాహనాలకు అంతర్జాతీయంగా గిరాకీ పెరుగుతోంది. ఈ ఏడాది దక్షిణాఫ్రికాలో అమ్ముడైన మొత్తం కార్లలో దాదాపు సగం భారత మూలాలు ఉన్నాయని ఓ నివేదిక తెలిపింది. అందులోనూ అమ్ముడైన కార్లలో ఎక్కువగా మహీంద్రా, టాటా బ్రాండ్లే ఎక్కువగా ఉండటం గమనార్హం. ప్రముఖ మార్కెట్ పరిశోధనా సంస్థ లైట్‌స్టోన్ నివేదిక ప్రకారం, దక్షిణాఫ్రికాలో విక్రయించిన కార్లలో సగం భారత కంపెనీలు తయారు చేసినవి లేదా భారత్‌లోనే తయారైన విడిభాగాలను ఉపయోగించిన గ్లోబల్ బ్రాండ్ల కార్లు అని పేర్కొంది. అంతేకాకుండా మహీంద్రా దక్షిణాఫ్రికాలో ప్రధాన సంస్థగా అవతరించింది, ముఖ్యంగా కంపెనీకి చెందిన పికప్ (పిక్‌అప్ ట్రక్) మోడళ్లు గతేడాది పెద్ద ఎత్తున అమ్ముడయ్యాయి. దీంతో మహీంద్రా దక్షిణాఫ్రికా కార్ల మార్కెట్‌లో భారత ఉనికిని పెంచడానికి సహాయపడింది. ఇక, అంతకుముందు 2024లో దక్షిణాఫ్రికాలో అమ్ముడైన జపనీస్ బ్రాండ్ కార్లలో 84 శాతం భారత్ నుంచి దిగుమతి అయ్యాయని, కేవలం 10% మాత్రమే జపాన్‌లో తయారయ్యాయని కూడా లైట్‌స్టోన్ పేర్కొంది. జపనీస్, కొరియన్ బ్రాండ్‌ల క్రింద అమ్ముడయ్యే అనేక కార్లు వాస్తవానికి భారత్‌లోనే తయారై, ఆ తర్వాత దక్షిణాఫ్రికాకు రవాణా అయ్యాయి. 2024లో మొత్తం వాహన అమ్మకాలలో చైనీస్ కార్లు కేవలం 11 శాతం మాత్రమే ఉన్నాయి. ఇదే సమయంలో దక్షిణాఫ్రికాలో అమ్ముడైన అన్ని వాహనాలలో 36 శాతం భారత్ నుంచి దిగుమతి అయ్యాయి,



ఇది దక్షిణాఫ్రికాలో స్థానికంగా తయారైన కార్ల 37 శాతం వాటాకు దాదాపు సమానం. పికప్ ట్రక్కులు మరియు తేలికపాటి వాణిజ్య వాహనాలను ఈ డేటా నుంచి వేరుచేస్తే, మార్కెట్‌లో భారత వాటా మరింత పెరుగుతుంది. లైట్‌స్టోన్ ప్రకారం, 2025 మొదటి ఐదు నెలల్లో దక్షిణాఫ్రికాలో అమ్ముడైన మొత్తం ప్యాసింజర్ కార్లలో 49 శాతం భారత్ నుంచి దిగుమతి అయ్యాయి. ఈ వాహనాలలో చాలావరకు భారత్‌కు చెందిన మారుతీ సుజుకి ప్లాంట్ల నుంచి వెళ్లాయి. స్టార్లెట్, స్టార్లెట్ క్రాస్, విట్జ్, అర్బన్ క్రూజర్ వంటి పాపులర్ టయోటా మోడళ్లను కూడా మారుతీ సుజుకి సరఫరా చేసింది. ప్రధానంగా తక్కువ కార్మిక, ఉత్పత్తి వ్యయాల కారణంగా మనదేశంలో కార్ల తయారీ చౌకగా ఉండటమే ఈ స్థాయి వృద్ధికి కారణమని నిపుణులు పేర్కొన్నారు.

# రిలయన్స్ 'ఏఐ వార్ ' మొదలు

మానవ చరిత్రలోనే ఏఐ అత్యంత కీలకమైన సాంకేతిక అభివృద్ధి అని ప్రముఖ రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముఖేష్ అంబానీ అన్నారు. భవిష్యత్తులో రిలయన్స్ సంస్థను ఏఐ-నేటివ్ డీప్-టెక్ సంస్థగా మార్చే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. దీని లక్ష్యం, కంపెనీ పూర్తిస్థాయిలో కృత్రిమ మేధస్సు(ఏఐ) కేంద్రంగా ఉంటుందన్నారు. ఈ మేరకు మంగళవారం రిలయన్స్ సంస్థ నుంచి ఏఐ మేనిఫెస్టోను ముఖేష్ అంబానీ ఆవిష్కరించారు. ఈ మేనిఫెస్టో రిలయన్స్ సంస్థలోని 6 లక్షలకు పైగా ఉద్యోగుల ఉత్పాదకతను 10 రెట్లు మెరుగుపరిచేందుకు సహాయపడుతుందని, దేశ ఆర్థికవ్యవస్థ, సమాజంపై 10 రెట్లు సానుకూల ప్రభావాన్ని సృష్టించగలదని ఆయన అన్నారు. దేశంలోని ప్రతి భారతీయుడికి తక్కువ ఖర్చుతో ఏఐని అందించే నినాదంతో పాటు, ఏఐని సురక్షితంగా, విశ్వసించే, బాధ్యతాయుతమైన టెక్నాలజీగా అందించడమే రిలయన్స్ ప్రధాన సంకల్పమని ముఖేష్ అంబానీ వెల్లడించారు. దేశంలో డిజిటల్ విప్లవాన్ని సృష్టించిన తరహాలోనే భారత ఏఐని ముందుండి నడిపిస్తామని అంబానీ స్పష్టం చేశారు. ఏఐ మేనిఫెస్టో కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం మాత్రమే కాదు, రిలయన్స్ సంస్థలో పనిచేసే విధానాన్ని మార్చడం గురించి అని ఆయన వివరించారు. రిలయన్స్ సంస్థ ఏఐ మేనిఫెస్టో గురించి మాట్లాడుతూ.. రెండు దశల్లో ఏఐని అభివృద్ధి చేస్తామని అంబానీ చెప్పారు. మొదటి దశలో విసుగనిపించే, పునరావృతమయ్యే పనిని తొలగించడానికి, ఉద్యోగులు మెరుగైన నిర్ణయాలు తీసుకోవడానికి, వేగంగా, చురుగ్గా పనిచేయడానికి ఏఐని ఉపయోగిస్తాం. అయితే, ఏఐ వినియోగం ఎంత విస్తృత్వమంగా ఉన్నప్పటికీ, అంతిమ నిర్ణయాలకు సంబంధించి మనుషులే బాధ్యత వహిస్తారు. ఏఐ ఉద్యోగులకు పనిలో సహకారం అందిస్తుందని, వారిని భర్తీ చేయదని అంబానీ పేర్కొన్నారు. ఈ దశలో ప్రధానంగా సంస్థ




అంతర్గతంగా ఉద్యోగుల పనితీరులో కీలకమైన మార్పులు చేయడమన్నారు. తయారీతో పాటు సరఫరా, అమ్మకాలు, నియామకాల్లో మానవ శ్రమను తగ్గించి, వేగంగా నిర్ణయాలు తీసుకునే పనిని ఏఐ ఏజెంట్లు చూసుకుంటాయి. డేటాపై ఆధారపడి ఏఐ పనులను వేగంగా నిర్వహిస్తుంది, మనుషుల జవాబుదారీతనాన్ని తగ్గిస్తుంది.

# చరిత్ర సృష్టించిన క్రిస్ లిన్

ఆస్ట్రేలియా వెటరన్ బ్యాటర్ క్రిస్ లిన్ సరికొత్త చరిత్ర సృష్టించాడు. బిగ్ బాష్ లీగ్‌లో 4000 పరుగుల మైలురాయిని తాకిన తొలి ఆటగాడిగా రికార్డు నెలకొల్పాడు. 2025-26 ఎడిషన్‌లో భాగంగా బ్రిస్బేన్ హీట్‌తో ఇవాళ (డిసెంబర్ 31) జరిగిన మ్యాచ్‌లో ఈ ఘనత సాధించాడు (అడిలైడ్ స్ట్రైకర్స్‌కు ఆడుతూ). ఈ మ్యాచ్‌లో 41 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్సర్ల సాయంతో అజేయమైన 79 పరుగులు చేసిన లిన్.. చారిత్రక మైలురాయిని తాకడంతో పాటు తన జట్టుకు తిరుగులేని విజయాన్ని అందించాడు. బిగ్ బాష్ లీగ్ కెరీర్‌లో 129 ఇన్నింగ్స్‌లు ఆడిన లిన్ 149.77 స్ట్రయిక్‌రేట్‌తో 32 అర్ధ సెంచరీలు, సెంచరీ సాయంతో 4065 పరుగులు చేశాడు.
మొత్తం టీ20 కెరీర్‌లో 300 మ్యాచ్‌లు ఆడిన లిన్.. 57 అర్ధ శతకాలు, 6 శతకాల సాయంతో 8636 పరుగులు చేశాడు. పవర్ హిట్టర్‌గా పేరున్న లిన్ ఐపీఎల్‌లోనూ మెరుపులు మెరిపించాడు. 2012-21 మధ్యలో 42 మ్యాచ్‌లు ఆడి 140.6 స్ట్రయిక్‌రేట్‌తో 10 అర్ధ సెంచరీల సాయంతో 1329 పరుగులు చేశాడు. మ్యాచ్ విషయానికొస్తే.. లిన్ చెలరేగడంతో బ్రిస్బేన్ హీట్‌పై అడిలైడ్ స్ట్రయికర్స్ 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ చేసిన హీట్.. జేమీ ఓవర్టన్ (4-0-19-3), లియామ్ స్కాట్ (4-0-12-2), హసన్ అలీ (4-0-29-2), లూక్ వుడ్ (4-0-19-1), మాథ్యూ షార్ట్ (0.4-0-1-1) దెబ్బకు 19.4 ఓవర్లలో 121 పరుగులకే ఆలౌటైంది. హీట్ ఇన్నింగ్స్‌లో తొమ్మిదో నంబర్ ఆటగాడు కుహ్నేమన్ (31 నాటౌట) టాప్ స్కోరర్‌గా నిలువగా.. మరో ముగ్గురు మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. అనంతరం స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన అడిలైడ్ 14.1 ఓవర్లలో 3 వికెట్లు మాత్రమే కోల్పోయి విజయతీరాలకు చేరింది. క్రిస్ లిన్ (79 నాటౌట్) మెరుపు అర్ధ శతకంతో అడిలైడ్‌ను ఒంటిచేత్తో గెలిపించాడు.




### విధ్వంసకర శతకంతో విరుచుకుపడిన కృనాల్ పాండ్యా

ఐపీఎల్ 2026 ప్రారంభానికి ముందు డిఫెండింగ్ ఛాంపియన్ ఆర్సీబీకి గ్రేట్ న్యూస్ అందుతుంది. ఆ ఫ్రాంచైజీ స్టార్ ఆల్‌రౌండర్ కృనాల్ పాండ్యా ప్రస్తుతం జరుగుతున్న విజయ్ హజారే ట్రోఫీలో అరివీర భయంకరమైన ఫామ్‌లో ఉన్నాడు. బ్యాట్‌తో పోలిస్తే బంతితో మెరుగ్గా రాణించే కృనాల్.. విజయ్ హజారే ట్రోఫీలో బ్యాట్‌తోనూ చెలరేగుతున్నాడు. ఈ టోర్నీలో వరుసగా బెంగాల్ (63 బంతుల్లో 57), ఉత్తర్‌ప్రదేశ్‌పై (77 బంతుల్లో 82) అర్ధ సెంచరీలు చేసిన అతను.. ఇవాళ (డిసెంబర్ 31) హైదరాబాద్‌పై మరింత రెచ్చిపోయి విధ్వంసకర శతకం బాదాడు. కేవలం 63 బంతుల్లోనే 18 ఫోర్లు, సిక్సర్ సాయంతో అజేయమైన 109 పరుగులు చేశాడు. కృనాల్‌కు ఓపెనర్లు నిత్యా పాండ్యా (122), అమిత్ పాసి (127) సెంచరీలు కూడా తోడవ్వడంతో తొలుత బ్యాటింగ్ చేసిన కృనాల్ జట్టు బరోడా భారీ స్కోర్ (417-4) చేసింది. ఇదే బరోడా జట్టులో సభ్యుడైన టీమిండియా వికెట్‌కీపర్ బ్యాటర్ జితేశ్ శర్మ ఈ మ్యాచ్‌లో నిరాశపరిచాడు. 6 బంతులు ఎదుర్కొని ఖాతా కూడా తెరవలేకపోయాడు. నిత్యా, పాసి, కృనాల్ మెరుపు శతకాలతో కదంతొక్కడంతో హైదరాబాద్ బౌలర్లు భారీగా పరుగులు సమర్పించుకున్నారు. కెప్టెన్ మిలింద్ 2, త్యాగరాజన్, వరుణ్ గౌడ్ తలో వికెట్ తీశారు.



## స్పోర్ట్స్

### 2026 టీ20 ప్రపంచకప్‌కు ఆఫ్ఘనిస్తాన్ జట్టు ప్రకటన




వచ్చే ఏడాది (2026) ఫిబ్రవరిలో భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్న టీ20 ప్రపంచకప్ కోసం 15 మంది సభ్యుల ఆఫ్ఘనిస్తాన్ జట్టును ఇవాళ (డిసెంబర్ 31) ప్రకటించారు. ఈ జట్టును స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్ ముందుండి నడిపించనున్నాడు. స్టార్ ఆటగాళ్లు గుల్బదిన్ నైబ్, నవీన్ ఉల్ హక్ రీఎంట్రీ ఇచ్చారు. 20 ఏళ్ల వికెట్‌కీపర్ బ్యాటర్ మహ్మద్ ఇషాక్ కొత్తగా జట్టులోకి వచ్చాడు. తాజాగా జింబాబ్వే సిరీస్‌లో ఆడిన షరాఫుద్దీన్ అష్రఫ్, ఫరీద్ అహ్మద్ మాలిక్, బషీర్ అహ్మద్, ఇజాజ్ అహ్మద్, అహ్మద్‌జాయ్‌కు ఈ జట్టులో చోటు దక్కలేదు. మొత్తంగా ప్రపంచకప్ కోసం ఎంపిక చేసిన ఈ ఆఫ్ఘనిస్తాన్ జట్టు ఛాంపియన్ జట్లకు సైతం వణుకు పుట్టిస్తుంది. ఈ జట్టులో రషీద్ ఖాన్ సహా చాలామంది మ్యాచ్ విన్నర్లు ఉన్నారు. నూర్ అహ్మద్, సెదిఖుల్లా అటల్, ఫజల్ హక్ ఫారూఖీ, రహ్మానుల్లా గుర్బాజ్, మహ్మద్ నబీ, అజ్మతుల్లా ఒమర్‌జాయ్, ముజీబ్ ఉర్ రెహ్మాన్, ఇబ్రహీం జద్రాన్ లాంటి ప్లేయర్లు ఒంటిచేత్తో మ్యాచ్ స్వరూపాన్ని మార్చేయగల సత్తా ఉన్న ఆటగాళ్లు. పైగా వీరికి భారత్, శ్రీలంకలో పరిస్థితులపై సరైన అవగాహన కూడా ఉంది. అందుకే ఈ ఆఫ్ఘనిస్తాన్ జట్టును చూసి భారత్ సహా మిగతా జట్లన్నీ అప్రమత్తం అవుతున్నాయి.

2026 టీ20 ప్రపంచకప్‌కు ఆఫ్ఘనిస్తాన్ జట్టు..

రషీద్ ఖాన్ (కెప్టెన్), నూర్ అహ్మద్, అబ్దుల్లా అహ్మద్‌జాయ్, సదిఖుల్లా అటల్, ఫజల్ హక్ ఫారూకీ, రహ్మానుల్లా గుర్బాజ్, నవీన్-ఉల్-హక్, మహ్మద్ ఇషాక్, షాహిదుల్లా కమాల్, మహ్మద్ నబీ, గుల్బదిన్ నైబ్, అజ్మతుల్లా ఒమర్‌జాయ్, ముజీబ్ ఉర్ రహ్మాన్, దర్వీష్ రసూలీ, ఇబ్రహీం జద్రాన్

రిజర్వ్ ఆటగాళ్లు: అల్లా ఘజన్‌ఫర్, ఇజాజ్ అహ్మద్‌జాయ్, జియా ఉర్ రహ్మాన్ షరీఫీ.

ఇదిలా ఉంటే, ఈ ప్రపంచకప్‌లో ఆఫ్ఘనిస్తాన్ గ్రూప్-డిలో పోటీపడనుంది. ఈ గ్రూప్‌లో న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, యూఏఈ, కెనడా జట్లు కూడా ఉన్నాయి. ఈ టోర్నీలో ఆఫ్ఘనిస్తాన్ తమ తొలి మ్యాచ్‌ను ఫిబ్రవరి 8న న్యూజిలాండ్‌తో చెన్నైలో ఆడనుంది. ప్రపంచకప్‌కు ముందు (జనవరి 19 నుంచి) ఇదే ఆఫ్ఘనిస్తాన్ జట్టు యూఏఈ వేదికగా వెస్టిండీస్‌తో 3 మ్యాచ్‌ల టీ20 సిరీస్ కూడా ఆడనుంది.



# ఏంటీ రాజాసాబ్ క్లైమాక్సే అంతసేపు ఉందా..? ప్రభాస్ ఫ్యాన్స్‌కు క్రేజీ న్యూస్

గ్లోబల్ స్టార్ ప్రభాస్ టాలీవుడ్ డైరెక్టర్ మారుతి డైరెక్షన్‌లో నటిస్తోన్న చిత్రం రాజాసాబ్ పాన్ ఇండియా బ్యాక్‌డ్రాప్‌లో హార్రర్ కామెడీ జోనర్‌లో వస్తోన్న ఈ సినిమాలో మాళవిక మోహనన్ ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్, రిద్దికుమార్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఇప్పటికే షేర్ చేసిన రాజాసాబ్ పోస్టర్లు, టీజర్లు, ట్రైలర్స్‌కు మంచి స్పందన వస్తోంది. ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా 2026 జనవరి 9న గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది మారుతి టీం. రాజాసాబ్ క్లైమాక్స్ 35-40 నిమిషాలుంటుందని చెప్పి అందరికీ సర్‌ప్రైజ్ ఇచ్చాడు. పాట తర్వాత క్లైమాక్స్ మొదలువుతుంది. చాలా విషయాలు జరుగుతుంటాయి. సినిమా కథనంలోని కీలక విషయాలను చూపించే క్రమంలోయాక్షన్, డ్రామా సన్నివేశాలతో క్లైమాక్స్ ఉంటుంది. మొత్తం ఎపిసోడ్ చాలా నీట్‌గా ఉండటంతో ఎలాంటి సాగదీసిన ఫీలింగ్ అనిపించదు. ప్రేక్షకులు పరకాయ ప్రవేశం చేసేలా క్లైమాక్స్ ఉంటుంది.. అందరిని ఇంప్రెస్ చేయడం పక్కా అని చెప్పుకొచ్చాడు. ఇపుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. రాజాసాబ్ గ్లింప్స్‌లో ప్రభాస్ సూపర్ స్టైలిష్‌గా చేతిలో పూలబొకే పట్టుకొని అద్దంలో తనను తాను చూసుకుంటూ.. పూలు చల్లుతూ నయా లుక్‌లో కనిపిస్తూ అభిమానులు, మూవీ లవర్స్‌కు విజువల్ ట్రీట్ ఇస్తున్నాడు. ఈ మూవీని పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిబొట్ల సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. రాజాసాబ్‌లో సంజయ్ దత్ సంజూబాబా పాత్రలో కనిపించబోతున్నాడు.

# న్యూ ఇయర్‌లో నయా జోష్.. విశ్వక్ సేన్ పొలిటికల్ డ్రామా



టాలీవుడ్‌లో ఉన్న యంగ్ మల్టీ టాలెంటెడ్ యాక్టర్లలో ఒకరు విశ్వక్ సేన్. కెరీర్ మొదట్లో బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకున్న ఈ మాస్ కా దాస్‌కు 2025 ఇయర్ మాత్రం నిరాశనే మిగిల్చిందని చెప్పాలి. ఈ ఏడాది విడుదలైన లైలా బాక్సాఫీస్ వద్ద ఢీలా పడిపోయింది. ఇక ప్రస్తుతం ఫంకీ సినిమానే ఆశలు పెట్టుకోగా.. ఈ మూవీ 2026 ఫిబ్రవరిలో ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా కొత్త సంవత్సరం కొత్త ఎనర్జీతో నయా ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేయబోతున్నాడు విశ్వక్ సేన్. ఈ సారి పొలిటికల్ డ్రామా నేపథ్యంలో సినిమా చేయబోతున్నట్టు ప్రకటించాడు. పిండం సినిమాతో ప్రేక్షకులను పలుకరించిన డైరెక్టర్ సాయి కిరణ్ దైదా ఈ సినిమాకు దర్శకత్వం వహించనున్నాడు. పిండం సినిమాను నిర్మించిన కలాహి మీడియా ఈ చిత్రాన్ని నిర్మించనుంది. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ జనవరి 1న సాయంత్రం 5 గంటలకు అనౌన్స్‌మెంట్ టీజర్‌ను లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారు. సింహాసనం ఫొటోను ప్రీ లుక్‌లో చూడొచ్చు. సాయి కిరణ్ దైదా చెప్పిన కథ ఇంప్రెస్ చేయడంతో విశ్వక్ సేన్ ఒకే చెప్పేశాడని ఫిలింనగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. ఇదిలా ఉంటే విశ్వక్ సేన ఖాతాలో ఈ నగరానికి ఏమైంది 2 కూడా ఉంది.

# రూ. 100 కోట్లు కొల్లగొట్టిన ఆటో డ్రైవర్ కథ.. హిందీలోకి గుజరాతీ బ్లాక్ బస్టర్ 'లాలో'




సినిమా రంగంలో అప్పుడప్పుడు కొన్ని చిన్న చిత్రాలు అద్భుతాలు సృష్టిస్తుంటాయి. భారీ స్టార్ కాస్ట్, వందల కోట్ల ఖర్చు లేకపోయినా.. కేవలం బలమైన కథ, కథనంతో ప్రేక్షకులను మెప్పించవచ్చని నిరుపిస్తాయి. అయితే ఈ కోవలోనే వచ్చిన గుజరాతీ చిత్రం 'లాలో-కృష్ణ సదా సహాయతే' (ఙఖశ్రీశీ ఖతీఱంష్ణుఱ ఝఱఱ ఝఱష్ఠుఱఝ్వ). కేవలం 50 లక్షల రూపాయల అతి తక్కువ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం, విడుదలైన నాటి నుంచే థియేటర్ల వద్ద కాసుల వర్షం కురిపించింది. దీంతో గుజరాత్ బాక్సాఫీస్ వద్ద రూ.100 కోట్లకు పైగా కలెక్షన్లను రాబట్టింది. గుజరాతీ సినీ చరిత్రలోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాలలో ఒకటిగా ఇది అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. అయితే గుజరాత్‌లో సాధించిన ఈ భారీ విజయాన్ని చూసి బాలీవుడ్ సైతం విస్తుపోయింది. దీంతో సినిమాలోని కంటెంట్‌కు ప్రేక్షకులు ఫిదా కావడంతో ఇప్పుడు ఈ చిత్రాన్ని హిందీలోకి డబ్ చేసి దేశవ్యాప్తంగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. త్వరలోనే 'లాలో' హిందీ వెర్షన్ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి హిందీ ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. జనవరి 09న థియేటర్‌లలో విడుదల కాబోతుంది. ఈ చిత్రానికి అంకిట్ సఖియా దర్శకత్వం వహించగా, జాతీయ అవార్డు గ్రహీత మానసి పరేఖ్ నిర్మాతగా వ్యవహరించారు. కారన్ జోషి కథానాయకుడిగా నటించగా, రీవా రాచ్ కథానాయికగా మెప్పించారు. శ్రుహద్ గోస్వామి కీలక పాత్రలో నటించారు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఈ చిత్ర కథానాయకుడు (కారన్ జోషి) ఒక ఆటో డ్రైవర్. అతను ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతూ ఉంటాడు. అంతేకాక గతంలో జరిగిన కొన్ని విషయాలు అతడిని వెంటాడుతుంటాయి, ఆ బాధ నుంచి అతను ఎప్పుడూ బయటపడలేకపోతుంటాడు. ఈ క్రమంలోనే అనుకోకుండా ఒక రోజు ఆ ఆటో డ్రైవర్ ఒక ఫామ్‌హౌస్‌లో చిక్కుకుపోతాడు. బయటికి రావడానికి అతను అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ సాధ్యం కాదు. సరిగ్గా ఆ సమయంలోనే అతడికి మానవ రూపంలో ఉన్న శ్రీకృష్ణుడు దర్శనం ఇస్తారు. ఆ తర్వాత వీరిద్దరి మధ్య స్నేహం మొదలవుతుంది. శ్రీకృష్ణుడు తన అద్భుతమైన లీలలు, మాటల ద్వారా ఆ ఆటో డ్రైవర్‌ను ముక్తి మార్గం వైపు నడిచేలా చేస్తాడు. శ్రీకృష్ణుడి అండదండలతో ఆ డ్రైవర్ తన గతం తాలూకూ బాధలు, తన మనసులోని అలజడిని అధిగమిస్తాడు. కొత్త ఆశలు, ధైర్యంతో జీవితంలో ముందుకు సాగడం ప్రారంభిస్తాడు. ఒక ఆటో డ్రైవర్ జీవితంలో దైవ శక్తి జోక్యం, భక్తి, స్నేహంతో అతను ఎలా మార్పు చెందాడు అనేదే ఈ 'లాలో-కృష్ణ సదా సహాయతే' చిత్ర కథాంశం. ఈ భావోద్వేగపూరితమైన కథే సినిమా విజయానికి ప్రధాన కారణంగా నిలిచింది.



# తెలుగు సినిమాల సౌండ్ ప్రపంచవ్యాప్తంగా వినిపించాలి

'వరుసగా మూడు విజయాలు అందుకున్న తర్వాత అదే ఉత్సాహంలో మీ ముందుకు మరో అదిరిపోయే సినిమాని తీసుకొద్దాం అనుకున్నాను. కానీ, 2024లో జరిగిన ఒక యాక్సిడెంట్ జరగడం వల్ల నేను షూటింగ్ కి దూరమయ్యాను. మానసికంగా, శారీరకంగా కోలుకోవడానికి చాలా సమయం పట్టింది. అయితే అదే సమయంలో మా బృందంతో కలిసి ఈ 'అనగనగా ఒక రాజు' కథ రాసుకోవడం జరిగింది. మీ అందరి ప్రేమతోనే మేము ఈ సినిమా షూటింగ్ ని సరదాగా ఆరు నెలల్లో పూర్తి చేయగలిగాం. జనవరి 14న విడుదలవుతున్న 'అనగనగా ఒక రాజు' చిత్రాన్ని మీరు కుటుంబంతో కలిసి చూసి ఆనందిస్తారని మేము ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం' అన్నారు యంగ్ హీరో నవీన్ పొలిశెట్టి. ఆయన హీరోగా నటించిన తాజా చిత్రం 'అనగనగా ఒక రాజు'. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మిస్తుండగా, శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది. నూతన దర్శకుడు మారి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది.జనవరి 14న ఈ చిత్రం విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మంగళవారం సాయంత్రం హైదరాబాద్ లో 'రాజు గారి పెళ్లి రిసెప్షన్ వేడుక'ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ.. నేను ప్రేక్షకుల నుంచి వచ్చిన వాడినే. ఒకప్పుడు నేను ఏ హీరోల సినిమాలైతే థియేటర్ కి వెళ్ళి చూసేవాడినో.. ఇప్పుడు ఆ అభిమాన హీరోల సినిమాలతో పాటు, నా సినిమా విడుదలవుతుండటం సంతోషంగా ఉంది. నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చిన ప్రేక్షకులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. మీ అందరి వల్లే ఇంతటి వినోదంతో నిండిన ఈ చిత్రాన్ని సంక్రాంతి పండుగకు తీసుకొస్తున్నాం. సంక్రాంతికి సినిమా అంటేనే వినోదం. అందులో ఒక వైబ్ ఉంటుంది. ఈ సంక్రాంతికి విడుదలవుతున్న చిరంజీవి గారి 'మన శంకర వరప్రసాద్ గారు', ప్రభాస్ గారి 'ది రాజా సాబ్'తో పాటు అన్ని సినిమాలు విజయం సాధించాలని కోరుకుంటున్నాను. ఇన్ని మంచి సినిమాలతో ఈసారి సంక్రాంతి నిజంగానే తెలుగు ప్రేక్షకులకు సినిమా పండగను తీసుకొని వస్తుంది. తెలుగు సినిమాల సౌండ్ ప్రపంచవ్యాప్తంగా వినిపించాలని కోరుకుంటున్నాను' అన్నారు.

# ప్రభాస్-పవన్ మల్టీస్టారర్ చిత్రం హీరోయిన్‌గా అందాల నిధి అగర్వాల్..!



'రాజా సాబ్' సినిమాతో ప్రేక్షకులను మరోసారి ఎంటర్‌టైన్ చేయడానికి సిద్ధమవుతోంది హీరోయిన్ నిధి అగర్వాల్. ప్రభాస్ హీరోగా తెరకెక్కుతున్న ఈ హారర్ థ్రిల్లర్ మూవీలో ముగ్గురు హీరోయిన్లలో ఒకరిగా నిధి నటించింది. 2026 సంక్రాంతి కానుకగా జనవరి 9న ఈ సినిమా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర ప్రమోషన్లలో భాగంగా నిధి అగర్వాల్ ఎక్స్ (ట్విటర్) వేదికగా అభిమానులతో ముచ్చటించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఇటీవల పవన్ కల్యాణ్ సరసన 'హరి హర వీరమల్లు' చిత్రంలో నటించిన నిధి, ఇప్పుడు ప్రభాస్‌తో 'రాజా సాబ్'లో కనిపించనుంది. ఆదివారం (డిసెంబర్ 28) సాయంత్రం ఎక్స్‌లో ఫ్యాన్స్ అడిగిన ప్రశ్నలకు సరదాగా సమాధానాలు ఇస్తూ, తన మనసులోని కోరికలను కూడా బయటపెట్టింది. ఈ సందర్భంగా ఓ అభిమాని "తెలుగులో మీ డ్రీమ్ మల్టీస్టారర్ కాంబినేషన్ ఏది?" అని అడగ్గా, నిధి స్పందిస్తూ "పవన్ కల్యాణ్ సర్, ప్రభాస్ సర్, నేను.. డైరెక్షన్ సందీప్ రెడ్డి వంగా (ా=ు)" అంటూ సమాధానం ఇచ్చింది. ఈ కామెంట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అభిమానులతో సరదాగా మాట్లాడిన నిధి, బ్రేక్‌ఫాస్ట్ డేట్ ప్రశ్నకూ ఆసక్తికరంగా స్పందించింది. "ఇడ్లీ కోసం పూర్ణ టిఫిన్ సెంటర్‌కు ఎప్పుడు వెళ్తారు?" అన్న ప్రశ్నకు "రేపు? బ్రేక్‌ఫాస్ట్ డేట్" అంటూ రిప్లై ఇచ్చింది. మరో అభిమాని డిన్నర్‌కు తీసుకెళ్తే ఎలా ఉంటుందని అడగ్గా, "ఎప్పుడు వెళ్దామనుకుంటున్నారు? ప్లాన్ చేయండి" అంటూ నవ్వులు పూయించింది. ఇదిలా ఉండగా, ప్రభాస్ సినిమాలపై తన అభిప్రాయాన్ని కూడా నిధి వెల్లడించింది. "ప్రభాస్ మూవీస్‌లో మీకు ఎక్కువగా నచ్చిన సినిమా ఏది?" అని అడిగిన ప్రశ్నకు ఆమె 'సలార్' అని సమాధానమిచ్చింది. అలాగే ప్రభాస్‌ను "ఇండియాలోనే బిగ్గెస్ట్ సూపర్ స్టార్"గా పేర్కొన్న నిధి .. పవన్ కల్యాణ్, ప్రభాస్ ఇద్దరూ తమ అభిమానులను అమితంగా ప్రేమిస్తారని ప్రశంసించింది. నిధి అగర్వాల్ చేసిన ఈ కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారి, అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని పెంచుతున్నాయి.

# వర్క్ లైఫ్ బ్యాలెన్స్‌పై జైశంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు



వర్క్ – లైఫ్ బ్యాలెన్స్ అనే అంశం ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఉద్యోగ ఒత్తిడి, వ్యక్తిగత జీవితం మధ్య సమతుల్యత ఎలా సాధించాలన్న ప్రశ్నపై పలువురు తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ తాజాగా వర్క్‌లైఫ్ బ్యాలెన్స్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సాధారణంగా జాతీయ, అంతర్జాతీయ రాజకీయాలపైనే మాట్లాడే జైశంకర్ ఈసారి తన వ్యక్తిగత జీవన విధానం గురించి ఓపెన్‌గా చెప్పడం విశేషంగా మారింది. ఐఐటీ మద్రాస్ విద్యార్థులతో జరిగిన కార్యక్రమంలో మాట్లాడిన జైశంకర్... తనకు మిగతా ఉద్యోగుల్లా వారాంతపు సెలవులు ఉండవని స్పష్టం చేశారు. సోమవారం నుంచి శుక్రవారం వరకు షెడ్యూల్ వేసుకుని పనిచేయడం తన వృత్తిలో సాధ్యం కాదన్నారు. అంతర్జాతీయ వ్యవహారాలకు టైమ్ టేబుల్ ఉండదని, ప్రపంచంలోని దేశాలు వేర్వేరు టైమ్ జోన్లలో ఉండటంతో ఎప్పుడైనా పని చేయాల్సి వస్తుందని వివరించారు. తన రోజువారీ జీవితంలో కొన్ని అలవాట్లను పాటిస్తూ మానసిక ప్రశాంతతను పొందుతున్నానన్నారు. విశ్రాంతి కోసం సంగీతం వినడం, పుస్తకాలు చదవడం, సినిమాలు చూడడం, క్రీడల్లో జరుగుతున్న విషయాలను తెలుసుకోవడం వంటి అలవాట్లు తనకు ఎంతో ఉపయోగపడుతున్నాయని చెప్పారు. ఈ అలవాట్ల వల్ల ప్రపంచంతో అనుసంధానమై ఉండగలుగుతున్నానని, అదే తనకు వర్క్ – లైఫ్ బ్యాలెన్స్‌ను ఇస్తోందని తెలిపారు. ప్రత్యేకంగా బ్రేక్ తీసుకోవడం లేదా డిటాక్స్ కావాల్సిన అవసరం తనకు లేదని పేర్కొన్న జైశంకర్... ఈ విధానంతో తన జీవితం సహజంగానే కొనసాగుతోందన్నారు. అయితే ఈ అభిప్రాయాలు ఇంట్లో అందరికీ నచ్చవని నవ్వుతూ చెప్పారు. తన భార్య కూడా ఇక్కడే ఉన్నారని, ఈ విషయంపై ఆమె తనతో విభేదించే అవకాశం ఉందని సరదాగా వ్యాఖ్యానించారు. జైశంకర్ చేసిన ఈ వ్యాఖ్యలు విద్యార్థులతో పాటు సోషల్ మీడియాలోనూ చర్చకు దారి తీశాయి.

# ఆర్థిక సంక్షోభం... ఇరాన్‌కు వార్నింగ్ ఇచ్చిన డొనాల్డ్ ట్రంప్



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న ఇరాన్‌లో నిరసనకారులపై అక్కడి భద్రతా దళాలు వ్యవహరిస్తున్న తీరుపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతియుతంగా నిరసన చేపడుతున్న వారిపై కాల్పులు జరపవద్దని, అలాంటి వారిని అమెరికా కాపాడుతుందని అన్నారు. శాంతియుతంగా ఆందోళన జరుపుతున్న వారిని లక్ష్యంగా చేసుకుంటే అమెరికా చూస్తూ ఊరుకోదని ఆయన అన్నారు. అమెరికా అన్నింటికీ సిద్ధంగా ఉందని ఆయన అన్నారు. ట్రంప్ హెచ్చరికలను ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ సీనియర్ సలహాదారుడు అలీ లారిజాని తిప్పికొట్టారు. ఈ వ్యవహారంలో అమెరికా జోక్యం అవసరం లేదని ఘాటుగా వ్యాఖ్యానించారు. అమెరికా జోక్యం చేసుకుంటే ఆ ప్రాంతమంతా ఘర్షణలకు దారితీస్తుందని వ్యాఖ్యానించారు. తమ జాతీయ భద్రత రెడ్ లైన్ వంటిదని, దీనిని పరీక్షించాలనుకోవడం సాహసమే అవుతుందని అన్నారు. దేశంలో ధరలు పెరగడంతో పాటు కరెన్సీ విలువ పడిపోయింది. ఇరాన్ ఆర్థిక పరిస్థితి క్షీణించింది. దీంతో దేశంలో ఆందోళనలు కొనసాగుతున్నాయి. పలు ప్రాంతాల్లో నిరసనకారులు పోలీసుల కార్లకు నిప్పంటించారు. పలు ప్రాంతాల్లో భద్రతా దళాలు కాల్పులు జరపడంతో పలువురు ప్రాణాలు కోల్పోగా, అనేకమంది గాయపడ్డారు.

# మొబైల్ ఫోన్‌తో వ్యక్తిని స్కాన్ చేసిన పోలీస్.. బంగ్లాదేశీయుడో కాదో గుర్తిస్తుందని వెల్లడి



**లక్నో:** పోలీసులు ఒక ప్రాంతానికి వెళ్లారు. పౌరసత్వ ధృవీకరణ డ్రైవ్ సందర్భంగా ఒక వ్యక్తిని మొబైల్ ఫోన్‌తో స్కాన్ చేశారు. అతడు బంగ్లాదేశీయుడో కాదో అన్నది ఆ పరికరం గుర్తిస్తుందని పోలీస్ అధికారి అన్నారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో పోలీసుల తీరుపై విమర్శలు వెల్లువెత్తాయి. దేశ రాజధాని ఢిల్లీ శివారు ప్రాంతమైన ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో ఈ సంఘటన జరిగింది. డిసెంబర్ 23న కొందరు పోలీసులు, భద్రతా సిబ్బంది కలిసి నిర్బంధ వాహనంలో ఒక ప్రాంతానికి వెళ్లారు. అక్కడ పౌరసత్వ ధృవీకరణ డ్రైవ్ చేపట్టారు. ఆ ప్రాంతంలో నివసిస్తున్న కుటుంబాలకు చెందిన వ్యక్తుల ఆధార వివరాలు, ఇతర ప్రతాలు పరిశీలించారు. కాగా, ఈ సందర్భంగా ఒక పోలీస్ అధికారి ఒక వ్యక్తిని మొబైల్ ఫోన్‌తో స్కాన్ చేశారు. అతడి వీపు వెనుక మొబైల్ ఫోన్ ఉంచారు. ఆ వ్యక్తి బంగ్లాదేశీయుడో కాదో అన్నది మొబైల్ ఫోన్‌లోని పరికరం గుర్తిస్తుందని అన్నారు. వారి పత్రాలు పరిశీలించిన తర్వాత పోలీసులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. మరోవైపు ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో పోలీసులు నిర్వహించిన పౌరసత్వ ధృవీకరణ డ్రైవ్ విధానంపై విమర్శలు వెల్లువెత్తాయి. ఒక వ్యక్తి జాతీయతను ధృవీకరించే పరికరం, సాంకేతికత నిజంగా ఉన్నదా? అన్న ప్రశ్నలు వ్యక్తమయ్యాయి. కాగా, ఆ పోలీసుల తీరు అవమానకరం, అశాస్త్రీయం అని కొందరు మండిపడ్డారు. ఒక వ్యక్తి బంగ్లాదేశీయుడో కాదో అన్నది మొబైల్ ఫోన్ వంటి ఆ పరికరం గుర్తిస్తుందన్న పోలీస్ అధికారి వ్యాఖ్యలపై అధికారిక వివరణ ఇవ్వాలని మరికొందరు డిమాండ్ చేశారు.

# మేయర్‌గా మమ్దానీ ప్రమాణం.. ఖాతాలో మరో రికార్డు



**న్యూయార్క్:** అమెరికా వాణిజ్య రాజధాని న్యూయార్క్ నగర 112వ మేయర్‌గా భారతీయ మూలాలున్న జోహ్రాన్ మమ్దానీ(34) ప్రమాణ స్వీకారం చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా గురువారం తెల్లవారుజామున న్యూయార్క్ ఓల్డ్ సిటీ హాల్ సబ్‌వే స్టేషన్ వద్ద నిరాడంబరంగా ఈ కార్యక్రమం జరిగింది. మమ్దానీ కుటుంబ సభ్యులు, సలహాదారులు, సన్నిహితులు హాజరయ్యారు. న్యూయార్క్ మేయర్‌గా ఎన్నికైన తొలి దక్షిణాసియావాసిగా, తొలి ముస్లింగా, రెండో పిన్న వయస్కుడిగా మమ్దానీ రికార్డుకెక్కిన సంగతి తెలిసిందే. ఆయనతో స్టేట్ అటార్నీ జనరల్ లెటీటియా జేమ్స్ ప్రమాణం చేయించారు. మమ్దానీ రెండు ఖురాన్ ప్రతులపై ప్రమాణం చేయడం గమనార్హం. భార్య రమా దువాజీ పక్కనే ఉన్నారు.

**అభివృద్ధి, సంక్షేమం కోసం పనిచేస్తా..**

ప్రఖ్యాత బాలీవుడ్ దర్శకురాలు మీరా నాయర్, కొలంబియా యూనివర్సిటీ ప్రొఫెసర్ మహమూద్ మమ్దానీల కుమారుడైన జోహ్రాన్ ఉగాండా రాజధాని కంపాలాలో జన్మించారు. ఏడేళ్ల వయసులో కుటుంబంతో కలిసి అమెరికా చేరుకున్నారు. 2018లో అమెరికా పౌరసత్వం పొందారు. మేయర్‌గా న్యూయార్క్ నగర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తానని మమ్దానీ ప్రకటించారు. తన ప్రమాణ స్వీకారం నూతన అధ్యాయానికి ప్రారంభంగా అభివర్ణించారు. ప్రమాణ స్వీకారానికి వేదికగా పాత సబ్‌వే స్టేషన్‌ను ఎంచుకోవడానికి గల కారణాన్ని వివరించారు. ఇది 1904లో ప్రారంభమైందని, ఘన చరిత్ర కలిగి ఉందని పేర్కొన్నారు. ప్రజల జీవితాలను మార్చేలా తెలివైన, సాహసోపేత నిర్ణయాలు తీసుకోవడానికి ఇదొక ప్రతీక అని చెప్పారు. ప్రమాణం కోసం మమ్దానీ ఉపయోగించిన ఖురాన్ ప్రతులకు కూడా ఆసక్తికరమైన నేపథ్యం ఉంది. ఇందులో ఒకటి మమ్దానీ తాత నుంచి వారసత్వంగా వచ్చింది. మరొకటి న్యూయార్క్ పబ్లిక్ లైబ్రరీ నుంచి తీసుకొచ్చారు. దీనికి 200 ఏళ్ల చరిత్ర ఉంది. నల్ల జాతీయుల సంస్కృతిపై స్కోమ్‌బర్గ్ సెంటర్ ఫర్ రీసెర్చ్ సంస్థ అధ్యయనం చేసింది. ఈ క్రమంలోనే పలు ఖురాన్ ప్రతులను, పుస్తకాలను సేకరించిం ది. వీటిని న్యూయార్క్ పబ్లిక్ లైబ్రరీలో భద్రపర్చారు. అందులో ఒకటి మమ్దానీ ఉపయోగించిన ఖురాన్ కావడం విశేషం. తమ లైబ్రరీ నుంచి తీసుకెళ్లిన ఖురాన్‌పై మేయర్ ప్రమాణం చేయడాన్ని గొప్ప గౌరవంగా భావిస్తున్నామని లైబ్రరీ సీఈఓ ఆంథోనీ డబ్ల్యూ మార్క్స్ చెప్పారు. ఖురాన్‌పై ప్రమాణం చేసిన తొలి న్యూయార్క్ మేయర్‌గా జోహ్రాన్ మరో రికార్డు సృష్టించారు.

## నీరు కాదు విషాన్ని పంచారు..



కలుషిత నీరు తాగి మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నగరంలో పలువురు ప్రాణాలు కోల్పోవడం ఆందోళన రేకెత్తిస్తోంది. ఈ ఘటనపై తాజాగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు అక్కడి ప్రభుత్వం నీరు కాకుండా.. విషాన్ని పంపిణీ చేస్తోందని మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం పట్టించుకోకుండా కుంభకర్ణుడిలా నిద్రపోతోందని రాహుల్ విమర్శించారు. కలుషిత నీరు తాగడం వల్ల చాలా మంది ఇళ్లలో విషాదం నెలకొందని.. పేదలు నిస్సహాయ స్థితిలో ఉన్నారన్నారు. దీనికి తోడు అధికార భాజపా నేతలు నిర్లక్ష్యపు ప్రకటనలు చేయడాన్ని తప్పుబట్టారు. బాధిత కుటుంబాలకు ఓదార్పు ఇవ్వకుండా.. అహంకారంతో వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. 'మురికిగా, దుర్వాసన వస్తోన్న నీటి గురించి గతంలో ప్రజలు పదే పదే ఫిర్యాదు చేసినా ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదు? తాగే నీటిలో మురుగునీరు ఎలా కలిసింది? వెంటనే నీటి సరఫరా ఎందుకు ఆపలేదు? బాధ్యులైన అధికారులపై ఎప్పుడు చర్యలు తీసుకుంటారు?' అని రాహుల్ ప్రశ్నించారు. పరిశుభ్రమైన నీరు పొందడం ప్రజల హక్కు అని అన్నారు. ఈ హక్కును కాలరాసిన భాజపా ప్రభుత్వమే దీనికి పూర్తి బాధ్యత వహించాలన్నారు.

**మరుగుదొడ్డి వద్ద మంచినీటి పైపులైన్ లీకేజీనే కారణం: ఇండోర్ ఘటనలో కీలక విషయం**

దుష్పరిపాలనకు మధ్యప్రదేశ్ కేంద్రంగా మారిందని విమర్శించారు. మొన్నటి వరకు దగ్గు మందు కారణంగా, ఆ తర్వాత ప్రభుత్వాస్పత్రుల్లో ఎలుకల వల్ల పిల్లలు ప్రాణాలు కోల్పోయారన్నారు. ఇప్పుడు కలుషిత నీరు కారణంగా మృతి చెందుతున్నారన్నారు. ఇలా ఎప్పుడు పేదలు మరణించినా.. మోదీజీ మాత్రం మౌనంగానే ఉంటారని విమర్శించారు. ఇక, ఓ మరుగుదొడ్డి వద్ద మంచినీటి పైపులైన్ లీకేజీ వల్లే ఈ మరణాలు చోటుచేసుకుంటున్నాయని నగర మున్సిపల్ కార్పొరే షన్ అధికారులు తాజాగా తెలిపారు. ఈ కలుషిత నీరు తాగి ఇప్పటివరకు 10 మంది మృతి చెందారని ఇండోర్ మేయర్ పుష్యమిత్ర భార్గవ వెల్లడించారు.

## 'ఇక సమయం వచ్చింది'



పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా తమ పోరాటానికి మద్దతు ఇవ్వాలని కోరుతూ బలూచ్ మానవ హక్కుల నేత మీర్ యార్ బలూచ్, భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌కు ఒక బహిరంగ లేఖ రాశారు. చైనా–పాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్ తుది దశకు చేరుకోవడంతో, రాబోయే కొద్ది నెలల్లో బలూచిస్థాన్‌లో చైనా తన సైన్యాన్ని మోహరించే ప్రమాదం ఉందని ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. చైనా–పాకిస్థాన్ కూటమి భారత్, బలూచిస్థాన్ రెండింటికీ పెను ప్రమాదమని పేర్కొంటూ, ఈ సమస్యను సమూలంగా పెకిలించి వేయాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన పిలుపునిచ్చారు. నూతన సంవత్సరం సందర్భంగా జనవరి 1న సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎ' ద్వారా మీర్ యార్ ఈ లేఖను విడుదల చేశారు. "బలూచిస్థాన్ గడ్డపై చైనా సైనికులు అడుగుపెడితే, అది భారత్, బలూచిస్థాన్ భవిష్యత్తుకు ఊహించని ముప్పును కలిగిస్తుంది" అని ఆయన హెచ్చరించారు. గత 79 ఏళ్లుగా పాకిస్థాన్ ఆక్రమణ, ప్రభుత్వ ప్రేరేపిత ఉగ్రవాదం, దారుణమైన మానవ హక్కుల ఉల్లంఘనలతో బలూచ్ ప్రజలు నలిగిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తమ దేశానికి శాశ్వత శాంతి, సార్వభౌమత్వం లభించేందుకు ఈ సమస్యను మూలాలతో పెకిలించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. గతేడాది (2025) పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై మోదీ ప్రభుత్వం 'ఆపరేషన్ సిందూర్' ద్వారా తీసుకున్న సాహసోపేతమైన చర్యలను ఆయన ప్రశంసించారు. ఇది ప్రాంతీయ భద్రత పట్ల భారత నిబద్ధతకు నిదర్శనమని కొనియాడారు. బలూచిస్థాన్‌లోని హింగ్లాజ్ మాత ఆలయం వంటి చారిత్రక ప్రదేశాలను ప్రస్తావిస్తూ, భారత్–బలూచిస్థాన్ మధ్య ఉన్న పురాతన బంధాన్ని గుర్తుచేశారు. ఆరు కోట్ల బలూచ్ ప్రజల తరఫున శాంతి, వాణిజ్యం, రక్షణ, భద్రత వంటి రంగాల్లో భారత్‌తో భాగస్వామ్యం కోరుకుంటున్నట్లు తెలిపారు. అయితే, మీర్ యార్ బలూచ్ రాసిన ఈ లేఖపై ఇప్పటివరకు భారత్, పాకిస్థాన్, లేదా చైనా ప్రభుత్వాల నుంచి ఎలాంటి అధికారిక స్పందన వెలువడలేదు. పాక్ ఆక్రమిత కశ్మీర్ గుండా వెళ్తున్నందున, సీపీఈసీ ప్రాజెక్టును భారత్ మొదటి నుంచి వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే.

## ఏపీ, తెలంగాణ మధ్య నీటి పంచాయితీల కోసం ప్రత్యేక కమిటీ



ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య దశాబ్దకాలంగా కొనసాగుతున్న కృష్ణా, గోదావరి నదీ జలాల వివాదాల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ఓ ఉన్నతస్థాయి నిపుణుల కమిటీని ఏర్పాటు చేస్తూ కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్ర జలవనరుల సంఘం (సీడబ్ల్యూసీ) ఛైర్మన్ ఈ కమిటీకి అధ్యక్షత వహిస్తారు. కృష్ణా, గోదావరి నదీ యాజమాన్య బోర్డుల (కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీ) ఛైర్మన్లు, జాతీయ జల అభివృద్ధి సంస్థ (ఎన్‌డబ్ల్యూడీఏ) చీఫ్ ఇంజినీర్‌తో పాటు ఇరు రాష్ట్రాల జలవనరుల శాఖల ఉన్నతాధికారులు ఇందులో సభ్యులుగా ఉంటారు. గతేడాది జులైలో కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో ఈ కమిటీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. ఆ సమావేశంలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొని చర్చించారు. ఇటీవల డిసెంబర్‌లో తెలంగాణ ప్రభుత్వం తమ ప్రతినిధులను నామినేట్ చేయడంతో కమిటీ ఏర్పాటు ప్రక్రియ వేగవంతమైంది. ఇరు రాష్ట్రాల మధ్య నీటిని సమానంగా పంచడం, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, కొత్త ప్రతిపాదనలు వంటి కీలక అంశాలపై ఈ కమిటీ సమగ్రంగా అధ్యయనం చేసి, పరిష్కార మార్గాలను సూచిస్తుంది.

VaarthaTarangalu Printed Published Edited and Owned by K.A.Vijayaraju Printed at SR Publications,Amberpet,Hyderabad. Published from PRME Home.Old Bus Stand Road Mahabubnagar - 509001 ,Editor K.A.Vijayaraju Ph.08542-222208 ,Website: www.vaarthatarangalu.com,Email: vtarangalu_222208@rediffmail.com,RNI.NO:APTEL 2004/14137